www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్   సంపుటి : 15   సంచిక : 05   శుక్రవారం, సెప్టెంబర్ 26, 2025 ,   పేజీలు - 12   వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# బీ అలెర్ట్

## తెలంగాణలో భారీ వర్షాలు..

### కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు



- కలెక్టర్లు అప్రమత్తంగా ఉండి పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలన్న ముఖ్యమంత్రి
- అవసరమైతే లోతట్టు ప్రాంతాల ప్రజలను ముందుగానే ఖాళీ చేయించాలని సూచన
- విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని విద్యుత్ శాఖకు సూచన




రానున్న రెండు రోజుల్లో తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను అప్రమత్తం చేశారు. అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆయన కీలక సూచనలు జారీ చేశారు. కలెక్టర్లు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండి, పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని ఆదేశించారు.

# రాజ్‌భవన్‌కు చేరిన ఫైల్

## ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్‌కు బిగుస్తున్న ఉచ్చు..




- కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి కోరిన ప్రభుత్వం
- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి రాజ్‌భవన్‌కు చేరిన దస్త్రం
- ఫైల్‌పై న్యాయనిపుణుల అభిప్రాయం కోరుతున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- కేటీఆర్ ఆదేశాలతోనే రూ. 54.88 కోట్ల నష్టం జరిగిందన్న ఏసీబీ నివేదిక
- విజిలెన్స్ కమిషనర్ కూడా ప్రాసిక్యూషన్‌కు గ్రీన్ సిగ్నల్
- ఐఏఎస్ అరవింద్ కుమార్‌పై చర్యలకు కేంద్ర అనుమతి కోసం లేఖ

# స్థానిక ఎన్నికలపై బిఆర్ఎస్ అప్రమత్తం

### నేతలను అలర్ట్ చేసిన వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

### ముఖ్యనేతలతో కెటిఆర్, హరీష్ రావుల టెలి కాన్ఫరెన్స్

**హైదరాబాద్,సెప్టెంబర్25:** స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడైనా జరిగే అవకాశం ఉందన్న సమాచారంతో బిఆర్ఎస్ అప్రమత్తం అయ్యింది. పార్టీ శ్రేణులను,కార్యకర్తలను అలర్ట్ చేసింది. ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ సూచించారు. పార్టీ నేతలతో కేటీఆర్, హరీశ్‌రావు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. క్షేత్రస్థాయిలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు- చేయాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లను ఆదేశించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సిద్ధంగా ఉండాలని నేతలకు దిశానిర్దేశం చేశారు. **మిగతాది 2లో...**



# సచివాలయంలో ఘనంగా బతుకమ్మ

### వేడుకలకు హాజరైన మంత్రులు సీతక్క, సురేఖ



**హైదరాబాద్,సెప్టెంబర్25 :** డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే బతుకమ్మ ఉత్సవాలను గురువారం సాయంత్రం అత్యంత ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, రాష్ట్ర అటవీ, పర్యావరణం, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ బతుకమ్మ ఉత్సవాలలో సచివాలయంలోని ఉన్నతాధికారుల నుండి అన్ని స్థాయిల్లోని మహిళా ఉద్యోగులు అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు. **మిగతాది 2లో...**

# మద్యం దుకాణాల కేటాయింపు షెడ్యూల్ ఖరారు




# దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

- రూ.30 వేల కోట్లతో రోడ్ల నిర్మాణానికి కేంద్రం ఆమోదం
- రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారుల నిర్మాణం
- రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో రహదారులపై చర్చ
- మీడియా సమావేశంలో వెల్లడించిన కిషన్ రెడ్డి
- కాంగ్రెస్, బిఆర్ఎస్‌లకు బిజెపి ఫోబియా పట్టుకుందని విమర్శలు



**న్యూఢిల్లీ,సెప్టెంబర్25:** దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర చాలా కీలకమని బిజెపి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో కూడా అభివృద్ధికి సరైన అడుగులు పడుతున్నాయని అన్నారు. ఈ సందర్భంగా ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడుతూ..వివిధ రాష్ట్రాలతో తెలంగాణకు జాతీయ రహదారులు అనుసంధానం **మిగతాది 2లో...**

# స్మితా సబర్వాల్ పై చర్యలు వద్దు.

### జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికలో తన పేరు చేర్చడంపై స్మిత అభ్యంతరం

### కమిషన్ నివేదికను కొట్టివేయాలంటూ న్యాయస్థానంలో పిటిషన్

### ఈ నివేదిక ఆధారంగా స్మితా సబర్వాల్ పై చర్యలు తీసుకోవద్దన్న కోర్టు




# గ్రూప్-1 విజేతలకు 27న నియామకపత్రాలు

సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత
సిఎస్ రామకృష్ణారావు వెల్లడి



2లో

# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

### వాటాల తేడాలు రావడంతోనే కేసీఆర్ కుటుంబంలో కల్లోలం

### ఆ పార్టీని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు : మహేశ్‌కుమార్‌గౌడ్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్25 :** బీఆర్ఎస్ పార్టీకి రాష్ట్రంలో నూకలు చెల్లాయని, ఆ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. వచ్చే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో గెలవడం తథ్యమని ఆశాభావం వ్యక్తంచేశారు. కోట్లాడి తెచ్చుకున్న తెలంగాణను వంతులవారీగా పంచుకున్నారని.. ఇప్పుడు వాటాల దగ్గర తేడా రావడంతో కొట్టుకుంటున్నారని ఎద్దేవా చేశారు. **మిగతాది 2లో...**



# దేశాభివృద్ధికి జాతీయ రహదారుల పాత్ర కీలకం

(మొదటి పేజీ తరువాయి)
అయ్యాయని, జాతీయ రహదారుల నిర్వహణ వల్ల దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలియజేశారు. కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో సమావేశమై తెలంగాణ రహదారులపై చర్చించానని, రాష్ట్రంలో రూ. 550 కోట్లతో నూతన రహదారులకు నిర్మాణం చేపట్టాం అని పేర్కొన్నారు. రూ.860 కోట్లతో 422 కి.మి. రోడ్లను రాష్ట్రానికి మంజూరు చేశామని, రూ.30 వేల కోట్లకు పైగా నూతన జాతీయ రహదారుల నిర్మాణానికి కేంద్రం ఆమోదం తెలిపిందని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజాప్రతినిధిగా.. తెలంగాణ రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు రావాలని, ప్రజలకు మేలు జరగాలని కోరుకునే వ్యక్తుల్లో ముందువరసలో నేనుంటాను.. మా మంత్రిత్వ శాఖలో.. తెలంగాణ ప్రాజెక్టులకోసం స్పెషల్ సెల్ ఏర్పాటు చేసుకుని.. అన్నిరకాల అభివృద్ధి పనులను మానిటర్ చేస్తున్నాను.. మా పార్టీ తెలంగాణ అభివృద్ధికి చిత్త శుద్ధితో పనిచేస్తుంది.. రీజనల్ రింగ్ రోడ్డు, హైదరాబాద్ మెట్రో విషయంలో.. అందరికంటే ముందే మేం ప్రొయాక్టివ్ గా వ్యవహరించామని తెలిపారు. ట్రిపుల్ ఆర్ కు ముందుగానే కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది.. మెట్రో విషయంలో.. రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేయాలి.. ఆర్థిక సంస్థలు రుణాలు ఇస్తున్నప్పుడు.. చాలా విషయాలపై స్పష్టత కావాలని అడుగుతారు.. మెట్రో విషయంలో కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రిని కలిసినపుడు.. వారు చాలా స్పష్టంగా చెప్పారు.. ఇప్పుడు మెట్రో రైల్ నిర్వహిస్తున్న ఎల్ అండ్ టి కొత్తగా నిర్మాణం చేపట్టనున్న కంపెనీ మధ్య ఏమైనా ఒప్పందం జరిగిందా అని ప్రశ్నించారు.. హైదరాబాద్ మెట్రో ఇప్పటికే నష్టాల్లో నడుస్తోంది.. ఇది రాష్ట్ర ప్రభుత్వంలోని అంశం. అది రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారం. దీన్ని వారే తేల్చుకోవాలి.. మెట్రో అంశానికి అన్నిరకాలుగా మా సహకారం ఉంటుందని కిషన్ రెడ్డి తెలిపారు. కాళేశ్వరం పై సీబీఐ ప్రతిపాదనలు అందాయని పరిశీలనలో ఉందని తెలిపారు. బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలకు బీజేపీ ఫోబియా పట్టుకుంది... రెండు పార్టీలు అర్థం పర్థం లేకుండా, ఆధారాల్లేకుండా.. మాట్లాడుతున్నారు. మీరు మాకు నీతులు చెప్పాల్సిన అవసరం లేదు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. మేం ఇండిపెండెంట్ గా ముందుకెళ్తాం.. ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా.. బీజేపీని అధికారంలోకి తీసుకొచ్చే దిశగా పనిచేస్తున్నాం.. బీసీ రిజర్వేషన్ పెరగాలని అసెంబ్లీలో మద్దతిచ్చాం.. ఇది కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశం కాదు. కాంగ్రెస్ పార్టీ తమ మేనిఫెస్టోలో పేర్కొన్నట్లుగా.. 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. ఇదే సందర్భంలో సీఎం రేవంత్ రెడ్డిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. బీజేపీపై ప్రతి ఒక్కరూ ఆరోపణలు చేసే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీల నేతలు విచిత్రమైన మానసిక వ్యాధితో బాధపడుతున్నారని అన్నారు. వాళ్లకు బిజెపి ఫోబియా పట్టుకుందన్నారు. చిల్లర మాటలు, అవగాహన లేకుండా, ఆధారాలు లేకుండా మాట్లాడుతున్నారని తెలిపారు. బిజెపికి తెలంగాణలో ఎవరితో కలవాల్సిన అవసరం లేదన్నారు. కెసిఆర్, కేటీఆర్, బిఆర్ఎస్, కాంగ్రెస్‌లతో బిజెపి ఎప్పుడు కలవదని స్పష్టం చేశారు. కలిసి కాపురాలు చేసింది మీరు.. ఎన్నికల్లో పొత్తులు పెట్టుకుంది మీరు.. మంత్రి పదవులు పంచుకుంది మీరు.. బిజెపికి ఎటువంటి అవసరం లేదని ఫైర్ అయ్యారు. తెలంగాణలో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా స్వతంత్రంగా పోటీ– చేస్తాం.. టిఆర్ఎస్, కాంగ్రెస్లకు ప్రత్యామ్నాయంగా అధికారంలోకి వచ్చేందుకే మా ప్రయత్నం చేస్తామని కిషన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి వ్యవహారశైలి సమంజసంగా లేదు. జెన్ జీ విషయంలో కేటీఆర్ వ్యాఖ్యలు దేశద్రోహ వ్యాఖ్యలు.. నేపాల్ లో జరిగినట్లుగా.. పీఎం ఇంటిపైనా, మంత్రుల ఇంటిపైనా.. న్యాయస్థానాలపైనా దాడులు జరిగినట్లుగా.. ఇక్కడ జరగాలని కేటీఆర్ భావిస్తున్నారా? బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఇక్కడ అమలవుతోంది.. దేశంలో సమర్థవంతమైన నాయకత్వం ఉంది. అభివృద్ధి వేగవంతంగా సాగుతోంది. ప్రపంచ దేశాలతో పోలిస్తే.. మనం వేగంగా పురోగతి సాధిస్తున్నాం. ఇలాంటి పరిస్థితుల్లో.. కొందరు దివాళాకోరు మాటలు మాట్లాడం సరికాదు. ప్రజలు ఇలాంటి వ్యాఖ్యలను ఖండించాలని సంచలన వ్యాఖ్యలు చేశారు.

# మద్యం దుకాణాల కేటాయింపు షెడ్యూల్ ఖరారు

హైదరాబాద్, సెప్టెంబర్25(ఆర్ఎన్ఎ): మద్యం దుకాణాల కేటాయింపు, షెడ్యూల్‌కు సంబంధించి తెలంగాణ ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. రాష్ట్రవ్యాప్తంగా 2,620 మద్యం దుకాణాలకు శుక్రవారం నుంచి అక్టోబర్ 18వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు మార్గదర్శకాల్లో ప్రభుత్వం పేర్కొంది. ఇక అక్టోబర్ 23వ తేదీన లాటరీ పద్ధతిలో దుకాణాలను కేటాయించనున్నారు. 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30వ తేదీ వరకు అంటే రెండేళ్ల కాలానికి అనుమతులతో ఎక్సైజ్ శాఖ కొత్త లైసెన్సులు జారీ చేయనుంది. కొత్త మద్యం దుకాణాలకు దరఖాస్తు రుసుం రూ. 3 లక్షలుగా నిర్ధారించారు. ఎక్సైజ్ చట్టం 1968 ప్రకారం శిక్ష పడిన వారు, ప్రభుత్వానికి బకాయిలు పడి సక్రమంగా చెల్లింపులు చేయని వారు దుకాణాలు పొందేందుకు అనర్హులు. ఇక మద్యం దుకాణాల కేటాయింపుల్లో గౌడ సామాజిక వర్గానికి 15 శాతం, ఎస్సీలకు 10, ఎస్టీలకు 5 శాతం రిజర్వేషన్లు కల్పించనున్నారు. ఈ నేపథ్యంలో రిజర్వేషన్ దరఖాస్తుదారులకు కుల ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరి చేశారు అధికారులు.

# స్థానిక ఎన్నికలపై బిఆర్ఎస్ అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)
అందరితో మమేకమై ఉండే గెలుపు గుర్రాలకు పోటీకి అవకాశం కల్పించేలా చూడాలని సూచించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని.. ప్రజలు భారత రాష్ట్ర సమితి, కేసీఆర్ వైపు ఎదురు చూస్తున్నారన్నారు. హామీలు అమలు చేయకపోవడం, ప్రభుత్వ వైఫల్యాలు, స్థానిక సమస్యల్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. పల్లె ప్రగతి పేరిట గ్రామీణ ప్రాంతాల్లో భారత రాష్ట్ర సమితి హయాంలో చేసిన కార్యక్రమాలు, వాటి ఫలితాలు.. ఇప్పుడు పల్లెల్లో పరిస్థితిని కూడా ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని వివరించారు. బతుకమ్మ పండుగకు కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన ఏర్పాట్లు– చేయలేదని, తెలంగాణ సంస్కృతి పట్ల కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రదర్శిస్తోందని కేటీఆర్ ఆరోపించారు. స్థానికంగా భారత రాష్ట్ర సమితి నేతల ద్వారా బతుకమ్మ కోసం ఏర్పాట్లు– చేసేలా చూడాలని సూచించారు.



# సచివాలయంలో ఘనంగా బతుకమ్మ

(మొదటి పేజీ తరువాయి)
తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళా ఉద్యోగులు, వారి పిల్లలు, చిన్నారులు అంతా ఒక చోట చేరి ఆటపాటలతో సంబరాలు చేశారు. దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ ఉత్సవాలలో సచివాలయ ఉన్నతాధికారులు, ఉద్యోగుల సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మహిళా ఉద్యోగుల సంఘం అధ్యక్షురాలు రమాదేవి, సంఘం సభ్యులు శైలజ, మంగ, చంద్రకళ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు నూకలు చెల్లాయి

(మొదటి పేజీ తరువాయి)
జూబ్లీహిల్స్‌లో ఒక్క సామాజికవర్గానికే కాకుండా అందరికీ సంక్షేమం, అభివృద్ధి అమలు చేస్తున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై సర్వేలు చేస్తున్నామని.. సర్వేలో ఎవరూ ముందుంటే వారికే సీటు ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో గెలిచే వారికి సీటు ఇస్తామని స్పష్టం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని చెప్పుకొచ్చారు. గురువారం ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు మహేష్ కుమార్ గౌడ్. జూబ్లీహిల్స్ ఎన్నికల్లో చాలామంది రేసులో ఉన్నారని చెప్పుకొచ్చారు. సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, నవీన్ యాదవ్ , బొంతు రామ్మోహన్‌లతో సహ పలువురు జూబ్లీహిల్స్ టికెట్ అడుగుతున్నారని గుర్తుచేశారు. స్థానికులకు జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలనే డిమాండ్ ఉందని తెలిపారు. మంత్రుల కమిటీ, సర్వే ఫలితాల ఆధారంగా నిర్ణయాలు ఉంటాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ కూడా కాంగ్రెస్ ఖాతాలోకే వస్తోందని చెప్పుకొచ్చారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని గుర్తుచేశారు. గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం చాలా బాగా జరుగుతోందని చెప్పుకొచ్చారు. గురువారం మధ్యాహ్నం మూడు గంటలకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన తెలంగాణ డీసీసీల అంశంపై సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఏఐసీసీ కొత్తగా ఎంపిక చేసిన 22 మంది అబ్జర్వర్లు హాజరవుతారని తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన 22 మంది అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. హైడ్రాతో సామాన్యుడికి ఇబ్బంది లేదు. కబ్జా చేసిన వారికే హైడ్రాతో ఇబ్బందులు. ప్రభుత్వ భూమి పోకుండా ఉండేలా హైడ్రా పని చేస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు హైడ్రా కూలగొట్టడానికి వెళ్లింది, కానీ కోర్టు ఆర్డర్ స్థానికులు తీసుకొచ్చారు ఆగిపోయింది. తన, మన భేదం లేకుండా హైడ్రా పని చేస్తోంది. పీసీసీ పాదయాత్ర సీఎం రేవంత్ రెడ్డికి, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కి తెలియకుండా చేశారని కొందరు గతంలో ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలు అయింది. బీఆర్ఎస్ మళ్లీ పునర్జీవం పోసుకోదు. ఏం చూసి బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరిస్తారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారు. బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి బీజేపీ నాయకులకు ఉంటే ఒక్కరోజులో బీసీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపొచ్చు ’ అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అన్నిటిపైన సీబీఐ విచారణ జరిపితే బాగుంటుంది. కవితది ఆస్తుల పంచాయితీ. కాంగ్రెస్‌తో కవితకు ఏలాంటి సంబంధం లేదు. కవితకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉంది ?. దోపిడీ చేసిన వారిని ప్రజలు ఎందుకు ఆదరిస్తారు. ఫోన్ ట్యాపింగ్ పెద్ద కేసు, అందరి వాయిస్‌లు రికార్డు చేశారు. నాది, రేవంత్‌రెడ్డిది రెండున్నరేళ్ల నుంచి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసింది. నేను వాడిన జియో సిమ్ కార్డు నెంబర్ జియోసంస్థకు గత కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చింది. జియో సంస్థకు రాసిన లేఖ కూడా దొరికింది. ఫోన్ ట్యాపింగ్ చేసి కేసీఆర్, కేటీఆర్ వ్యూహ రచన చేసి గత ఎన్నికల్లో గెలిచారు. ఫార్ములా ఈ కారు రేసు కేసులో కేటీఆర్ అరెస్ట్ తప్పదు.. క్లియర్ ఆధారాలు ఉన్నాయి’ అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# స్మితా సబర్వాల్ పై చర్యలు వద్దు

కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి కేసులో ఐఏఎస్ అధికారి స్మితా సభర్వాల్ కు హైకోర్టు ఊరటనిచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతిపై విచారణ జరిపిన జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇటీవల ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన విషయం విదితమే. ఈ నివేదికలో ఐఏఎస్ స్మితా సబర్వాల్ పేరును కూడా కమిషన్ పేర్కొంది. దీనిపై స్మితా సబర్వాల్ హైకోర్టును ఆశ్రయించారు. నోటీసుల జారీ, వాంగ్మూలం నమోదు చేసిన విధానాన్ని ఆమె న్యాయస్థానంలో సవాల్ చేశారు. కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశారు. తనపై తదుపరి చర్యలు చేపట్టకుండా మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని అభ్యర్థించారు. ఈ పిటిషన్ ను విచారించిన హైకోర్టు.. జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఆధారంగా స్మితా సబర్వాల్ పై చర్యలు తీసుకోవద్దని ఆదేశించింది. ఇప్పటికే దాఖలైన పిటిషన్లతో కలిపి దీనిని విచారిస్తామని పేర్కొంది.

# రాజ్‌భవన్‌కు చేరిన ఫైల్

## ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్‌కు బిగుస్తున్న ఉచ్చు..

రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశమైన ఫార్ములా ఈ–రేసు కేసు వ్యవహారం కీలక దశకు చేరుకుంది. ఈ కేసులో ఏ1 నిందితుడిగా ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్‌పై ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వాలంటూ రాష్ట్ర ప్రభుత్వం గవర్నర్‌ను కోరింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నుంచి సంబంధిత దస్త్రం రాజ్‌భవన్‌కు చేరినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. ఈ ఫైల్‌ను అందుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, దీనిపై న్యాయపరమైన అంశాలను పరిశీలిస్తు న్నట్లు సమాచారం. వారి సూచనల అనంతరం గవర్నర్ తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. అంతకుముందు, ఈ కేసుపై లోతైన దర్యాప్తు చేపట్టిన అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ), కేటీఆర్‌తో పాటు ఇతర నిందితులపై ప్రాసిక్యూషన్‌కు అనుమతి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరింది. ఏసీబీ నివేదికను పరిశీలించిన విజిలెన్స్ కమిషనర్ కూడా ఇందుకు పచ్చజెండా ఊపారు. ఈ సిఫార్సుల ఆధారంగానే ప్రభుత్వం ఇప్పుడు గవర్నర్ అనుమతి కోసం ఫైల్‌ను ముందుకు పంపింది.

**ఏసీబీ నివేదికలో కీలక ఆరోపణలు**

ఫార్ములా ఈ–రేసు ఒప్పందం నుంచి నిధుల చెల్లింపుల వరకు అనేక నిబంధనలను ఉల్లంఘించారని ఏసీబీ తన నివేదికలో స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా రెండు విడతల్లో విదేశీ కరెన్సీ రూపంలో డబ్బు చెల్లించడం వల్ల ప్రభుత్వ ఖజానాకు రూ. 54.88 కోట్ల నష్టం వాటిల్లిందని




పేర్కొంది. అప్పటి పురపాలక శాఖ మంత్రిగా ఉన్న కేటీఆర్ ఆదేశాల మేరకే ఈ ప్రక్రియ మొత్తం జరిగిందని చెప్పడానికి తమ వద్ద పక్కా ఆధారాలు ఉన్నాయని ఏసీబీ తెలిపినట్లు సమాచారం. ఈ కేసులో కేటీఆర్‌తో పాటు ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, చీఫ్ ఇంజనీర్ బీఎల్ఎన్ రెడ్డి, ఫార్ములా ఈ–ఆపరేషన్స్ (ఎఫ్ఈవో) సంస్థ, ఏస్ నెక్స్ట్‌జెన్ సంస్థ ఎండీలను ఏసీబీ నిందితులుగా చేర్చింది. ఐఏఎస్ అధికారి అయిన అరవింద్ కుమార్‌పై అవినీతి నిరోధక చట్టం కింద చర్యలు తీసుకోవడానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి తప్పనిసరి. దీంతో, ఆయనపై ప్రాసిక్యూషన్‌కు అనుమతినివ్వాలని కోరుతూ కేంద్ర సిబ్బంది, వ్యవహారాల శాఖకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో లేఖ రాయనున్నట్లు తెలిసింది.

# హై అలెర్ట్

**హైదరాబాద్,సెప్టెంబర్25:** తెలంగాణలో రానున్న రెండ్రోజులపాటు– భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్ని శాఖల అధికారులను అప్రమత్తం చేశారు. వర్షాలపై నిరంతరం మానిటర్ చేయాలని సూచించారు. మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశముందని, నిరంతరం జాగ్రత్తగా ఉండాలని అధికారులను రేవంత్ ఆదేశించారు. అన్ని జిల్లాల కలెక్టర్లు హై అలెర్ట్‌గా ఉండి పరిస్థితిని సమీక్షించాలని కోరారు. అవసరమైతే లోతట్టు– ప్రాంతాల ప్రజలను ముందుగానే ఖాళీ చేయించి, పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు.అన్ని కాజ్ వేలను పరిశీలించాలని, రోడ్లపై వరద నీరు నిలిచే ప్రాంతాలను గుర్తించి ముందస్తుగానే ట్రాఫిక్‌ను క్లియర్ చేయాలన్నారు. విద్యుత్ శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అంతరాయం లేకుండా కరెంట్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు. వేలాడే వైర్లను తొలగించటంతో పాటు–, ఎలాంటి ప్రాణాపాయం జరగకుండా చూడాలన్నారు. దసరా సెలవులు ఉన్నప్పటికీ విద్యా సంస్థలు కూడా వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు. హైదరాబాద్‌లో జీహెచ్ఎంసీ, హైడ్రాతోపాటు–, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఇదిలావుంటే హైదరాబాద్ నగరంలో మళ్లీ వర్షం మొదలైంది. గురువారం సాయంత్రం నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. అమీర్ పేట్, పంజాగుట్ట, ఖైరతాబాద్, బేగంపేట, ప్యాటీ–÷–న, పారడైజ్, సికింద్రాబాద్, కోఠి, అబిడ్స్, చాదర్ ఘట్, మలక్ పేట్ తదితర ప్రాంతాల్లో వాన పడింది. గత వారం రోజులుగా అకాశమంతా మబ్బులుగా ఉంటూ అక్కడక్కడ వర్షం కురుస్తోంది. ఇక రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మరో రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ హెచ్చిరికలు జారీ చేసింది.

# గ్రూప్-1 విజేతలకు 27న నియామకపత్రాలు

## సిఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా అందచేత

## సిఎస్ రామకృష్ణారావు వెల్లడి

**హైదరాబాద్,సెప్టెంబర్25:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైన గ్రూప్ -1 అభ్యర్థులకు ఈనెల 27న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచే నియామక పత్రాలు అందించనున్నట్టు– రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు వెల్లడించారు. శనివారం సాయంత్రం శిల్పకళా వేదికలో నిర్వహించనున్న కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత ఉన్నత అధికారులతో సి.ఎస్. టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. గ్రూప్–1 ద్వారా ఎంపి–కై–న 563 మంది అభ్యర్థులకు అపాయిం–టె–÷–మంట్ ఆర్డర్లు అందిస్తారని సిఎస్ తెలిపారు. దాదాపు 18 శాఖలకు చెందిన అభ్యర్థులు ఉన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ రాష్ట్ర మంత్రులందరినీ కూడా ఆహ్వానిస్తున్నట్టు– సి.ఎస్ తెలిపారు. ఎంపి–కై–న అభ్యర్థుల సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమం రేపటిలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ఒక్కొక్క అభ్యర్థికి చెందిన ఇద్దరు కుటుంబ సభ్యులను అనుమతించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ నియామకాల్లో అత్యధికంగా, రెవిన్యూ, హోం, పంచాయతీరాజ్ శాఖలకు చెందిన వారే అధికంగా ఉన్నందున, రెవిన్యూ, హోం, జిఏడి కార్యదర్శులు ఈ కార్యక్రమ నిర్వహణలో సమన్వయంతో ఏర్పాట్లు– పూర్తి చేయాలని సి.ఎస్. ఆదేశించారు. నియామక పత్రాలు పొందే అభ్యర్థులు రాబోయే 30 సంవత్సరాలలో సర్వీస్ లో ఉంటారు కాబట్టి, వీరికి హార్థిక ఉత్తేజకరమైన వాతావరణంలో నియామక పత్రాలు అందచేయాలని, ప్రభుత్వ సర్వీస్ పట్ల వారికి ఉన్నత భావన కలిగేలా కార్యక్రమాన్ని నిర్వహించాలని అందుకు తగు ఏర్పాట్లు– చేయాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. ఈ –టె–లి కాన్ఫరెన్స్ లో ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు సబ్యసాచి ఘోష్, వికాస్ రాజ్, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, డీజీపీ జితేందర్, ముఖ్య కార్యదర్శులు బెనహర్ మహేష్ దత్ ఎక్కా, సందీప్ కుమార్ సుల్తానియా, కార్యదర్శులు లోకేష్ కుమార్, టీ–కే శ్రీదేవి, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి.కర్ణన్, సమాచార పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ప్రియాంక తదితర అధికారులు పాల్గొన్నారు.



## ఏసీబీకి చిక్కిన అసిస్టెంట్ ఇంజినీర్

**హనుమకొండ ప్రతినిధి సెప్టెంబర్ 25) పీపుల్స్ న్యూస్) :**హనుమకొండలో ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ విభాగంలో ఏసీబీ సోదాలు కొడకండ్లలో స్కూల్ భవనం బిల్లుల మంజూరు కోసం 18వేలు లంచం అడిగిన అసిస్టెంట్ ఇంజనీర్ రమేష్ రూ. 8వేలు తీసుకుంటు ఏసీబికి పట్టుబడిన రమేష్ . గతంలో రూ. 10వేలు తీసుకున్నట్లు సమాచారం ప్రస్తుతం జనగామ డీఈవో ఆఫీస్లో పని చేస్తున్న రమేష్.

## ప్రకృతిని పూజించే గొప్ప పండుగ బతుకమ్మ... జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### వైభవంగా కలెక్టరేట్ లో అట్ల బతుకమ్మ వేడుకలు...



**ఖమ్మం, సెప్టెంబర్-25( పీపుల్స్ న్యూస్ ):**తెలంగాణ సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకగా జరుపుకొనే బతుకమ్మ, ప్రకృతిని పూజించే గొప్ప పండుగ అని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. కలెక్టరేట్లో ఐదవ రోజు అట్ల బతుకమ్మ సందర్భంగా కలెక్టరేట్ లోని వివిధ శాఖల మహిళా అధికారులు, ఉద్యోగుల ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాసరెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ బతుకమ్మ వేడుకలలో కలెక్టరేట్లోని వివిధ శాఖలలో ఉన్న మహిళలంతా కలిసికట్టుగా పాల్గొన్నారు. ముందుగా గౌరమ్మ తల్లికి పసుపు, కుంకుమ, పూలతో పూజించారు. కలెక్టరేట్ ఆవరణలో బతుకమ్మలను పేర్చి వాటి చుట్టూ తిరుగుతూ బతుకమ్మ బతుకమ్మ ఆట పాటలతో సందడి చేసిన మహిళలు, ఉద్యోగులతో జిల్లా కలెక్టర్ కలిసి ఆడి వారిని ఉత్తేజపరిచారు. ఉద్యోగులు, సిబ్బంది అందరూ బతుకమ్మ సంబరాలలో పాల్గొని గౌరమ్మను కొలిచి ఆట, పాటలతో సందడి చేసారు. ఈ వేడుకలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, సివిల్ సప్లయ్ శ్రీలత, బీసీ సంక్షేమ అధికారి జ్యోతి, తహసీల్దార్లు అరుణ, శ్వేత, సునీల్ రెడ్డి, శ్రీరాం, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, కేర్ టేకర్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ పండుగకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఘనత బిఆర్ఎస్ అధినేత కేసిఆర్ దే


### అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాన్ని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్





**అడ్డగుట్ట, సెప్టెంబర్ 25, (పీపుల్స్ న్యూస్ ) :** బతుకమ్మ పండుగకు ప్రపంచ స్థాయిలో గుర్తింపు తెచ్చిన ఘనత బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసిఆర్ కే దక్కుతుందని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాన్ని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ అన్నారు. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సికింద్రాబాద్ ఎమ్మెల్యే తీగుళ్ల పద్మారావు గౌడ్ ఆదేశాలనుసారం నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజాలో జరిగిన బతుకమ్మ వేడుకలకు అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాన్ని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్ ఆధ్వర్యంలో అడ్డగుట్ట నుండి డివిజన్ మహిళా నాయకురాళ్లు పెద్ద ఎత్తున తరలి వెళ్లారు. ఈ సందర్భంగా బతుకమ్మ ఆట పాటలతో ఆడి పాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, శ్రీనివాస్ గౌడ్, దేవయ్య, అమర్, రామప్ప, రామస్వామి, మహిళా నాయకురాళ్లు , విమల, రజిని, చిన్న, విజయ, సుజాత, వరలక్ష్మీ,బాలమణి, శారదా, మహేశ్వరి, వెంకటలక్ష్మి లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రెండవ అంతస్తూ నుండి జారీ పడిన వ్యక్తి మృతి



**సైబరాబాద్, క్రైమ్ బ్యూరో, సెప్టెంబర్ 25, (పీపుల్స్ న్యూస్ ) :** త్రాగినా మైకం లో తన వర్క్ షాప్ బిల్డింగ్ ఎక్కుతు రెండవ అంతస్తూ నుండి మెట్ల మీద నుండి జారీ పడిన ఓ వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలా చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... నవజీవన్ నగర్కు చెందిన పాతర పల్లి నాగరాజు (44) లేత్మిషన్ వర్క్ షాప్ నిర్వహిస్తున్నాడు. అయితే ఈ నెల 24న తేజ్ వైన్స్ యందు మద్యం సేవించి తన వర్క్ షాప్ కూడా వచ్చి త్రాగినా మైకం లో తన వర్క్ షాప్ బిల్డింగ్ ఎక్కుతు రెండవ అంతస్తూ నుండి మెట్ల మీద నుండి జారీ పడగా తలకు బలమైన గాయమైంది. దీంతో అతని కుమారుడు వెంటనే స్థానికంగా ఉన్న బీబీఆర్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు బాలానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలి

### ఎల్లమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న సందర్భంగా మాట్లాడుతున్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి సెప్టెంబర్ 25(పీపుల్స్ న్యూస్):** శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి అనుగ్రహం ప్రజలందరిపై ఉండాలని భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని రంగాపురం గ్రామంలో గౌడ కులస్తులు నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గౌడ కులస్తుల ఇలవేల్పు అయినటువంటి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, ఆ తల్లి దీవెనలతో భూపాలపల్లి నియోజకవర్గంలోని గ్రామాలన్నీ పాడిపంటలతో పచ్చగా ఉండాలని, ప్రజలంతా అష్టైశ్వర్యాలతో, పిల్లాపాపలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని ఆయన ఆ రేణుక ఎల్లమ్మ తల్లిని వేడుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటూ కృషి చేస్తుందన్నారు. కాగా రంగాపురం గ్రామంలో నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని గౌడ కులస్తులకు హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ పోలినేని రాజేశ్వర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, చిట్యాల వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ ఎండి రఫీ, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు తక్కల్లపల్లి రాజు, నాయకులు కత్తి సంతోష్, రాజు, రమేష్, నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుస్తూ, సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు....

### రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి.



**ఖమ్మం, సెప్టెంబర్25,( పీపుల్స్ న్యూస్ ):**ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ పేదలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం కూసుమంచి మండలం మంగలి తండ గ్రామంలో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మంగలి తండ గ్రామంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 30 లక్షల 50 వేల రూపాయలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, ఈరోజు కోటి 63 లక్షల రూపాయలతో మంగళి తండా నుంచి దుబ్బ తండ వరకు బీటి రోడ్డు మంజూరు చేసుకున్నామని, త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని చెప్పారు. మంగళి తండా గ్రామానికి ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 3 కోట్ల 31 లక్షల రూపాయలు అభివృద్ధి పనులు మంజూరు చేసామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ 200 యూనిట్ల ఉచితవిద్యుత్, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా సహాయం 12 వేలకు పెంపు, సన్న బియ్యం సరఫరా, 11 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ, పాత రేషన్ కార్డులలో 17 లక్షల కొత్త పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. ప్రజా ప్రభుత్వం 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో మూడు విడతల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకోబు, ఇఇ పవార్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, ఎంపిడివో రామచంద్ర రావు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ సంస్మరణ దినంపై సమీక్ష.

### అమరులైన పోలీస్ కుటుంబాలు అధికారులు కలవాలి : రాష్ట్ర డి జి పి జితేందర్ .







**హైదరాబాద్ : క్రైమ్ బ్యూరో, సెప్టెంబర్, 25 (పీపుల్స్ న్యూస్):**పోలీస్ అమరవీరుల సంస్మరణ దినంపై డిజిపి కార్యాలయంలో గురువారం సమీక్ష నిర్వహించారు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ డాక్టర్ జితేందర్, ఇంటలిజెన్స్ డైరెక్టర్ జనరల్ బి. శివధర్ రెడ్డి, శాంతి భద్రతల అడిషనల్ డిజిపి మహేష్ ఎం భగవత్, అడిషనల్ డిజిపి లు అనిల్ కుమార్, చారుసిన్హా, సంజయ్ కుమార్ జైన్, హైదరాబాద్ సిటీ అడిషనల్ సిపి విక్రమ్ సింగ్ మాన్ , తదితర సీనియర్ పోలీసు అధికారులు సమావేశంలో నిర్వహించారు. ప్రతి సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన నిర్వహించే పోలీస్ సంస్మరణ దినం సందర్భంగా పోలీస్ అమరవీరుల వివరాలతో కూడిన పుస్తకాన్ని ముద్రించాలని, హోర్డింగ్స్, బ్యానర్లు పోస్టర్లు ముఖ్యమైన ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని డిజిపి డాక్టర్ జితేందర్ సూచించారు. పోలీస్ స్టేషన్లో పరిధిలో ఓపెన్ హౌస్ లు నిర్వహించాలని , సిసిటీవీ ల ప్రాధాన్యత, షీ టీమ్స్ , భరోసా కేంద్రాలపై అవగాహన కల్పించాలని,ప్రజలతో స్నేహపూర్వక పోలీసింగ్ ను కొనసాగించాలన్నారు. విద్యార్థులకు, పోలీసు సిబ్బందికి వ్యాసరచన పోటీలు నిర్వహించాలని, అమరులైన పోలీసు కుటుంబ సభ్యులను పోలీస్ అధికారులు కలవాలని, రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేయాలని డిజిపి అన్నారు . ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్లు సుధీర్ బాబు (రాచకొండ), అవినాష్ మహంతి (సైబరాబాద్), ఐజిపిలు ఎం. రమేష్, ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, శ్రీనివాసులు , తఫ్సీర్ ఇక్బాల్, ఏఐజీలు రమణ కుమార్, నాగరాజు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.


## ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ప్రైవేట్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసిన జేఎన్ఎస్ /రుద్ర కన్స్ట్రక్షన్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి.









**కుత్బుల్లాపూర్ , సెప్టెంబర్ 25, (పీపుల్స్ న్యూస్ ) :** సుమారు 26 ఎకరాలు రెండు వందల కోట్ల ప్రభుత్వ భూమిని ఆక్రమించుకొని ప్రైవేట్ రోడ్డు నిర్మాణం పూర్తి చేసిన జేఎన్ఎస్ /రుద్ర కన్స్ట్రక్షన్ పై క్రిమినల్ కేసు నమోదు చేసి రోడ్డును తొలగించాలని బీజేపీ నేత ఆకుల సతీష్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమిలో ప్రవేటు వెంచర్ పై గురువారం కలెక్టర్ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో , దుండిగల్ డిప్యూటీ ఎమ్మార్వోకి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుండిగల్ మండలం, బౌరంపేట గ్రామంలో ప్రైవేట్ వెంచర్ రుద్ర/జేఎన్ ఎస్ , ఇన్ ఫ్రా చెందిన సర్వేనెంబర్ 146 147 లో నిర్మాణాల కోసం ప్రభుత్వ భూమి 166/1,166/3 నుంచి మున్సిపల్ రెవెన్యూ అనుమతులు లేకుండా 40 ఫీట్ల రోడ్డు గత రెండు నెలలుగా కాంగ్రెస్ నాయకుడు సహకారంతో బరితెగించి వేస్తున్న కమిషనర్ నుండి కలెక్టర్ దాకా ఫిర్యాదు చేసిన అధికారులు విచారణ కమిటీ అంటూ కాలయాపనం చేస్తున్నారన్నారు. జరిగిందన్నారు. .. దుండిగల్ మండలం, బరంపేట గ్రామం నందు ప్రవేట్ వెంచర్ హెచ్ఎండిఏ అనుమతుల కోసం 40 ఫీట్ల రోడ్డు తప్పనిసరిగా చూపించాల్సి ఉంటుంది. ఈ ప్రైవేట్ వెంచర్ 40 ఫీట్ల రోడ్డు కోసం దుండిగల్ మున్సిపల్ , రెవెన్యూ అధికారుల అనుమతులు లేకుండానే దర్జాగా ప్రభుత్వభూమి సర్వే నెంబర్166/1,166/3 నందు దాదాపు 28.76 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమించుకొని, 40 ఫీట్ల సిమెంట్ రోడ్డు నిర్మాణం గత రెండు నెలలుగా జరుగుతున్న దీనిపై మున్సిపల్ కమిషనర్ కి , ఎమ్మార్వో కి , మేడ్చల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఫిర్యాదు చేసి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు మున్సిపల్ రెవెన్యూ , కలెక్టర్ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం వల్ల దర్జాగా ప్రభుత్వ భూమికి (లావణ్య పట్టా) కబ్జా చేసుకుని రోడ్ల నిర్మాణం జరుగుతున్న అధికారులు ప్రత్యక్షంగా పరోక్షంగా సహ కరించడం చూస్తే ప్రభుత్వ భూముల పరిరక్షణ కన్నా ప్రైవేటు వెంచర్ అనుమతుల కోసం రోడ్డు నిర్మాణానికి సహకరిస్తున్నట్టుగా స్పష్టంగా కనిపిస్తుందన్నారు. ఈ విధంగా ప్రవేటు వెంచర్ కోస%శీ% ప్రభుత్వ భూమిలో నుంచి 40 ఫీట్ల రోడ్డు నిర్మాణానికి అనుమతులు లేకుండా జరగడానికి ప్రధాన కారణం కాంగ్రెస్ పార్టీ నాయకుడే కాకుండా మున్సిపల్ రెవెన్యూ కలెక్టర్ వరకు సహకరించడం చూస్తేనే ప్రభుత్వ భూముల పరిరక్షణ పట్ల అధికారుల చిత్తశుద్ధి లేనట్టుగా స్పష్టంగా కనిపిస్తుంది. కావున తక్షణమే ప్రభుత్వ భూమిలో నుంచి అనుమతుల్లేకుండా ప్రైవేట్ వెంచర్ కోసం 40 ఫీట్ల సీసీ రోడ్డు నిర్మాణం తక్షణమే తొలగించాలన్నారు. ప్రభుత్వ భూమిలో నుంచి అనుమతులు లేకుండా సిసి రోడ్డు నిర్మాణం చేసిన కన్స్ట్రక్షన్ కంపెనీ రుద్ర/జేఎన్ఎస్ ఇన్ ఫ్రా పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని , ప్రభుత్వ భూమిని కాపాడకుండా సహకరించిన దుండిగల్ మున్సిపల్ కమిషనర్ ,ఎమ్మార్వో పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 200 కోట్ల విలువైన 26 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైడ్రా కమిషనర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నల్ల జయశంకర్ గౌడ్,అరుణ్ రావు ఈశ్వర్ రెడ్డి తదితరులు

# దసరా పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టాం

## బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి




**సైబరాబాద్, క్రైమ్ బ్యూరో, సెప్టెంబర్ 25, (పీపుల్స్ న్యూస్ ) : దసరా** పండుగ దృష్ట్యా చోరీల నియంత్రణకు అన్ని చర్యలు చేపట్టామని బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా సెలవులకు ఊళ్లకు వెళ్ళే వారు అప్రమత్తంగా ఉండి, ముందస్తుగా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని రానున్న దసరా, బతుకమ్మ పండుగలకు పిల్లలకు సెలవులుండటంతో చాలా మంది ప్రయాణాలు చేస్తుంటారు. ఇదే అదనుగా దొంగలు చేతివాటం ప్రదర్శిస్తారు. సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని., ప్రజలను కూడా అప్రమత్తం చేస్తున్నమన్నారు. రాత్రి వేళల్లో వీధుల్లో గస్తీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ విషయంలో బాలానగర్ డివిజన్ అన్ని పోలీస్ స్టేషన్ లా పరిధిలోని ప్రజలు కూడా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఏసీపీ రెడ్డి ప్రజలకు పలు సూచనలు చేశారు. సైబరాబాద్ కమిషనరేట్ లో పోలీసులు నిఘానేత్రం కింద ప్రజలు, కార్పొరేట్ కంపెనీల సీఎస్ఆర్ సహకారంతో ఇప్పటికే సీసీటీవీ లను ఇన్ స్టాల్ చేశారు. తద్వారా ఎన్నో సంచలనాత్మక నేరాలను చేదించామని, ప్రజలు కూడా తమ కాలనీలు, ఇళ్లు, పరిసరాలలో సీసీ కెమెరాలు అమర్చుకోవాలని సూచించారు. ఊరు వెళ్తున్నప్పుడు పక్కింటివారికి ఇంటి పరిసరాలను గమనించమని చెప్పాలని, విలువైన వస్తువులను స్కూటర్ డిక్కీల్లో, కారులలో పెట్టడం చేయరాదన్నారు. ద్విచక్రవాహనాలు, కారులను ఇంటి ఆవరణలోనే పార్కింగ్ చేయాలి, రోడ్లపై నిలుపరాదన్నారు. బీరువా, లాకర్ తాళాలను ఇంట్లో ఉంచరాదు, తమతోపాటే తీసుకెళ్తే మంచిదన్నారు. ఇంటికి తాళం వేసిన తర్వాత తాళం కనబడకుండా డోర్ కర్టెన్ తో మూసివేయాలన్నారు. గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఏదో ఒక గదిలో లైటు వేసి ఉంచాలన్నారు. ఎక్కువ రోజులు విహారయాత్రల్లో ఉంటే పేపర్, పాల వారిని రావద్దని చెప్పాలి. పని మనుషులు ఉంటే రోజూ వాకిలి ఊడ్చమని చెప్పాలన్నారు. విలువైన వస్తువుల సమాచారాన్ని, వ్యక్తిగత ఆర్థిక విషయాలను ఇతరులకు చెప్పకూడదని తెలిపారు. ఇంట్లో బంగారు నగలు, నగదు ఉంటే వాటిని బ్యాంకు లాకర్లలో భద్రపరుచుకోవడం క్షేమం. లేదా ఎక్కువ రోజులు ఊళ్లకు వెళ్లేవారు విలువైన వస్తువులను వెంట తీసుకెళ్లాలన్నారు. టైమర్‌తో కూడిన లైట్లను ఇంట్లో అమర్చుకోవాలన్నారు. రద్దీగా ఉన్న బస్సులలో ప్రయాణిస్తున్నప్పుడు, తమ విలువైన వస్తువులను తమ వద్ద జాగ్రత్త పరుచుకోవాలన్నారు. బ్యాగుల్లో బంగారు నగలు డబ్బు పెట్టుకొని ప్రయాణం చేస్తున్నప్పుడు బ్యాగులు దగ్గరలో పెట్టుకోవాలి. బ్యాగు బస్సులో పెట్టి కిందికి దిగితే దొంగలు అపహరిస్తారన్నారు. ఇంటి డోర్‌కు సెంట్రల్ లాకింగ్ సిస్టంను ఏర్పాటు చేసుకోవడం సురక్షితమన్నారు. హోమ్ సెక్యూరిటీ సిస్టం ద్వారా ఇంటర్నెట్ అనుసంధానం ఉన్న మీ మొబైల్ నుంచే మీ ఇంటిని ఎక్కడి నుంచి అయినా లైవ్/ప్రత్యక్షంగా చూసుకునే వీలుంది. ఇంటికి సంబంధించిన నాణ్యమైన సిసిటివి లు (షాయోమీ వంటి కంపెనీలు తక్కువ ధరకే) ఆన్లైన్/ మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి. హోమ్ సెక్యూరిటీ సర్వైలెన్స్ కు ఇవి ఎంతో ఉపయుక్తమన్నారు. ఇంటి భద్రతాపరంగా ఇంటికి దృఢమైన, నాణ్యమైన తలుపులతో పాటు హై ఎండ్ గోద్రెజ్ హై సెక్యూరిటీ లాక్ సిస్టం ని వాడడం మంచిదన్నారు. తాళం వేయడం కంటే గోద్రెజ్ డోర్ లాక్ చేయడం వల్ల ఇంట్లో మనుషులు ఉన్నారా? లేరా? అనేది తెలియదన్నారు. ఇళ్లకు తాళాలు వేసి ఊర్లకు వెళ్లేటప్పుడు చుట్టు పక్కల వారికి లేదా స్థానిక పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలన్నారు. నమ్మకమైన సెక్యూరిటీ గార్డులను, వాచ్ మెన్ ను నియమించుకోవాలి. కాలనీవాళ్లు కమిటీలు వేసుకొని వాచ్‌మెన్లను, సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకకోవాలన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు తమ ఇంటి చిరునామా, ఫోన్ నెంబర్‌ను సంబంధిత పోలీసు స్టేషన్ అధికారులకు తెలపాలి. దీంతో వారి వివరాలను రిజిస్టర్‌లో నమోదు చేసుకుని ఊర్లెళ్లిన వారి ఇళ్లపై నిఘాను ఏర్పాటు చేస్తామని ఏసీపీ నరేష్ రెడ్డి తెలిపారు. కొత్త వ్యక్తుల కదలికలపై 100 డయల్ లేదా సైబరాబాద్ పోలీసు వాట్సాప్ నెంబర్ 9490617444 కు సమాచారం ఇవ్వాలని కోరారు.

# సోషల్ మీడియాలో ఆ పోస్టులు పెడితే కఠిన చర్యలు: డీజీపీ జితేందర్

**హైదరాబాద్, సెప్టెంబరు 25:** సోషల్ మీడియా లో సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారికి తెలంగాణ డీజీపీ జితేందర్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు డీజీపీ. సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారిపై రౌడీషీట్లు, హిస్టరీ షీట్లు, సస్పెక్ట్ షీట్లు తెరవాలని ఆదేశించారు. ఈ మేరకు తెలంగాణలోని అన్ని పోలీస్ స్టేషన్లకు ఉత్తర్వులు జారీ చేశారు డీజీపీ జితేందర్. కాగా, ఇటీవల సోషల్ మీడియాలో సైబర్ నేరాలు పెరిగిపోతున్న విషయం తెలిసిందే. ఎంతోమంది అమాయకులు వీటి బారిన పడుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ పోలీసులు సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఈ నేపథ్యంలోనే సైబర్ నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదల పెట్టవద్దని డీజీపీ జితేందర్ ఆదేశించారు. ఇలా చేస్తే సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేయవచ్చని పోలీసులు భావిస్తున్నారు.

# గే యాప్ ద్వారా ఛాటింగ్ హెూటల్‌కు వెళ్తే ఛీటింగ్

**హైదరాబాద్, సెప్టెంబరు 25:** ప్రముఖ గే యాప్ అయిన గ్రైండర్ యాప్ ద్వారా పరిచయం మైన యువకుడి చేతిలో మోసపోయిన మరో యువకుడు మాదాపూర్ పోలీసులను ఆశ్రయించాడు. గ్రైండర్ యాప్ ద్వారా ఇద్దరు యువకులు ఛాటింగ్ చేసుకున్నారు. ఆ ఇద్దరిలో ఒకరు మాదాపూర్‌లో డాక్టర్‌గా పని చేస్తున్నారు. ఇద్దరూ కలవాలని నిర్ణయించుకుని అయ్యప్ప సొసైటీలో ఓయో రూమ్ బుక్ చేసుకున్నారు. ఓయో రూమ్‌కు వెళ్లిన తర్వాత డాక్టర్‌పై మరో యువకుడు అఘాయిత్యానికి పాల్పడేందుకు ప్రయత్నించాడు . డాక్టర్ నిరాకరించడంతో అతడిపై దాడికి దిగాడు. తనకి డబ్బులు ఇవ్వకుంటే ఇలా ప్రైవేట్ గా కలిసిన విషయాన్ని ఇంట్లో చెబుతానని డాక్టర్‌ను ఆ యువకుడు బెదిరించాడు. దీంతో భయపడిన డాక్టర్ 5000 రూపాయలు చెల్లించి అక్కడి నుంచి బయటపడ్డాడు.ఐయితే వచ్చాక ఆ డాక్టర్‌ను ఆ యువకుడు ఫాలో అయ్యాడు . డాక్టర్ పనిచేస్తున్న హాస్పిటల్ కి వెళ్లి న్యూసెన్స్ క్రియేట్ చేశాడు. మరిన్ని డబ్బులు ఇవ్వాలని బెదిరించాడు. దీంతో సదరు డాక్టర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు నమోదు చేసుకున్న పోలీసులు నిందితుడు గాలింపులు చేపడుతున్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 25 :** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం భూదాన్ పోచంపల్లి మండలంలోని జలాల్ పూర్, మెహర్ నగర్, గౌస్ కొండ, రామలింగంపల్లి, భీమనపల్లి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. నూతన గ్రామ పంచా యతీ భవన నిర్మాణం, పలు సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. జలాల్‌పూర్‌లో ఎన్ఎస్ఎస్ యూనిట్- 1, యూనిట్- 2 ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరంలో వన మహోత్సవంలో భాగంగా ఆయన మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, జిల్లా నాయకులు కళ్లెం రాఘవరెడ్డి, తడక వెంకటేష్, సామ మధుసూదన్ రెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్, పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, నాయకులు గోరంటి శ్రీనివాస్ రెడ్డి, మన్నె వెంకట్ రెడ్డి, అనిరెడ్డి జగన్ రెడ్డి, ఫకీరు నర్సిరెడ్డి, మార్కెట్ సూర్య వెంకటేష్, రేడిగుంట లాలయ్య, కుక్క దానయ్య, మద్ది అంజిరెడ్డి పాల్గొన్నారు.

# వృద్ధులు సమాజానికి నిజమైన మూలస్తంభాలు







## రాచకొండ పోలీస్ కమిషనర్, జి. సుధీర్ బాబు.

**రాచకొండ, క్రైమ్ బ్యూరో, సెప్టెంబర్ 25, (పీపుల్స్ న్యూస్ ):** వృద్ధులు సమాజానికి నిజమైన మూలస్తంభాలని రాచకొండ పోలీస్ కమిషనర్, జి. సుధీర్ బాబు అన్నారు. రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రాచకొండ పోలీస్ కమిషనరేట్ , రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ సంయుక్తంగా "గోల్డెన్ కేర్ % మన కోసం శ్రమించిన వారికి మన సంరక్షణ" అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించాయి. ఈ కార్యక్రమానికి ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా రాచకొండ కమిషనరేట్ పరిధిలోని వృద్ధ పౌరులకు సంరక్షణ, రక్షణ గౌరవం అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు. రాచకొండ పోలీసులువృద్ధులకు ఆర్థిక మోసాల నివేదనలో సహాయం, శారీరక లేదా మానసిక వేధింపుల కేసుల దర్యాప్తు, జోక్యం, నిర్లక్ష్యం విడిచిపెట్టే సంఘటనల పరిష్కారం, కోల్పోయిన వస్తువు లు లేదా తప్పిపోయిన వ్యక్తులను కనుగొనడంలో సహాయం అందిస్తారన్నారు. గోల్డెన్ కేర్ ద్వారా మేము భద్రత మాత్రమే కాదు, ఆప్యాయం, గౌరవం, ఆత్మీయతను అందిస్తున్నామన్నారు. రాచకొండ పోలీసులు ఎల్లప్పుడూ మీ కుటుంబ సభ్యుల్లా ఉంటారు." అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి చట్టపరమైన ఆధారాలు కూడా ఉన్నాయి, వీటిలో బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 144 వృద్ధులను పోషించకుండా నిర్లక్ష్యం చేసినవారిపై చర్యలు తీసుకునే విధంగా ఉంటుంది. అలాగే, మెయింటెనెన్స్ యాక్ట్ (సెక్షన్లు 4 %& 5) వృద్ధులు తమ పిల్లల నుండి ఆర్థిక సహాయం పొందేలా అవకాశం కల్పిస్తుందన్నారు.వృద్ధులు సహాయం కోసం సీనియర్ సిటిజన్ హెల్ప్‌లైన్ -14567 లేదా రాచకొండ వాట్సాప్ నంబర్ - 8712662111 ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. అనంతరం సీనియర్ సిటిజన్స్ అందరికీ కిట్స్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి డీసీపీ మల్కాజ్ గిరి పద్మజ,ఎల్బీ నగర్ డీసీపీ ప్రవీణ్ కుమార్, భువనగిరి డీసీపీ ఆకాంక్ష్ యాదవ్, మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, డీసీపీ క్రైమ్స్ అరవింద్ బాబు, డీసీపీ అడ్మిన్ ఇందిరా, విమెన్ సేఫ్టీ డీసీపీ ఉషా రాణి, డీసీపీ సైబర్ క్రైమ్ నాగలక్ష్మి, డీసీపీ ఎస్ఓటీ రమణ రెడ్డి, ట్రాఫిక్ డీసీపీ మనోహర్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ జాయింట్ సెక్రటరీ శివ శారద, చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి, సూర్యనారాయణ తో పాటు సీనియర్ అధి కారులు,ఆర్ఐఎస్ ట్రాఫిక్ మార్షల్స్ హాజరై తమ మద్దతు తెలిపారు.




# జూబ్లీహిల్స్ ఎన్నిక సర్వే చేస్తున్నాం టికెట్ అలా నిర్ణయిస్తాం



**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఎన్నికలో కాంగ్రెస్ తప్పకుండా గెలుస్తుందని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో ఒక్క సామాజికవర్గానికే కాకుండా అందరికీ సంక్షేమం, అభివృద్ధి అమలు చేస్తున్నామని తెలిపారు. జూబ్లీహిల్స్ ఎన్నికపై సర్వేలు చేస్తున్నామని.. సర్వేలో ఎవరూ ముందుంటే వారికే సీటు ఇస్తామని క్లారిటీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ ఎన్నికలో గెలిచే వారికి సీటు ఇస్తామని స్పష్టం చేశారు. ఏడాది కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని చెప్పుకొచ్చారు.(గురువారం) ఢిల్లీలో మీడియాతో చిట్‌చాట్ చేశారు మహేష్ కుమార్ గౌడ్.జూబ్లీహిల్స్ ఎన్నికల్లో చాలామంది రేసులో ఉన్నారని చెప్పుకొచ్చారు. సీఎన్ రెడ్డి, బాబా ఫసియుద్దీన్, నవీన్ యాదవ్ , బొంతు రామ్మోహన్‌లతో సహ పలువురు జూబ్లీహిల్స్ టికెట్ అడుగుతున్నారని గుర్తుచేశారు. స్థానికులకు జూబ్లీహిల్స్ టికెట్ ఇవ్వాలనే డిమాండ్ ఉందని తెలిపారు. మంత్రుల కమిటీ, సర్వే ఫలితాల ఆధారంగా నిర్ణయం లు ఉంటాయని పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ కూడా కాంగ్రెస్ ఖాతాలోకే వస్తోందని చెప్పుకొచ్చారు. గతంలో కంటోన్మెంట్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందని గుర్తుచేశారు.గాంధీ భవన్‌లో మంత్రుల ముఖాముఖి కార్యక్రమం చాలా బాగా జరుగుతోందని చెప్పుకొచ్చారు. (గురువారం) మధ్యాహ్నం మూడు గంటలకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ అధ్యక్షతన తెలంగాణ డీసీసీల అంశంపై సమావేశం నిర్వహిస్తామని వెల్లడించారు. రాహుల్ గాంధీ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ఏఐసీసీ కొత్తగా ఎంపిక చేసిన 22 మంది అబ్జర్వర్లు హాజరవుతారని తెలిపారు. అక్టోబర్ 4వ తేదీన 22 మంది అబ్జర్వర్లు తెలంగాణలో పర్యటిస్తారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.హైడ్రాతో సామాన్యుడికి ఇబ్బంది లేదు.'హైడ్రాతో సామాన్యుడికి ఇబ్బంది లేదు. కబ్జా చేసిన వారికే హైడ్రాతో ఇబ్బందులు. ప్రభుత్వ భూమి పోకుండా ఉండేలా హైడ్రా పని చేస్తుంది. సీఎం రేవంత్ రెడ్డి అన్న తిరుపతి రెడ్డి ఇల్లు హైడ్రా కూలగొట్టడానికి వెళ్లింది, కానీ కోర్టు ఆర్డర్ స్థానికులు తీసుకొచ్చారు ఆగిపోయింది. తన, మన భేదం లేకుండా హైడ్రా పని చేస్తోంది. పీసీసీ పాదయాత్ర సీఎం రేవంత్ రెడ్డికి, ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌కి తెలియకుండా చేశారని కొందరు గతంలో ఆరోపణలు చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాలుగు ముక్కలు అయింది. బీఆర్ఎస్ మళ్లీ పునర్జీవం పోసుకోదు. ఏం చూసి బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరిస్తారు. కేసీఆర్ ఫామ్ హౌస్‌కే పరిమితం అయ్యారు. బీసీ రిజర్వేషన్లపై చిత్తశుద్ధి బీజేపీ నాయకులకు ఉంటే ఒక్కరోజులో బీసీ బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపొచ్చు ' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.కవితది ఆస్తుల పంచాయితీ.'గత కేసీఆర్ ప్రభుత్వంలో జరిగిన అవినీతి అన్నిటిపైన సీబీఐ విచారణ జరిపితే బాగుంటుంది. కవితది ఆస్తుల పంచాయితీ. కాంగ్రెస్‌తో కవితకు ఏలాంటి సంబంధం లేదు. కవితకు ప్రజల్లో ఏం ఇమేజ్ ఉంది ?. దోపిడీ చేసిన వారిని ప్రజలు ఎందుకు ఆదరిస్తారు. ఫోన్ ట్యాపింగ్ పెద్ద కేసు, అందరి వాయిస్‌లు రికార్డు చేశారు. నాది, రేవంత్‌రెడ్డివి రెండున్నరేళ్ల నుంచి గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఫోన్ ట్యాపింగ్ చేసింది. నేను వాడిన జియో సిమ్ కార్డు నెంబర్ జియోసంస్థకు గత కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చింది. జియో సంస్థకు రాసిన లేఖ కూడా దొరికింది. ఫోన్ ట్యాపింగ్ చేసి కేసీఆర్, కేటీఆర్ వ్యూహ రచన చేసి గత ఎన్నికల్లో గెలిచారు. ఫార్ములా ఈ కారు రేసు కేసులో కేటీఆర్ అరెస్ట్ తప్పదు.. క్లియర్ ఆధారా లు ఉన్నాయి' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. రాజగోపాల్ రెడ్డిపై హై కమాండ్ నిర్ణయం.'రాజగోపాల్ రెడ్డి అంశంలో పై కమాండ్ సరైన సమయంలో నిర్ణయం తీసుకుంటుంది. రేవంత్ రెడ్డి, రెడ్డి సామాజికవర్గం అయినప్పటికీ బీసీల కోసం గొప్ప నిర్ణయం తీసుకున్నారు. రేవంత్ రెడ్డిని పీసీసీ అధ్యక్షుడిగా, సీఎంగా చూశాను వారిలో మార్పు ఏమీ లేదు. రేవంత్ రెడ్డి ఐదే ళ్లు సీఎంగా ఉంటారు. తెలంగాణ ఎన్నికల గెలుపులో రేవంత్ రెడ్డి పాత్ర ఉంది' అని మహేష్ కుమార్ గౌడ్ ఉద్ఘాటించారు.

# స్మిత సబర్వాల్‌కి హైకోర్టులో బిగ్ రిలీఫ్




**హైదరాబాద్, సెప్టెంబరు 25 :** ఐఏఎస్ అధికారి స్మిత సబర్వాల్‌కు తెలంగాణ హైకోర్టు లో ఊరట లభించింది. కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా చర్యలు తీసుకోవద్దని తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. కమిషన్ తన వివరణ కోరలేదంటూ ఇప్పటికే దాఖలైన పిటిషన్లతో కలిపి హైకోర్టు విచారణ చేపట్టింది. తదుపరిగా, స్మితా సబర్వాల్ పిటిషన్‌పై (గురువారం) హై కోర్టులో విచారణ జరిగింది. పీసీ ఘోష్ కమిషన్ నివేదికను కొట్టివేయాలని కోరుతూ స్మితా సబర్వాల్ పిటిషన్ దాఖలు చేశారు. కాళేశ్వరంపై విచారణలో తన వివరణ కోరలేదని, 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని స్మితా సబర్వాల్ ఆరోపణలు చేసింది. అయితే, స్మిత సబర్వాల్ చర్యలను రిపోర్ట్‌లో పేర్కొంది పీసీ ఘోష్ కమిషన్.కాళేశ్వరం నిర్మాణాలపై స్మితా సబర్వాల్ రివ్యూ చేసిందని ఘోష్ కమిషన్ తెలిపింది.అయితే కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం వేళ.. స్మితా సబర్వాల్ చేపట్టిన చర్యలను జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్.. తన రిపోర్ట్‌లో స్పష్టంగా పేర్కొంది. అధికారిగా ఆమె కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంపై స్మితా సబర్వాల్ సమీక్ష చేసిందని కమిషన్ తన నివేదికలో వెల్లడించింది. అలాగే కొన్ని జిల్లాల్లో ఆమె పర్యటించి.. అందుకు సంబంధించిన ఫీడ్ బ్యాక్‌ను ఎప్పటికప్పుడు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌కు స్మితా సబర్వాల్ చేరవేశారని జస్టిస్ పీసీ ఘోష్ విచారణలో వెల్లడైనట్లు తెలుస్తోంది.అదే విధంగా చీఫ్ మినిస్టర్ ఆఫీస్ స్పెషల్ సెక్రటరీ హోదాలో పలు సందర్భాల్లో ఈ మూడు బ్యారేజీలను స్మిత సబర్వాల్ సందర్శించారని తన నివేదికలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ పేర్కొంది. నిజా నిజాలు కేబినెట్ ముందు పెట్టినందుకు ఆమెపై చర్యలు తీసుకోవాలంటూ ఈ సందర్భంగా జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ప్రభుత్వానికి అందజేసిన నివేదికలో స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఈ కమిషన్ ఇచ్చిన నివేదికను రద్దు చేయాలంటూ స్మితా సబర్వాల్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంపై ఈ రోజు విచారణ జరగనుంది. కొన్ని జిల్లాలు తిరిగి ఫీడ్‌బ్యాక్‌ను ఎప్పటికప్పుడు అప్పటి సీఎం కేసీఆర్‌కి చేరవేశారని స్మిత సబర్వాల్‌పై పీసీ ఘోష్ కమిషన్ ఆరోపణలు చేసింది. చీఫ్ మినిస్టర్ ఆఫీస్ స్పెషల్ సెక్రటరీ హోదాలో పలు సందర్భాల్లో స్మిత సబర్వాల్ మూడు బ్యారేజీలను సందర్శించారని కమిషన్ గుర్తుచేసింది. కాళేశ్వరంపై అడ్మినిస్ట్రేటివ్ అనుమతులు జారీ చేయడంలో స్మిత సబర్వాల్ కీలకపాత్ర పోషించారని కమిషన్ చెప్పుకొచ్చింది. నిజానిజాలను కేబినెట్ ముందు పెట్టనందుకు స్మిత సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని పీసీ ఘోష్ కమిషన్ రిపోర్ట్‌లో పేర్కొంది.

# వైసీపీ హయాంలో చిరంజీవిని అవమానించారంటూ బాలయ్య ఫైర్




**అమరావతి, సెప్టెంబర్ 25:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో (గురువారం) హిందూపురం ఎమ్మెల్యే, ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణ ఫైరయ్యారు. జగన్ హయాంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగితే గట్టిగా ఎవ్వరూ అడగలేదన్నారు. జగన్ ప్రభుత్వంలో సినీ ప్రముఖులకు అవమానం జరిగిందంటూ సభలో ఎమ్మెల్యే కామినేని చేసిన వ్యాఖ్యలను ఉద్దేశించి బాలకృష్ణ ఆవేశంగా ప్రసంగించారు. ఆ రోజు సినీ ప్రముఖులను జగన్ కలిసేందుకు ఇష్టపడకపోతే.. చిరంజీవి గట్టిగా ఆడిగాక జగన్ సినీ ప్రముఖులను కలిశారన్న కామినేని వ్యాఖ్యలతో బాలయ్య ఏకీభవించలేదుకామినేని మాటలకు అభ్యంతరం వ్యక్తం చేసిన బాలకృష్ణ.. ఆ రోజు గట్టిగా అడిగిన వారెవ్వరూ లేరని సభకు స్పష్టం చేశారు. ఆ సైకోని కలిసేందుకు తనకు ఆహ్వానం వచ్చినా వెళ్లలేదన్న విషయాన్ని బాలకృష్ణ గుర్తు చేశారు. చిరంజీవిని అవమానించారని అనడం వరకూ వాస్తవమే అని చెప్పిన బాలకృష్ణ.. కూటమి ప్రభుత్వంలోనూ ఫిలిం డెవలప్మెంట్ కార్పొరేషన్ తనది 9వ పేరుగా ముద్రించిందన్నారు. ఇలా రాసింది ఎవరని, ఆరోజే దానిపై తాను అభ్యంతరం వ్యక్తం చేశానని బాలకృష్ణ ఆగ్రహించారు. అసెంబ్లీకి స్పష్టత ఇవ్వాలనే తాను ఈ అంశంపై స్పందించానన్న బాలకృష్ణ.. ఏదైనా తప్పు మాట్లాడితే క్షమించండంటూ సభను కోరారు.

# దసరా నవరాత్రులు డ్రెస్ కోడ్‌తో అసెంబ్లీకి ఎమ్మెల్యేలు





**అమరావతి, సెప్టెంబర్ 25:** దసరా నవరాత్రులు ప్రారంభమైనాయి. ఈ నవరాత్రుల్లో భాగంగా అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిస్తున్నారు. మరోవైపు ఏపీ అసెంబ్లీ వర్షాకాల సమావేశాలు ప్రారంభమైనాయి. ఈ నేపథ్యంలో నవరాత్రుల్లో రోజూ అమ్మవారికి ఏ రంగు దుస్తులతో అలంకరిస్తున్నారో.. అదే రంగు వస్త్రాలతో అసెంబ్లీకి వెళ్లాలని వారంతా నిర్ణయించారు. అందులో భాగంగా గురువారం అంటే నవరాత్రుల్లో నాలుగో రోజు అమ్మ వారు శ్రీకాత్యాయని అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తున్నారు.దీంతో మహిళా ఎమ్మెల్యేలంతా ఈ రోజు పసుపు రంగు దుస్తులు ధరించిన అసెంబ్లీకి హాజరయ్యారు. అయితే రాష్ట్రాన్ని చల్లగా చూడాలని ఆ దుర్గమ్మను తామంతా వేడుకున్నామని వారు తెలిపారు. మన సంస్కృతి, సంప్రదాయాలపై ప్రజలకు సందేశం ఇవ్వాలనే ఉద్దేశంతో తామంతా ఈ డ్రెస్ కోడ్‌ను పాటిస్తున్నామని వారు వివరించారు. ఇక దేశవ్యాప్తంగా దసరా ఉత్సవాలు ప్రారంభమైనాయి. సెప్టెంబర్ 23వ తేదీన ఈ నవరాత్రులు ప్రారంభమైనాయి. ఇవి అక్టోబర్ 2వ తేదీతో ముగియనున్నాయి.మరో వైపు అసెంబ్లీలో ఆవరణలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు ఎన్టీఆర్ సజీవ చరిత్ర పుస్తకాలను పార్టీ నేత టీడీ జనార్దన్ అందజేశారు. అనంతరం సభ ముఖ ద్వారం వద్ద వారంతా ఎన్టీఆర్ పుస్తకాలు పట్టుకుని గ్రూప్ ఫోటోలు దిగారు. ఈ సందర్భంగా జై ఎన్టీఆర్, జోహార్ ఎన్టీఆర్ అంటూ వారంతా బిగ్గరగా నినాదాలు చేశారు.

# విశాఖ టు సియోల్ పోరాటానికి సలాం.




**విశాఖ :**దక్షిణకొరియాలో విశాఖ ఎల్జీ పాలిమర్స్ బాధితులు ఆందోళన చేపట్టారు. సియోల్‌లోని హెడ్‌క్వార్టర్స్ ట్విన్ టవర్స్ ముందు నిరసన ప్రదర్శన నిర్వహించారు. గ్యాస్ లీక్ మృతుల కుటుంబాలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికీ అనారోగ్యంతో ఇబ్బందులు పడుతోన్న వందలమంది కార్మికులను ఆదుకోవాలని నినాదాలు చేశారు. ఘటన అనంతరం ఎల్జీ పాలిమర్స్ నుంచి ఎలాంటి సాయం అందలేదని బాధితులు పేర్కొన్నారు. ఎన్నిసార్లు విజ్ఞప్తిచేసినా ఎల్జీ పాలిమర్స్ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. బాధితులకు కోటి రూపాయల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.కాగా.. 2020 మే 7న విశాఖ ఎల్జీ పాలిమర్స్‌లో స్టైరిన్ గ్యాస్‌లీకై 15మంది ప్రాణాలు కోల్పోయారు. ఆ తర్వాత చికిత్స పొందుతూ ఇంకా చాలామంది చనిపోయారనేది ఎల్జీ పాలిమర్స్ గ్యాస్ విక్టిమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ పేర్కొంది. అయితే, ఆ 15మంది మృతుల కుటుంబాలకు కోటి రూపాయల చొప్పున పరిహారం ఇచ్చింది అప్పటి వైసీపీ ప్రభుత్వం అంతేకాదు, ఆస్పత్రిపాలైన వారికి కూడా సాయం అందించింది. ఆరోజు 6 వందల మందికి పైగా అస్వస్థతకు గురికాగా.. దాదాపు 20వేల మందిపై ఆ ప్రభావం పడింది. ఇప్పటికీ వందలాది మంది అనారోగ్యంతో బాధపడుతూ ట్రీట్‌మెంట్‌కి లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారు. ఈ ప్రమాదం జరిగి ఐదేళ్లు దాటిపోతున్నా.. ఇప్పటివరకూ కంపెనీ ఆదుకోలేదంటున్నా రు బాధితులు..ఐదేళ్లుగా కంపెనీని అడిగిఅడిగి అలసిపోయి.. దక్షిణకొరియాలోని హెడ్‌క్వార్టర్స్ ముందు నిరసనకు దిగామంటున్నారు బాధితులు.. సియోల్‌లోని హెడ్‌క్వార్టర్స్ ట్విన్ టవర్స్ ముందు ఆందోళన చేపట్టిన ఎల్జీ పాలిమర్స్ గ్యాస్ విక్టిమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్.. బాధితులకు న్యాయం చేయాలని ప్లకార్డులు ప్రదర్శించారు. విశాఖ ఎల్జీ పాలిమర్స్ బాధితులకు అండగా పలు అంతర్జాతీయ స్వచ్ఛంద సంస్థలు నిలిచాయి. విశాఖ నుంచి సియోల్ తీసుకెళ్లి.. హెడ్‌క్వార్టర్స్ ముందు నిరసన తెలిపేలా చేశారు.. అంతకుముందే మూడు ప్రధాన డిమాండ్లతో నాయకత్వానికి ఎల్జీ పాలిమర్స్ గ్యాస్ విక్టిమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వినతిపత్రం సమర్పించింది.

# రాజకీయాల్లో నలిగిపోతున్నా




**అమరావతి:** ఏపీ రాజకీయాల్లో జనసేన పార్టీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు ఆసక్తికరంగా మారాయి. పార్టీలో అంతర్గత రాజకీయాలు, వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడం, పవన్ సీఎం కావడం.. ఇలా పలు కీలక అంశాలపై సంచలన వ్యాఖ్యలు చేశారు తాడేపల్లి గూడెం జనసేన పార్టీ ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ . సీనియర్ జర్నలిస్ట్ జాఫర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ వ్యాఖ్యలు చేశారు. పవన్ కళ్యాణ్ ముఖ్యమంత్రి కావాలని తనకు ఉందని.. పవన్ కళ్యాణ్ ఏ నిర్ణయం తీసుకున్నా శిరోదార్యమన్నారు. పవన్ కళ్యాణ్ ఏం మాట్లాడతారో మైకు ముందుకు వచ్చేవరకు ఎవరికి తెలియదని.. ఆయన ఏం చెప్పాలనుకున్నా ఓపెన్‌గా చెబుతారన్నారు.రేపు తనకు పదవి లేకపోయినా పవన్ కళ్యాణ్ వెంట ఉంటానన్నారు బొలిశెట్టి శ్రీనివాస్ . తనకు పదవి అక్కర్లేదని.. ఐదేళ్ల తర్వాత తనకు అసలుఎలాంటి పదవి అవసరం లేదు (వచ్చే ఎన్నికల్లో పోటీ చేయను) అన్నారు. తన తర్వాత సమాజానికి సేవ చేసేవాళ్లను ప్రజలు కచ్చితంగా ఎన్నుకుంటారన్నారు. తాను రాజకీయాల్లో నలిగిపోతున్నానని.. తన వ్యాపారం పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత తనకు ఫ్రీడమ్ లేకుండా పోయిందన అందుకే తాను ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పుకొచ్చారు. జనసేన పార్టీలో కాపులు ఉంటే తప్పేంటని.. రాజకీయ పార్టీలన్న తర్వాత అన్ని కులాల వాళ్లు ఉంటారన్నారు.చిన్న, చిన్న విషయాలు చెప్పొద్దని పవన్ తమతో అంటారని వివరించారు. పవన్ కళ్యాణ్ ఏది ఉన్నా ముక్కుసూటిగా మాట్లాడతారని.. తాను కొన్ని సందర్భాల్లో ఉన్న వాస్తవాలు చెబుతానన్నారు. కూటమిని ఇబ్బంది పెట్టకూడదనే ఉద్దేశంతో కొన్ని అంశాలను ప్రస్తావించకపోవడమే మంచిదన్నారు.

# గంజాపై పటిష్ట చర్యలు తగ్గేదేలే అన్న హోంమంత్రి



**అమరావతి, సెప్టెంబర్ 25:** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శాంతిభద్రతలపై స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ.. గతంలో పోలీసులను అతిగా ఉపయోగించడం జరిగిందని.. దానికి నిదర్శనమే 151 నుంచి 11 సీట్లకు జగన్ మోహన్ రెడ్డి పడిపోయారని అన్నారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్‌తోపాటు పలువురుపై పోలీసులను ప్రయోగించారని గుర్తుచేశారు. చాలా మందికి తాము ఎందుకు జైలుకు వెళుతున్నామో కూడా తెలియని పరిస్థితి అప్పట్లో ఉండేదన్నారు. శాంతిభద్రతలను కాపాడడానికి ఎంతో ప్రయత్నించామని... ఈ ఏడాది రాష్ట్రంలో 16 శాతం నేరాలు తగ్గాయని వెల్లడించారు. బలహీన వర్గాలు, మహిళలపై నేరాల సంఖ్య రాష్ట్రంలో తగ్గిందని సభకు తెలియజేశారు.గతంలో విపరీతంగా గంజాయి పెరిగిపోయిందని.. అప్పట్లో గంజాయి ఎక్కడ దొరికినా దాని మూలాలు ఏపీలోనే ఉండేవని.. చివరకు స్కూళు బ్యాగుల్లోకీ గంజాయి చేరిపోయిందన్నారు. గత ఐదేళ్ల ప్రభుత్వంలో నిఘా విఫలం అయ్యిందని చెప్పడానికి కారణం గంజాయి విపరీతంగా పెరిగిపోవడమే అని వెల్లడించారు. లిక్కర్ రేటు పెరిగిపోవడంతో గంజాయిని చాలా మంది మత్తు కోసం ఆశ్రయించారని హోంమంత్రి తెలిపారు. సెబ్‌ను రద్దు చేసి ఈగల్ అనే వ్యవస్థను ఏర్పాటు చేసి ఐపీఎస్ అధికారితో పర్యవేక్షణ చేస్తున్నామని చెప్పారు. ఈరోజు గాంజా కల్టివేషన్ రాష్ట్రంలో జీరోకి చేరిందని పేర్కొన్నారు.జనవరి 1 నుంచి ఈరోజు వరకు 32 వేల కేజీల గాంజాను సీజ్ చేశామని సభలో వెల్లడించారు. మెడికల్ షాపులలో డ్రగ్స్‌కు సంబంధించినవి దొరుకుతున్నాయని సభ్యులు తమ దృష్టికి తెచ్చారని.. దీనికి వ్యతిరేకంగా ఆపరేషన్ గరుడా, ఆపరేషన్ సేఫ్ క్యాంపస్ అని నడిపామని తెలిపారు. 40 వేల బడ్డీలపై రైడ్ చేశామని... ఆపరేషన్ చైతన్య, సంకల్పలను పాఠశాలల్లో నిర్వహిస్తున్నామన్నారు. గత ఐదేళ్లు మహిళల క్యారెక్టర్‌ను దిగజార్చి మాట్లాడారని మండిపడ్డారు. ఉమెన్, చైల్డ్ సేఫ్టీకి ఒక మహిళా ఐపీఎస్‌ను పెట్టి శక్తి యాప్‌ను ఏర్పాటు చేశామని అన్నారు. ఒక అమ్మాయి.. ఇబ్బందుల వల్ల రైలు పట్టాలవైపు వెళుతుంటే అది చూసిన వారు శక్తి బృందానికి సమాచారం ఇచ్చారని.. ఆ బృందం వెళ్లి ఆ అమ్మాయిని రక్షిస్తే ఆమె ఇప్పుడు డీఎస్సీ రాసి ఉద్యోగం సాధించారని హోంమంత్రి అనిత తెలియజే శారుజగన్ ఓ ఆర్గనైజ్డ్ క్రిమినల్..ఫోరెన్సిక్ కేసులు 25వేలు పెండింగ్‌లో ఉంటే కూటమి వచ్చాక వాటిని 1600కి తగ్గించగలిగామని తెలిపారు. ఇప్పుడు కన్విక్షన్ రేటు కూడా పెరిగిందన్నారు. సోషల్ మీడియా ఎంత మంచికి ఉపయోగించినా ఇప్పుడు చెడుకూ ఉపయోగిస్తున్నారని అన్నారు. జగన్ ఓ ఆర్గనైజ్డ్ క్రిమినల్ అని సాక్షాత్తూ చంద్రబాబు చెప్పారన్నారు. సోషల్ మీడియాలో కావాలని ఫేక్ పేర్లతో కులాలు మార్చుకొని మరీ పోస్టులు పెడుతున్నారని మండిపడ్డారు. రాజకీయాల్లోకి వచ్చిన పాపానికి మన పిల్లలు కూడా మాట పడాల్సి వస్తోందని ఫైర్ అయ్యారు. డిప్యూటీ సీఎం పిల్లల గురించి కూడా ఇష్టానుసారంగా పోస్టులు పెట్టారని ఆగ్రహించారు.నా దృష్టికి తీసుకురండి: హోంమంత్రిజర్నలిస్టులు, అమరావతి మహిళలపైనా అనేక కేసులు అప్పట్లో పెట్టారని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి భార్య, ఓ ముఖ్యమంత్రి కుమార్తెను అన్న మాటలే ప్రజల్లో మార్పునకు కారణమని చెప్పవచ్చున్నారు. సభ్యులకు చిన్నచిన్న సమస్యలు ఉన్నాయని తనకు అర్థం అవుతోందని.. వాటిని తన దృష్టికి తీసుకువస్తే సరిచేస్తామని హోంమంత్రి పేర్కొన్నారు.

# వైసీపీ అరాచకాలపై సీఎం చంద్రబాబు సంచలన ఆరోపణలు



**అమరావతి, సెప్టెంబర్ 25:** ఆంధ్రప్రదేశ్ శాసనసభలో శాంతి భద్రతల అంశంపై స్వల్ప కాలిక చర్చలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు. శాంతిభద్రతలు– సామాజిక మాధ్యమాల అంశంపై సీఎం ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజాస్వామ్యం గురించి పోరాడిన వారందరిపైనా కేసులు పెట్టారని తెలిపారు. స్పీకర్ అయ్యన్న పాత్రుడుపైనా అత్యాచారయత్నం కేసులు పెట్టారన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ గత పాలకులు పెట్టిన అక్రమకేసుల బాధితులే అని చంద్రబాబు చెప్పుకొచ్చారు. తనపై 17 కేసులు పెట్టి వేధించారని.. ఇది అరాచకానికి పరాకాష్ట అంటూ ఫైర్ అయ్యారు.ఎన్నో వేధింపులు.యువగళం పాదయాత్ర ద్వారా మంత్రి లోకేష్ ప్రజలను కలిస్తే కేసులు పెట్టారని.. 'అంగళ్లులో గత పాలకులు నాపై దాడి చేసి తిరిగి నాపైనే కేసులు పెట్టారు' అని గుర్తుచేశారు. ప్రజలతో మాట్లాడేందుకు సమావేశం ఏర్పాటు చేసుకుంటే కరెంటు తొలగించి వేధించారని మండిపడ్డారు. ఇప్పుడు మంత్రులుగా ఉన్న అచ్చెన్నాయుడు, కొల్లు రవీంద్ర, బీసీ జనార్దన్ రెడ్డి, సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర, జేసీ ప్రభాకర్ రెడ్డి, పులివర్తి నాని, నిమ్మల రామానాయుడు, దేవినేని ఉమ, బీటెక్ రవి, కూన రవి ఇలా నేతలందరిపై కేసులు పెట్టారని తెలిపారు సీఎం.అందరిపైనా కేసులే.గత ప్రభుత్వ హయాంలో అందరిపైనా కేసులు, వేధింపులే అని అన్నారు. రఘురామకృష్ణంరాజును అరెస్టు చేసినప్పుడు తమకు నిద్ర లేకుండా పోయిందని అప్పటి దారుణాలను సీఎం వివరించారు. అమరావతి రైతులు రాజధాని కోసం పోరాడుతుంటే.. స్నానాలు చేసే బాత్ రూమ్‌లపై డ్రోన్లు ఎగరేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల పాదయాత్రలోనూ అడుగడుగునా అడ్డంకులు కల్పించారన్నారు. వీళ్ల అరాచకాలు భరించలేక పారిశ్రామిక వేత్తలు కూడా రాష్ట్రం నుంచి పారిపోయారని తెలిపారు. అప్పటి గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్ తన పరిశ్రమను పొరుగు రాష్ట్రానికి తీసుకెళ్లిపోయా రని. రాజకీయాల నుంచి కూడా తప్పుకున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.వారినే భయపెట్టేశాత్యంత గౌరవప్రదమైనదన్నారు. చివరకు ట్రంప్, కిమ్‌కు చర్చలు సింగపూర్‌లో పెట్టారని తెలిపారు. సింగపూర్‌లో నైట్ క్లీనింగ్ చూసి హైదరాబాద్‌లో ప్రవేశపెట్టినట్లు గుర్తుచేశారు. 2014 ఎన్నికల్లో రాజధానిని కడతామని చెప్పామని.. సింగపూర్‌కు సమానంగా కడతామని తెలిపారు. అక్కడిం మాస్టర్ అలాంటి వాళ్లను వీళ్లు బయపెట్టారంటూ వైసీపీపై సీఎం చంద్రబాబు నాయుడు విరుచుకుపడ్డారు.

# శాంతిభద్రతలపై చర్చ అయ్యన్న కీలక కామెంట్స్



**అమరావతి, సెప్టెంబర్ 25:** రాష్ట్రంలో శాంతిభద్రతలపై అసెంబ్లీలో స్వల్పకాలిక చర్చ జరిగింది. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు కీలక వ్యాఖ్యలు చేశారు. 'సభాపతిగా నేను ఈ కుర్చీలో కుర్చున్నా నాకు కూడా కొంత ఆవేదన కలుగుతోంది. ప్రెస్ మీట్, సోషల్ మీడియాలో రోజు చూస్తున్నాం వారు మాట్లాడే తీరు. మళ్లీ మేమే వస్తాం మీ అంతుచూస్తాం, పీకలు కోస్తాం. రప్పా రప్పా అంటూ సినిమా డైలాగులు. ఎన్టీఆర్ పార్టీలోనే మేము కూడా ఓడిపోలేదా. ఓడిపోతే రప్పా రప్పా నా.... ఇందిరా గాంధీ వంటి మహనాయకురాలు ఓడిపోలేదా. మీలా మాట్లాడలేను ఆవేశం వస్తుంది.. అయితే కంట్రోల్ చేసుకోవాల్సి వస్తుంది' అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రజాస్వామ్యంలో గెలుపు ఓటములు వస్తాయని.. అయితే ప్రతిపక్షంగా ప్రభుత్వ కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లడంలో లోటుపాట్లు ఉంటే అసెంబ్లీకి వచ్చి చెప్పాలని సూచించారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీకి వచ్చి మాట్లాడాలని... ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి ఇక్కడ ఉంటారని తెలిపారు. సభకు రారు, ఎమ్మెల్యేలను రానివ్వరు... క్వశ్చన్‌లు మాత్రం పంపుతున్నారని.. ప్రజలు దీన్ని ఖండిచాల్సిన అవసరం ఉందన్నారు. 'రాజకీయ కారణాలతో కొంతమంది సభ్యులు వెళ్లిపోతే.. ఆయన తనకు నెంబర్ లేదని సభకు వచ్చి ప్రతిపక్షనేతగా రాజీనామా ఇచ్చేశారు. ఇప్పుడు నెంబర్ లేకుండా నాకెందుకు ఇవ్వరు అంటున్నారు. చివరకు నాపై హైకోర్టుకు వెళ్లారు.. ఇప్పుడు సుప్రీంకోర్టుకు వెళ్లారు. నేను ఎక్కువ మాట్లా డలేను.. అయినా మాట్లాడాలి అనిపించింది. పిల్లల భవిష్యత్తు.. రాష్ట్ర భవిష్యత్త కోసం అందరూ పనిచేయాలి' అని స్పీకర్ అయ్య న్నపాత్రుడు పిలుపునిచ్చారు.కాగా.. శాసనసభలో రాష్ట్రంలో శాంతి భద్రతలు అంశంపై చర్చను గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస్ రావు ప్రారంభించారు. గత ప్రభుత్వ హయాంలో రాజారెడ్డి రాజ్యాంగాన్ని అమలు చేశారని విమర్శించారు. సామాన్య ప్రజల ప్రాథమిక హక్కులను హరించారని మండిపడ్డారు. పల్నాడులో రాజకీయ కక్షతో హత్యలు చేశారని గుర్తుచేశారు. చంద్రయ్యను పట్టపగలు నడి రోడ్డు పై హత మార్చారని తెలిపారు. అందుకనే వైసీపీ ప్రభుత్వాన్ని ప్రజలు మట్టి కరిపించారంటూ యరపతినేని వ్యాఖ్యలు చేశారు.

# మంత్రి సమాధానంతో అసంతృప్తి మండలి నుంచి బొత్స వాకౌట్



**అమరావతి, సెప్టెంబర్ 25:** ఏపీ శాసనమండలిలో ప్రశ్నోత్తరాలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో ఉద్యోగుల సమస్యలపై మంత్రి పయ్యావుల కేశవ్ ఇచ్చిన సమాధానంపై విపక్ష నేత బొత్స సత్యనారాయణ అసంతృప్తి వ్యక్తం చేశారు. కూటమి మోసపూరితమైన మాటలు నమ్మి ప్రజలు కూటమి ప్రభుత్వానికి ఓటు వేశారంటూ వ్యాఖ్యలు చేశారు. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఉద్యోగులను , ప్రజలను కూటమి ప్రభుత్వం విస్మరించిందన్నారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. ఉద్యోగుల ఆవేదనకు మద్దతు తెలుపుతూ సభ నుంచి వాకౌట్ చేస్తున్నామంటూ బొత్స సత్యనారాయణ సభ నుంచి వెళ్లిపోయారు.అంతకుముందు మంత్రి పయ్యావుల ఉద్యోగుల సమస్యలపై మాట్లాడుతూ గత ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ప్రభుత్వ ఉద్యోగుల పట్ల గత సర్కార్ దుర్మర్గంగా వ్యవహరించిందన్నారు. ఉద్యోగుల జీపీఎఫ్‌ను వివిధ అవసరాలకు వాడుకుని... ఇప్పుడు ఉద్యోగుల విషయంలో మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వం ఉద్యోగులకు రివర్స్ పీఆర్సీ ఇచ్చిందన్నారు.ఐఆర్ కంటే తక్కువగా 23 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి అన్యాయం చేశారని.. కరోనా పేరు చెబుతూ ఉద్యోగుల ఫిట్‌మెంట్‌ను వైసీపీ సర్కార్ తగ్గించిందని విమర్శించారు. ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందని స్పష్టం చేశారు. ఉద్యోగులకు గత ప్రభుత్వం పెట్టిన బకాయిల చెల్లింపునకు దశలవారీగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉద్యో గుల సమస్యల పరిష్కారం విషయంలో కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. ఉద్యోగుల వేతనాల పెంపు కోసం పీఆర్సీ కమిషన్ నియామకంపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని చెప్పారు. సరైన సమయంలో సీఎం చంద్రబాబు పీఆర్సీ నియామకంపై చర్యలు తీసుకుంటారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

# ఉద్యోగులపై జగన్ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరించింది



**అమరావతి , సెప్టెంబరు 25 :** పీఆర్సీ పునర్నిర్మాణం బకాయిల చెల్లింపు అంశాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలిలో (గురువారం) ప్రశ్నోత్తరాలు జరిగాయి. ఎమ్మెల్సీల ప్రశ్నలకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ సమాధానం ఇచ్చారు. ఏపీ ప్రభుత్వ ఉద్యోగుల పట్ల వైసీపీ ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహారించిందని ఆరోపించారు. ఉద్యోగులు దాచుకున్న జీపీఎఫ్ సొమ్మును సైతం జగన్ ప్రభుత్వం ఇతర అవసరాలకు వాడేసిందని విమర్శించారు. ఇప్పుడు వైసీపీ నేతలు ఉద్యోగుల విషయంలో దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఉద్యోగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను సైతం అమలు చేయకుండా జగన్ ప్రభుత్వం మోసం చేసిందని ఆక్షేపించారు. ఎన్నికల వాగ్దానాలను గుర్తుపెట్టుకుని అమలు చేసి ఉంటే వైసీపీకి సింగిల్ డిజిట్ వచ్చేది కాదని చెప్పుకొచ్చారు మంత్రి పయ్యావుల కేశవ్.గత జగన్ ప్రభుత్వం 94 కేంద్ర ప్రభుత్వ పథకాల సొమ్మునూ ఇతర అవసరాలకు వాడేసిందని గుర్తుచేశారు. ఉద్యోగుల సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుందని ఉద్ఘాటించారు.కరోనా పేరు చెప్పి గత జగన్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన దానికంటే ఎక్కువ నిధులు తీసుకుందని వివరించారు మంత్రి పయ్యావుల కేశవ్.రెండేళ్లుగా రావాల్సిన రెవెన్యూ లోటు మొత్తాన్ని కరోనా పేరు చెప్పి ముందే ఎందుకు తీసుకున్నారని ప్రశ్నించారు. రూ.40 వేల కోట్ల అదనంగా వైసీపీ ప్రభుత్వంలో ఇచ్చిందని గుర్తుచేశారు. ఉద్యోగుల పట్ల కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి తీసుకుంటున్నామని వివరించారు. 2024 నుంచి 2025 మధ్యలో ఉద్యోగులకు సంబంధించి రూ. 11,496 కోట్ల బకాయిలను ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. 2025నుంచి 2026లో ఉద్యోగులకు సంబంధించిన బకాయిలు రూ.3,549 కోట్లను ప్రభుత్వం చెల్లించిందని వెల్లడించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం విషయంలో కూటమి ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలిపారు. ఉద్యోగుల వేతనాల పెంపు కోసం పీఆర్సీ కమిషన్ నియామకంపై తమ ప్రభుత్వం సానుకూలంగా ఉందని వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపీఆర్సీ నియామకంపై సరైన సమయంలోనిర్ణయం తీసుకుంటారని మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు.

శుక్రవారం, సెప్టెంబర్ 26, 2025

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# నా బొందిలో ప్రాణమున్నంతవరకూ రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడతా



చెన్నై: తన బొందిలో ప్రాణమున్నంతవరకూ రాష్ట్రాభివృద్ధి కోసం పాటుపడుతూనే ఉంటానని ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి, తన తండ్రి దివంగత నేత కరుణానిధిని ఆదర్శంగా తీసుకుని శ్రమించడమే కాకుండా, అందరికీ అన్ని సదుపాయాలు కల్పించడమే ధ్యేయంగా నిర్విరామంగా కృషి చేస్తానన్నారు. గురువారం ఉదయం తన నియోజకవర్గం కొళత్తూరులో ప్రభుత్వం తరపున ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారపెరంబూరు పేపర్‌మిల్స్ రోడ్డులో రూ.8.20 కోట్లతో మురసొలి మారన్ ఉద్యానవనం పునర్నిర్మాణ పనులకు, కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.13.95 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కొళత్తూరు నియోజకవర్గంలో కార్పొరేషన్ ఆధ్వర్యంలో రూ.8.65 కోట్లతో నిర్మించిన రెండు పాఠశాల భవనాలు, పునర్నించిన ఫుట్‌బాల్ మైదానాన్ని ఆయన ప్రారంభించారు. ఆ తర్వాత జవహర్‌నగర్‌లోని ఎమ్మెల్యే కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో వివిధ సంక్షేమ పథకాల కింద లబ్ధిదారులకు సహాయాలు అందజేశారు. చివరగా పెరియార్ నగర్ క్రీడామైదానంలో అనితా అచీవర్స్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్న 126 మంది విద్యార్థినీ విద్యార్థులకు ల్యాప్‌టాపలు, సర్టిఫికెట్లు, నిరుపేద మహిళలకు కుట్టు మిషన్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తన సొంత నియోజకవర్గం కొళత్తూరులో అడుగుపెట్టగానే తనలో సంతోషం ఏర్పడుతుందని, ఈ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఆనందిస్తున్నానని చెప్పారు. రెండు గంటలపాటు నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొని అనితా అచీవర్స్ అకాడమీలో విద్యార్థులందరినీ చూడగానే తనలో మరింత చురుకదనం ఆవహిస్తోందని చెప్పారు. ఈ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్నవారంతా తమ పాఠ్యాంశాలకు సంబంధించిన విషయాలలో మరింతగా ప్రతిభాపాటవాలను పెంపొందించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత పోటీ యుగంలో అంతర్జాలంలో లభించన సమాచారం అంటూ ఏదీ లేదని, అన్వేషిస్తే అన్ని వివరాలు అర్థమవుతాయన్నారు. ఆన్‌లైన్ కోర్సులపై కూడా యువత దృష్టిసారించాలన్నారు. కార్యక్రమంలో మంత్రి పీకే శేఖర్‌బాబు, మేయర్ ప్రియ, ఎంపీ డాక్టర్ కళానిధి వీరాసామి, రాజ్యసభ సభ్యుడు గిరిరాజన్, ఎమ్మెల్యేలు తాయగం కవి, జోసెఫ సామువేల్, డిప్యూటీ మేయర్ మహేషకుమార్, డీఎంకే స్థానిక నాయకులు నాగరాజన్, ఐసీఎఫ్ మురళి పాల్గొన్నారు

# మాజీసీఎం సంచలన కామెంట్స్ మా పార్టీ ఎవరికీ తలవంచదు



చెన్నై: అన్నాడీఎంకే ఎవరికీ తలవంచదని, మిత్రపక్షాలను బానిసలుగా చూడటం డీఎంకే నైజమని మాజీ ముఖ్యమంత్రి, అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి (ఈపీఎస్) వ్యాఖ్యానించారు. 'మక్కలై కాప్పోం-తమిళగతై మీడ్పోం' అనే నినాదంతో నియోజకవర్గాల వారీగా ఈపీఎస్ చేస్తున్న ప్రచారయాత్ర బుధవారం నీలగిరి జిల్లాలోని గూడలూరు నియోజకవర్గానికి చేరుకుంది. దేశంలోనే ఉన్నత విద్యలో తమిళనాడును అగ్రస్థానంలో నిలిపిన ఘనత అన్నాడీఎంకే ప్రభుత్వానిదేనని, అందుకే ఆ రంగానికి అధిక నిధులు కేటాయించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా కేంద్రప్రభుత్వం తో సన్నిహితంగా మెలిగి రాష్ట్రానికి రావాల్సిన నిధులను, పథకాలను ఏ మాత్రం జాప్యం లేకుండా పొందడంతో పాటు కేంద్రాన్ని మెప్పించి ప్రభుత్వ వైద్యకళాశాలలను కూడా తీసుకొచ్చింది అన్నాడీఎంకే ప్రభుత్వమేనని, అయితే ఈ డీఎంకే హయాంలో ఇలాంటి ఏ పథకాన్నికూడా తీసుకురాలేపోయారని విమర్శించారు. దేశంలో అధికంగా అప్పులు చేయడంలో తమిళనాడు అదర్శవంతంగా ఉం దని, అవినీతి, కమీషన్, కరప్షన్‌లో కూడా డీఎంకేకు సాటి ఎవరూలేరని ఈపీఎస్ ధ్వజమెత్తారు. 1999లో లోక్‌సభకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ కూటమిలో డీఎంకే వాజ్‌పేయి నేతృత్వంలోని ప్రభుత్వంలో డీఎంకే తరుపున మురసొలిమారన్ కేంద్రమంత్రిగా పనిచేశారని, అప్పుడు బీజేపీని మంచిపార్టీగా డీఎంకే అభివర్ణించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం అన్నాడీఎంకేతో పొత్తు కుదుర్చుకున్న బీజేపీని మతవాద పార్టీగా డీఎంకే విమర్శించడం సరికాదన్నారు. ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న సమయంలో దేశంలో ఎమర్జెన్సీ చట్టం అమలుకు వచ్చిందని, అప్పుడు డీఎంకే నేతలతో పాటు స్టాలిన్‌ను కూడా జైలుకెళ్లారని, అయితే తమను జైలుపాలు చేసిన కాంగ్రెస్ తో ఎందుకు పొత్తు కుదుర్చుకున్నారో ఆ భగవంతునికే ఎరుకన్నారు. డీఎంకే ప్రధాన కార్యాలయం అన్నా అరివాలయంలో సీబీఐ తనిఖీలతర్వాతే కాంగ్రెస్ తో డీఎంకే పొత్తు కుదుర్చుకుందని, ఈ వాస్తవాన్ని పక్కనబెట్టి అన్నాడీఎంకే బీజేపీకి బానిసైందని విమర్శించడం న్యాయంకాదన్నారు. నీలగిరి జిల్లాలో సొంతిల్లు నిర్మించుకోవాలనుకున్నవారి నుంచి వెయ్యి చదరపు అడుగుల ఇంటిప్లాను గుర్తింపుకు ఈ ప్రభుత్వం రూ.74వేలు వసూలు చేస్తోందని, అలాగే అన్ని రంగాల్లో పన్నులు పెంచిందని, అధికంగా అప్పులు పొంది ఓటేసి గెలిపించిన ప్రజలపై ఆర్థికభారం మోపిన డీఎంకే ప్రభుత్వాన్ని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలని ప్రజానీకాన్ని ఈపీఎస్ విజ్ఞప్తి చేశారు.

# బేబీ అంటూ మెసేజీలు ఆ తరువాత బెదిరింపులు



ఢిల్లీ: ఢిల్లీలోని ప్రముఖ ఆశ్రమానికి చెందిన స్వామి చైతన్యానంద సరస్వతిపై లైంగికారోపణల కేసులో పోలీసులు విస్తృత దర్యాప్తు చేస్తున్నారు. వసంత్ కుంజ్ ప్రాంతంలోని శ్రీ శారద ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మేనేజ్‌మెంట్ కళాశాల విద్యార్థినులను ఆయన వేధించినట్టు ఆరోపణలు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే% కాలేజీలో చదువుకుంటున్న తమను స్వామి చైతన్యానంద సరస్వతి వేధించినట్టు పలువురు విద్యార్థినులు ఫిర్యాదు చేశారు. తమపై బెదిరింపులకు దిగేవారని కూడా కొందరు ఆరోపించారు. ఆగస్టులో దాఖలైన ఈ ఎఫ్ఐఆర్‌లో బాధితులు.. తమకు బాబా పంపిన కొన్ని వాట్సాప్ సందేశాలను కూడా పేర్కొన్నారు. బేబీ.. ఐ లవ్ వ్యూ అంటూ మెసేజీలు వచ్చాయని ఆరోపించారు. తమ రూపురేఖలు ఆహార్యంపై కామెంట్స్ చేసేవాడని అన్నారు. ఈ షాకింగ్ విషయాలు విచారణలో బయటపడ్డాయని అధికారులు ధ్రువీకరించారు గతేడాది అక్టోబర్‌లో తొలిసారిగా బాబాపై ఆరోపణలు మొదలయ్యాయి. గత డిసెంబర్‌లో ఓ విద్యార్థినికి ఎముక విరిగితే, ఇందుకు సంబంధించిన ఎక్స్ రే రిపోర్టు కావాలని బాబా బలవంతం చేశాడు. ఆ తరువాత అసభ్యకర మెసేజీలు కూడా పెట్టాడు. ఆ తరువాత ఈ ఏడాది మార్చ్‌లో కొత్త కారుకు పూజ పేరిట తనను పిలిపించాడని, ఆ రాత్రి తనను ఒంటరిగా కలవాలని మెసేజ్ పెట్టాడని ఆ యువతి ఆరోపించింది తాను చెప్పినట్టు చేయకపోతే మార్కులు తగ్గిస్తామని కూడా బాబా బెదిరింపులకు దిగాడని విద్యార్థినులు ఆరోపించారు. హోలీ సందర్భంగా మొదట తనపైనే రంగులు జల్లాలని తమను వేధించాడని అన్నారు. ఇటీవల జూన్‌లో రిషికేశ్ పర్యటన సందర్భంగా ఎప్పుడపడితే అప్పుడు తమను పిలిపించుకుని వేధించేవారని అన్నారు. ఇందుకు అంగీకరించని వారి మార్కులు తగ్గించారని, రాయకుండా అడ్డుకున్నారని ఆరోపించారు. ఇక కాలేజీకి చెందిన శ్వేత, భావన, కాజల్ అనే సిబ్బందిపై కూడా ఓ విద్యార్థిని ఆరోపించింది. పాత మెసేజీలు డిలీట్ చేయాలని వారు తనను బలవంతం చేశారని , క్షమాపణలు చెబుతూ ఈమెయిల్ రాయాలని బలవంతం చేసినట్టు పేర్కొంది. బాబాపై మొత్తం 32 విద్యార్థినులు వాంగ్మూలాలు ఇవ్వగా వారిలో 17 మంది లైంగిక ఆరోపణలు చేశారు.

# హాస్టల్ బిల్డింగ్ పైనుంచి దూకి విద్యార్థిని ఆత్మహత్య ప్రిన్సిపాల్ వేధిస్తున్నట్లు ఆరోపణలు



పాట్నా: ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థిని హాస్టల్ బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడింది. ప్రిన్సిపాల్ వేధిస్తున్నట్లు విద్యార్థులు ఆరోపించారు. కాలేజీ క్యాంపస్‌లో ఆందోళనకు దిగారు. పోలీస్ వాహనాలకు నిప్పుపెట్టారు. బీహార్ రాజధాని పాట్నా సమీపంలోని చాంది ఇంజినీరింగ్ కాలేజీలో ఈ సంఘటన జరిగింది. ముంగేర్ జిల్లాలోని బరియార్‌పూర్ బ్లాక్‌కు చెందిన 20 ఏళ్ల సోనమ్ కుమారి సివిల్ ఇంజనీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్నది. బుధవారం రాత్రి హాస్టల్ బిల్డింగ్ మూడో అంతస్తు నుంచి కిందకు దూకి ఆత్మహత్యకు పాల్పడింది.కాగా, ఈ సమాచారం తెలుసుకున్న విద్యార్థులు అర్ధరాత్రి వేళ క్యాంపస్‌లో నిరసన చేపట్టారు. కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ గోపాల్ నందన్, స్టూడెంట్లను వేధించడంతోపాటు బెదిరిస్తున్నట్లు ఆరోపించారు. సోనమ్ కుమారి రక్తం మడుగుల్లో అరగంట పడి ఉన్నప్పటికీ కాలేజీ వాహనంలో ఆమెను హాస్పిటల్‌కు తరలించేందుకు ప్రిన్సిపాల్ నిరాకరించినట్లు విమర్శించారు. ఆ తర్వాత స్థానిక ఆసుపత్రికి తరలించగా అప్పటికే ఆమె మరణించినట్లు డాక్టర్లు ధృవీకరించారు. ఇది చూసి మృతురాలి స్నేహితురాలు శిఖా కుమారి మానసికంగా కుంగిపోయింది. దీంతో చికిత్స కోసం పాట్నా మెడికల్ కాలేజీ హాస్పిటల్‌కు ఆమెను తరలించారమరోవైపు అర్ధరాత్రి వేళ స్టూడెంట్స్ నిరసన ఉద్రిక్తతకు దారి తీసింది. డీఎస్పీ వాహనంతోపాటు ఒక స్కూటర్‌కు నిప్పుపెట్టారు. ప్రిన్సిపాల్‌ను వెంటనే అక్కడకు రప్పించాలని డిమాండ్ చేశారు. స్టూడెంట్స్ అశాంతి పెరగడంతో ఏఎస్పీ, ముగ్గురు డీఎస్పీలతోపాటు 20 పోలీస్ స్టేషన్ల నుంచి పోలీస్ దళాలను ఆ కాలేజీ క్యాంపస్‌లో మోహరించారు. చివరకు గురువారం తెల్లవారుజామున పరిస్థితి అదుపులోకి వచ్చింది.కాగా, విద్యార్థిని సోనమ్ కుమారి మరణంపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు ఆదేశించినట్లు ఎస్పీ తెలిపారు. పోస్ట్‌మార్టం రిపోర్ట్ వచ్చిన తర్వాత ఆమె తల్లిదం డ్రులతో పాటు విద్యార్థుల స్టేట్‌మెంట్లు రికార్డ్ చేస్తామని చెప్పా రు. తర్వాత చట్టపరంగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.

# త్వరలోనే ప్రధాని మోదీతో డొనాల్డ్ ట్రంప్ భేటీ



అమెరికా: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ త్వరలో భేటీ కానున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ సీనియర్ అధికారి గురువారం తెలిపారు. మోదీ, ట్రంప్ భేటీపై చర్చలు జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ద్వైపాక్షిక సంబంధంలో కాస్త గ్యాప్ ఉందని అంగీకరించినప్పటికీ, భారత్, అమెరికా మధ్య సంబంధాలు సానుకూల పథంలో ఉన్నాయని అధికారి వెల్లడించారు. ప్రధాని మోదీ, ట్రంప్ మధ్య వ్యక్తిగత సంబంధాన్ని చాలా సానుకూలంగా ఉన్నాయని ఆయన అభివర్ణించారుప్రధాని మోదీ, ట్రంప్ కలవడం మీరు చూస్తారని నేను కచ్చితంగా అనుకుంటున్నాను. వారి మధ్య చాలా సానుకూల సంబంధం ఉంది అని అధికారి అన్నాట్లు %వాచీ×% తెలిపింది. ట్రంప్ కొన్ని అంశాలపై బహిరంగంగా నిరాశ వ్యక్తం చేస్తున్న సమయంలో ఈ వ్యాఖ్యలు వచ్చాయి, అయితే విస్తృత భాగస్వామ్యం బలంగా, వ్యూహాత్మకంగా ఉందని అమెరికా ప్రభుత్వం, భారత్‌కు భరోసా ఇవ్వడానికి ప్రయత్నించింది. ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ హై-లెవల్ వీక్ సందర్భంగా సెప్టెంబర్ 22, 2025న న్యూయార్క్‌లో విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోతో జరిగిన సమావేశం గురించి మాట్లాడుతూ.. రష్యన్ చమురు సమస్య చర్చించినట్లు అధికారి ధృవీకరించారు. "మా ప్రతి ఒప్పందంలోనూ చర్చించినట్లే రష్యన్ చమురు సమస్య పూర్తిగా చర్చించాం" అని అధికారి అన్నారు. "మా యూరోపియన్ భాగస్వాములతో ఆయనకు స్పష్టత ఉంది. భారతదేశంతో ఆయనకు స్పష్టత ఉంది." ఇటీవలి చర్చల నుండి నిర్దిష్ట నిబద్ధతలు ఏవీ వెల్లడి కానప్పటికీ, పరిపాలన దౌత్యపరమైన మార్పిడులలో ఈ విషయాన్ని లేవనెత్తుతూనే ఉంది.ప్రధాని మోదీ మంచి మిత్రుడు..!

# అభ్యర్థుల ఎంపికపై వారిద్దరిదే తుది నిర్ణయం.



పుదుచ్చేరి: తమిళనాడు, పుదుచ్చేరిరాష్ట్రాల్లో వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను ముఖ్యమంత్రి స్టాలిన్, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఎంపిక చేస్తారని డీఎంకే ప్రిసీడియం కార్యదర్శి ఆర్ఎస్ భారతిపేర్కొన్నారు. పుదుచ్చేరి కదిర్‌గామం నియోజకవర్గంలో డీఎంకే ఆధ్వర్యంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి కరుణానిధి విగ్రహం, గ్రంథాలయం, పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో పుదుచ్చేరి డీఎంకే నాయకులు, ఎమ్మెల్యే శివ, తంగవేలు, వడివేల్, తమిళవానన్‌తో కలిసి ఆర్ఎస్ భారతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనమీడియాతో మాట్లాడుతూ, తమిళనాడులో ఏర్పాటు చేసిన కూటమి పుదుచ్చేరికి కూడా వర్తిస్తుందన్నారు. 'ఏకతాటిపై తమిళనాడు' పేరుతో డీఎంకే మెంబర్‌షిప్ డ్రైవ్‌ను సీఎం స్టాలిన్ ప్రారంభించారని, ఇప్పటివరకు 2.70కోట్లమంది సభ్యులుగా చేరినట్లు ఆయన వివరించారు. వచ్చేవారంలో పుదుచ్చేరి, కారైక్కాల్ ప్రాంతాల్లో కూడా ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. పుదుచ్చేరిలోని 30, తమిళనాడులోని 234 అసెంబ్లీ నియోజకవర్గాల్లో వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి తరుఫున నియోజకవర్గాల విభజన, అభ్యర్థులను కూటమి అగ్రనేతలైన స్టాలిన్, రాహుల్‌గాంధీ ఎంపికచేస్తారన్నారు.

# సోనమ్ వాంగ్‌చుక్‌కు విదేశీ నిధులు




జమ్మూ: విద్యావేత్త, సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ ప్రస్తుతం లడాఖ్‌లో రాష్ట్ర ఏర్పాటు ఉద్యమాన్ని నడిపిస్తున్న విషయం తెలిసిందే. ఆయన 36 రోజులుగా ఆమరణ దీక్ష కొనసాగిస్తున్నారు. బుధవారం లడాఖ్‌లో యువత ఆందోళన చేపట్టి.. భారీ విధ్వంసాన్ని క్రియేట్ చేశారు. లడాఖ్‌ను ప్రత్యేక రాష్ట్రంగా ప్రకటించాలని, రాజ్యాంగంలోని ఆరవ షెడ్యూల్‌ను అమలు చేయాలని వాంగ్‌చుక్ డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ నేపథ్యంలో సీబీఐ.. విద్యావేత్త సోనమ్ వాంగ్‌చుక్‌కు చెందిన విద్యాసంస్థపై దర్యాప్తు చేపట్టింది. విదేశీ పెట్టుబడుల చట్టం కింద ఉల్లంఘన జరిగినట్లు సీబీఐ భావిస్తున్నది. హిమాలయన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్స్ లడాక్( హెచ్ఐఏఎల్)పై రెండు నెలల క్రితమే సీబీఐ దర్యాప్తు ప్రారంభించినట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి 6వ తేదీన పాకిస్థాన్‌లో వాంగ్‌చుక్ పర్యటించాడు. దీన్ని కూడా దర్యాప్తు సంస్థ రివ్యూ చేస్తున్నది. ఆగస్టులో లడాఖ్ అడ్మినిస్ట్రేషన్.. హెచ్ఐఏఎల్‌కు భూ కేటాయింపును రద్దు చేసింది. దీంతో అక్కడ వివాదం ప్రారంభమైంది. రాష్ట్రహోదా, రాజ్యాంగ విధుల కోసం పోరాటం చేస్తున్న లడాఖీ గ్రూపు లు ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుపట్టాయి. హక్కుల కోసం పోరాడుతున్న కేంద్ర పాలిత ప్రజలపై దాడిగా ఆ గ్రూపులు ఆరోపించాయి. విద్యాసంస్థకు వస్తున్న నిధుల గురించి ఆరాతీయడం వల్లే వాంగ్ చుక్ జనాలను రెచ్చగొట్టినట్లు భావిస్తున్నారు. బుధవారం చోటుచేసుకున్న హింసలో నలుగురు మృతిచెందారు. 80 మంది గాయపడ్డారు. దీంట్లో 40 మంది పోలీసులు కూడా ఉన్నారు.

# కేజ్రీవాల్‌కు పది రోజుల్లో ప్రభుత్వ నివాసం.



న్యూఢిల్లీ: ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌కు పది రోజుల్లోగా ప్రభుత్వ నివాసం కేటాయిస్తామని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ మేరకు ఢిల్లీ హైకోర్టుకు తెలియజేశారు. గురువారం వర్చువల్‌గా కోర్టు విచారణకు హాజరైన ఆయన జస్టిస్ సచిన్ దత్తాకు హామీ ఇచ్చారు. 'ఈరోజు నుంచి పది రోజుల్లోగా ఆయనకు (కేజ్రీవాల్) తగిన వసతి కేటాయిస్తాం. మీరు నా స్టేట్‌మెంట్‌ను రికార్డ్ చేయవచ్చు' అని అన్నారు.కాగా, 2024 అక్టోబర్‌లో ఢిల్లీ సీఎం పదవి నుంచి వైదొలిగిన అరవింద్ కేజ్రీవాల్, ఫ్లాగ్‌స్టాఫ్ రోడ్‌లోని అధికార నివాసాన్ని ఖాళీ చేశారు. నాటి నుంచి మండి హౌస్ సమీపంలోని మరో పార్టీ సభ్యుడి అధికారిక గృహంలో ఆయన నివసిస్తున్నారు. మరోవైపు బీఎస్పీ అధినేత్రి మాయావతి గతంలో నివసించిన లోధి ఎస్టేట్‌లోని బంగ్లాను కేజ్రీవాల్‌కు కేటాయించాలని ఆప్ కోరుతున్నది. అయితే ఆ నివాసాన్ని ఒక సహాయ మంత్రికి కేటాయించినట్లు కేంద్రం కోర్టుకు తెలిపింది. కాగా, కేజ్రీవాల్‌కు టైప్ 7 లేదా టైప్ 8 బంగ్లాకు అర్హత ఉన్నదని, ఆయన హోదాను టైప్ 5 బంగ్లాకు తగ్గించకూడదని ఆయన తరపున హాజరైన సీనియర్ న్యాయవాది రాహుల్ మెహ్రా కోర్టులో వాదించారు.

# రానున్న 25 ఏళ్లలో.. 75 శాతం పెరగనున్న క్యాన్సర్ మరణాలు




న్యూఢిల్లీ: రాబోయే 25 ఏళ్లలో క్యాన్సర్ మరణాలు 75 శాతం పెరగనున్నట్లు ద లాన్సట్ జర్నల్ తన నివేదికలో పేర్కొన్నది. ఆ మరణాల సంఖ్య 18.6 మిలియన్లుగా ఉండనున్నది. వయసు మీదపడిన జనాభా పెరగడం కూడా ఓ కారణంగా భావిస్తూ రిపోర్టు ఇచ్చారు. కొత్త క్యాన్సర్ కేసుల సంఖ్య 61 శాతానికి పెరగనున్నది. 2050 నాటికి కొత్త క్యాన్సర్ కేసుల సంఖ్య 30.5 మిలియన్లుగా ఉండనున్నది. 1990 నుంచి క్యాన్సర్ మృతుల సంఖ్య 74 శాతానికి పెరిగినట్లు పరిశోధకులు అంచనా వేశారు. దిగువ, మధ్య తరగతి దేశాల్లో కేసుల సంఖ్య అధికంగా ఉన్నట్లు గుర్తించారు. 1990 నుంచి 2023 మధ్య ఇండియాలో క్యాన్సర్ రోగుల సంఖ్య 26.4 శాతం పెరిగినట్లు రిపోర్టు తేల్చింది. ప్రపంచంలోనే ఇది అత్యధిక సంఖ్యగా భావిస్తున్నారు. చైనాలో క్యాన్సర్ కేసుల సంఖ్య 18.5 శాతం పడిపోతున్నట్లు గుర్తించారు. ప్రపంచవ్యాప్తంగా 40 శాతం క్యాన్సర్ మరణాలకు 44 రిస్క్ ఫ్యాక్టర్లు కారణమని పరిశోధకులు భావిస్తున్నారు. పొగాకు, అనారోగ్యకరమైన ఆహారం, అధిక బ్లడ్ షుగర్ లాంటివి కొన్ని కారణాలని, వీటిని అదుపు చేసుకోవచ్చు అని నివేదికలో తెలిపారు.

# అమెరికా ఆంక్షలకు అనుగుణంగా సాగాలి



అమెరికా అధ్యక్షుడు ట్రంపు లేపుతున్న కంపు కారణంగా ప్రపంచ దేశాలు అనేక ఇబ్బందుల్లో పడుతున్నాయి. ప్రధానంగా భారతదేశ యువత పరిస్థితి డోలాయమానంలో పడింది. ఎంఎస్, ఎంబిఎ చదువులు అక్కడే చదివి ఉద్యోగాలు పొందానల్న వారి కలలపై ట్రంప్ నీళ్లు చట్టారు. ఇటీవల హెచ్–1 బి వీసాలను వ్యాపారంగా మార్చడంతో ఇప్పుడు అమెరికా వెళ్ళి ఇక చదువుకోవడం కష్టంగా మారింది. ఇకపోతే అమెరికాలో ఉన్నత చదువులు చదివిన భారతీయలు ఉద్యోగాలు లేక అక్కడ మగ్గుతున్నారు. మన దేశంలో ఉద్యోగాలు దక్కక ఎంతోమంది విదేశాలకు వెళ్లినా వారికి భరోసా దక్కడం లేదు. అటు ఉద్యోగాలు దొరక్క..బ్యాంకు రుణాలు కట్టలేక నానా అవస్థలు పడుతున్నారు. పోనీ దేశానికి వచ్చి ఇక్కడేమైనా చేద్దామా అంటే ఇక్కడా పరిస్థితి దారుణంగా ఉంది. దేశంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కనిపించడం లేదు. ఉన్న ఉద్యోగులను మెల్లగా తీసేస్తున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా నిరుద్యోగం పెరుగుతున్నది. అలాగే ప్రైవేట్ పెట్టుబడులు తగ్గుతున్నవి. ప్రభుత్వ ఉద్యోగాలకోసం యువత ఎదురుచూడటం ఈ మధ్యకాలంలో ఎక్కువవుతున్నది. ఇలాంటి తక్షణ, అత్యవసర సమస్యల పరిష్కారం పట్ల దృష్టిసారించాల్సిందిపోయి నిర్లిప్తంగా ఉంటున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఓటు బ్యాంక్ పథకాలతో రాటుదేలాయి. విద్యా,ఉపాధి రంగాలను ప్రోత్సహించడం లేదు. విదేశాలపై ఆధారపడి వద్దంటున్న ప్రధాని మోడీ ఇక్కడ ఉపాధి, ఉద్యోగ రంగాలను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తామన్న భరోసా ఇవ్వడం లేదు. రాజకీయ పార్టీలు ప్రజా సంక్షేమం, అభివృద్ధి కేంద్రంగా పాలన సాగించడం లేదు. ఈ క్రమంలో ముందు ఆర్థిక వ్యవస్థ బలపడాలి. తరవాత స్వయం ఉపాధి పథకాలు భారీగా చేపట్టాలి. కానీ కేంద్ర ప్రభుత్వం ఈ దిశంగా చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక మందగమనంపై దిద్దుబాటు చర్యలు తీసుకోవడం లేదు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే కొనసాగుతున్నా ముందే చర్యలు తీసుకుని ఉంటే కొంతయినా పరిస్థితి మెరుగు పడేది. నిజానికి మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. గ్రామీణ ఆర్థికరంగం బలోపేతం కావాలి. కానీ అలా జరగడం లేదు. అమెరికా లాంటి దేశాలు ఆంక్షలు విధిస్తే అతలాకుతలం కావడం మినహా గత్యంతరం లేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నాం. ఇప్పుడు యువత మిగతా దేశాల వైపు చూస్తోంది. ఈ క్రమంలో కేంద్రం కఠిన నిర్ణయాలతో ముందుకు రావాల్సి ఉంది. ఇకపోతే రాష్ట్రాల్లో కులవృత్తులకు ప్రోత్సాహం దక్కడంలేదు. వ్యవసాయం, దాని అనుబంధ రంగాలను బలోపేతం చేసే చర్యలు తీసుకోవడం లేదు. నిరుద్యోగులను గట్టెక్కించే చర్యలకు బదులు, పన్నుల వసూళ్లపైనే దృష్టి సారిస్తున్నారు. దీంతో ఉద్యోగ,ఉపాధి రంగాలు తీవ్రంగా ప్రభావం చూపుతున్నాయి. డాలర్ బలపడుతుందే తప్ప రూపాయి బలపడడం లేదు. రోజురోజుకూ రూపాయి మరింత బలహీనం అవుతోంది. దీనిని పట్టించుకోక పోవడం వల్ల మాంద్యం దుస్థితి ఏర్పడిందనే చెప్పాలి. కారణాలను ఎవరో ఒకరిమీద నెట్టి తప్పించుకోవడం కన్నా దూరదృష్టితో సాగివుంటే ఇలాంటి దుస్థితి వచ్చేది కాదు. అమెరికా పెడుతున్న ఇబ్బందులు, సుంకాల నేపథ్యంలో డాలర్‌తో మారక విలువను ఆధీనంలోకి తెచ్చుకోక పోతే మరిన్ని కష్టాలు తప్పవు. అలాగే ఎగుమతులకు ప్రాధాన్యం పెరగాలి. అనవసర దిగుమతులకు కళ్లెం వేయాలి. లేకుంటే విదేశీ మారక నిల్వలపై తీవ్రప్రభావం చూపనుంది. దీంతో రూపాయి మరింత బలహీన పడనుంది. ఈ దశలో ఆర్థిక మందగమనానికి చికిత్స వేసేందుకు ప్రభుత్వం గట్టిగానే ప్రయత్నాలు చేయాల్సి ఉంది. ఆర్థికవృద్ధికి ఊతమిచ్చేందుకు చర్యలను ప్రకటించి అమలు చేయాలి. కేవలం జిఎస్టీ తగ్గింపులే కాకుండా దేశీయంగా వస్తూత్పత్తి ధరలు దిగివచ్చేలా చేయాలి. దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే పారిశ్రామిక రంగానికి రుణాలు ఏ మాత్రం అందు బాటులోకి రాకపోవడంతో మార్కెట్‌లో మాంద్యం ఏర్పడిందని అప్పట్లో విమర్శలు వచ్చాయి. అది జిడిపి వృద్ధిరేటు దిగజారడానికి దారి తీసిందని విశ్లేషించారు. చిన్న మధ్యతరహా పరిశ్రమలకైతే రుణ వితరణలో ప్రతికూల వృద్ధి నమోద యింది. దేశ చరిత్రలో పారిశ్రామిక రంగానికి వాణిజ్య రుణాలు భారీగా తగ్గడం కూడా ఇదే ప్రథమమని భావించారు. ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ పెట్టుబడి వ్యయాలను గణనీయంగా పెంచడం ద్వారా ఆ లోటును పూడ్చింది. అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరుగు తుండటం, అమెరికా వాణిజ్య యుద్ధ భయాలు, యుద్ధాలు కూడా మన ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతోంది. కరెన్సీలు దారుణంగా పతనమవడం వంటి అంశాలు మన విదేశీ మారకపు మార్కెట్ సెంటిమెంట్‌ను దెబ్బతీస్తున్నాయి. రూపాయి క్షీణత ఇలాగే కొనసాగితే దిగుమతులపై ఎక్కువగా ఆధారపడే మన దేశానికి ఆర్థిక ఇబ్బందులు తప్పేలా లేవు. వాణిజ్యలోటు, కరెంటు ఖాతా లోటు, ద్రవ్యోల్బణం పెరిగేందుకు రూపాయి పతనం పరోక్షంగా దోహదపడే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రూపాయి క్షీణతతో దిగుమతులు భారమవుతాయి. చమురు, పసిడి దిగుమతుల వ్యయాలు పెరిగితే, దేశ వాణిజ్య లోటు అధికమవుతుంది. దిగుమతుల కోసం విదేశీ మారకపు నిల్వలను అధికంగా ఖర్చు చేయాల్సి రావడంతో, కరెంటు ఖాతా లోటు కూడా పెరుగు తుంది. విదేశీ ప్రయాణాలు, చదువుల ఖర్చులు భారమవుతాయి. పెట్రోలు, డీజిల్ ధరలు పెంచాల్సిన పరిస్థితి నెలకొంటుంది. దీంతో రవాణా వ్యయాలు పెరిగి సరకులు ప్రియమవుతాయి. అప్పుడు ద్రవ్యోల్బణం కూడా పెరుగుతుంది. ఆర్‌బీఐ వడ్డీ రేట్లను పెంచాల్సిన పరిస్థితి వస్తుంది. దీంతో పారిశ్రామిక ప్రగతిపై నీలినీడలు కమ్ముకుంటాయి. పరోక్షంగా ఇది దేశ అభివృద్ధిని అడ్డుకుంటుంది. దీంతోపాటు డాలర్ బలపడుతున్నందున, విదేశీ మదుపర్లు దేశీయ మార్కెట్ల నుంచి పెట్టుబడులు ఉపసంహరిస్తే, ఈక్విటీ మార్కెట్లు నష్టపోతాయి. ఈ మధ్య బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమ హయాంలో వృద్ధిరేటు ఎక్కువ ఉందంటే తమ హయాంలోనే అని వాదులా డుకున్నాయి. కానీ జరుగుతున్న అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం, ఫలాల పంపకం ఏ రీతిన ఉన్నదో చూడడం లేదు. అభివృద్ధి అన్నది ఉద్యోగ కల్పనకు గీటురాయిగా ఉండాలి.

## శ్రీశైలం,సాగర్‌లకు పెరుగుతున్న పర్యాటకులు

- పూర్తిస్థాయికి రెండు జలాశయాలు
- ఆయకట్టు రైతుల్లో ఆనందం

**నాగార్జునసాగర్,సెప్టెంబర్25:** నాగార్జునసాగర్‌కు ఇన్‌ఫ్లో కొనసాగుతుండగా ప్రాజెక్టు నిండుకుండలా దర్శనిమిస్తోంది. చాలాకాలం తరవాత మళ్లీ జలకళ సంతరించడంతో పర్యాటకుల రాక పెరిగింది. పూర్తిస్థాయి నీటిమట్టం చేరుకోవడంతో జలకళ సంతరించుకుంది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులలు కాగా 587 అడుగుల వద్ద నిలకడగా ఉండేలా చూస్తున్నారు. దీంతో నిండుకుండ ను తలపిస్తోంది. నాగార్జునసాగర్ ప్రాజెక్టు దాదాపు పూర్తిస్థాయిలో నిండడంతో తిలకించేందుకు పర్యాటకులు పోటెత్తుతున్నారు. శ్రీశైలం జలాశయం కూడా నిండుకుండలా మారింది. ఎగువన వర్షాలతో మరింతగా వరదవచ్చి చేరుతోంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి విద్యార్థులు, ఉద్యోగులు, విదేశీయులు నందికొండకు తరలిరావడంతో లాంచీ స్టేషన్, బుద్ధవనం, నాగార్జునకొండ పరిసర ప్రాంతాలు పర్యాటకులతో కిటకిట లాడాయి. చాలా మంది పర్యాటకులు నాగార్జునకొండకు వెళ్లేందుకు ఆసక్తి కనబర్చగా అందుకు అనుగుణంగా తెలంగాణ టూరిజంశాఖ లాంచీలను నడిపించింది. నాగార్జునసాగర్ జలాశయం నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరుకోవడం, ఉభయ రాష్ట్రాల తెలుగు ప్రజలకు ప్రయోజనం చేకూరనుంది. కృష్ణా పరివాహక ప్రాజెక్టులు అన్ని నిండుకుండలా మారి జలకళను సంతరించుకున్నాయి. నాగార్జునసాగర్ రిజర్వాయర్ గరిష్ట స్థాయికి చేరినందున ఆయకట్టు రైతులకు రెండు పంటలకు నీరందించే అవకాశం ఉంది. సాగర్ నిండడంతో రిజర్వాయర్ పరిధిలో మత్స్యకార్మిక కుటుంబాలు ఆనందం వ్యక్తం చేస్తున్నాయి. రిజర్వాయర్‌లోకి సమృద్ధిగా వచ్చి చేరిన కృష్ణమ్మ చూసి సంబుర పడుతున్నారు. సాగర్ లోతట్టు ప్రాంతాల్లో ఇతర ప్రాంతాల నుంచి వలసవచ్చి ఇక్కడ స్థిర నివాసం ఏర్పర్చుకున్న గంగపుత్రులతో పాటు, చేపల వృత్తే జీవనాధారంగా మత్స్యకారులు ఉత్సాహంగా చేపల వేటకు ఉపక్రమిస్తున్నారు. ఇరవైకి పైగా మర బోట్లు, పుట్టీలు ఉండగా వాటిల్లో చేపల వేటకు వెళ్తారు. కుటుంబ సభ్యులంతా ఇదే వృత్తిపై ఆధారపడి నిత్యం రూ.వేలల్లో ఆదాయం పొందుతారు. వేటాడిన చేపలు కేరళ, కోల్‌కత్తా



తదితర ప్రాంతాలకు ఎగుమతి అవుతాయి. లోతట్టు ప్రాంతం వెంట జీవనం సాగిస్తున్న గిరిజనం సైతం చాలావరకు చేపల వేటను వృత్తిగా చేసుకుని బతుకుదెరువును సాగిస్తున్నది. ప్రభుత్వం వీరికి కూడా లైసెన్స్‌లు జారీచేసి ప్రభుత్వం పరంగా చేయూతనిస్తోంది. సాగర్ నిండటంతో గిరిజనులకు సైతం ఉపాధి మెండుగా కలుగుతున్నది. కృష్ణా నదిలో మత్స్యకారులు ఏడాదిలో 300 రోజులపాటు చేపల వేటను కొనసాగిస్తారు. గతకొంతకాలం చేపలవేటకు దూరమైన మత్స్యకారులు రిజర్వాయర్‌లోకి భారీగా వచ్చిన నీటితో తిరిగి చేపల వేటకు సన్నద్ధం అవుతున్నారు. తెలంగాణ ప్రభుత్వం గతేడాది రిజర్వాయర్‌లోకి భారీగా చేప పిల్లలను వదలడం.. అవి పెరిగి పెద్దవ్వడంతో పుష్కలంగా ఆదాయం వస్తుందని వారు చెబుతున్నారు.

## యథాతథంగా ఇసుక వ్యాపారం

### దాడులకు చలించని అక్రమార్కులు

**ఆదిలాబాద్,సెప్టెంబర్25:** ఇసుకకు ప్రస్తుతం డిమాండ్ పెరగడంతో వ్యాపారు లకు కాసులు కురిపిస్తున్నాయి. గ్రామాలలోని ప్రతి ఒక్కరూ ట్రాక్టర్‌ను కొనుగోలు చేసి ఇసుక దందాను ఎంచుకుంటున్నారు.ఇసుక రవాణాను అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరించడంతో అక్రమ వ్యాపారులు జోరుగా ఇసుక తరలిస్తూ నిల్వ చేసుకుంటున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినా దందా మాత్రం ఆగడం లేదన్న విమర్శలు ఉన్నాయి. ఎటువంటి డబ్బులు చెల్లించకుండా ఇసుకను తోడుకుని అమ్ముకోవడంతో వ్యాపారులకు కాసుల వర్షం కురుస్తుంది. ప్రస్తుతం వరదనీరు గంగలోకి రావడంతో ఇసుక తీసే వీలులేక ప్రస్తుతం తాంసి(కె) నుంచి పిప్పల్‌కోటి మీదుగా కప్పర్ల,



బండల్‌నాగాపూర్, పొచ్చేర, లేకపోతే సావర్గాం, జంధాపూర్ గ్రామాల మీదుగా జిల్లా కేంద్రానికి ఇసుకను తరలిస్తున్నారు. తాంసి(కె) వద్ద గంగాలోని ఇసుక బాగుండడంతో భారీ రేటు కూడా పలుకడంతో ట్రాక్టర్‌ల యాజమానులు, వ్యాపారులు పెన్‌గంగ నది నుంచి ఇసుకను యథేచ్ఛగా తరలిస్తున్నారు. రోజుకు ట్రాక్టర్ ద్వారా ఒక్కొ ట్రాక్టర్ ద్వారా రెండు ట్రిప్పుల ఇసుకను తరలిస్తున్నారు. ఒక్కో ట్రాక్టర్ ట్రింపు ఇసుకను రూ.3 నుంచి నాలుగు వేలకు విక్రయిస్తున్నారు. ఇలా నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లలో ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పెన్‌గంగ నుంచి ఇసుకను నిబంధనలకు విరుద్ధంగా రవాణా చేస్తే కేసులు నమోదు చేసి వాహనాలు సీజ్ చేస్తామని అధికారులు హెచ్చరిస్తున్నా ఫలితం కానరావడం లేదు. గ్రామాలలో స్థానికంగా ఉన్న చిన్నచిన్న అవసరాల మేరకు ఇసుకను వాడుకునేందుకు ఇచ్చిన అవకాశాన్ని దర్వినియోగం చేస్తూ కాంట్రాక్టర్‌లకు, ఇతర అవసరాలకు ఇసుకను రవాణా చేస్తూ కాసులు సంపాదించుకుంటున్నారు. ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు సంబంధిత అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలి. సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడంతో ఇసుకు పెన్‌గంగా నది నుంచి యథేచ్ఛగా తరలిస్తున్నారు. ఇసుక తరలిస్తూ ట్రాక్టర్‌లు పట్టుబడితే నామమాత్రంగా జరిమానా విధిస్తూ చూసిచూడనట్లు వ్యవహరించడంతో ఇసుక వ్యాపారులు తమ పంథాను మార్చుకోకుండా ఇసుకను తరలిస్తున్నారు. పెన్‌గంగా నదితీరం నుంచి గంగాపై భాగంలో ఇసుకను రవాణా చేసే వ్యాపారులు ఇసుక డంప్పులను ఏర్పాటు చేసి ఇసుకను నిల్వ చేసుకుంటున్నారు. పెన్‌గంగా నది నుంచి నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్‌లలో ఇసుకను తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న వ్యాపారులు ఇసుక కొరతను సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. వర్షాకాలం పెన్‌గంగా నదిలోకి వరదనీరు చేరితే ఇసుక తీసే అవకాశం ఉండదు..



## ఉల్లిధరలతో కర్నూలు రైతు దిగాలి

- సాగు పెరిగినా..దక్కని గిట్టుబాటు ధరలు

**కర్నూలు,సెప్టెంబర్25:** రాష్ట్రంలో ఉల్లి ఘాటు క్రమంగా పెరగాల్సిన ప్రస్తుత సీజన్‌లో రైతులు దిగాలు పడ్డారు. ధరలతో సామాన్యులు బెంబేలెత్తుతున్నా, రైతులకు మాత్రం గిట్టుబాటు కావడం లేదు. 1200కు క్వింటా అని ప్రభుత్వం చెప్పినా ఆ ధరలు కూడా రావడం లేదంటున్నారు. గత కొన్ని రోజులుగా ధరలు పతనం అవుతున్నాయి. ఇటీవల 25 రూపాయలు ఉన్న ధరలు ఏకంగా పడిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ఇటీవలి వర్షాల కారణంగా ఉల్లి సరఫరా ఆగిపోయిందని అంటున్నారు. గతేడాదితో పోలిస్తే మార్కెట్‌లకు 4–5 వేల క్వింటాళ్ల మేర సరఫరా తగ్గిపోయింది. అయినా రైతులకు మాత్రం ధరలు దక్కడం లేదు. దీంతో హోల్‌సేల్ ధరే కిలో రూ. 20 నుంచి 25కి చేరింది. కర్నూలు జిల్లాలో మార్కెట్‌లోకి ఉల్లి ఈ యేడు భారీగా చేరింది. వర్షాల పరిస్థితుల కారణంగా ఉల్లి సాగు అనుకున్నంత జరిగినా ధరలు మాత్రం పెరగడం లేదని అంటున్నారు. పొరుగు రాష్ట్రాల్లో ఇటీవలి వర్షాలు, వరదల కారణంగా దిగుబడి తగ్గడంతో ధర కొండెక్కుతుందని భావించారు. దీంతో ఇక్కడి రైతులకు డిమాండ్ వస్తుందని భావించారు. ఈ యేడు దేశంలో ఉల్లి సాగు విపరీతంగాపెరగడంతో ధరలు దిగివచ్చాయి. కేవలం పది రోజుల వ్యవధిలోనే కిలో ఉల్లి ధర రూ. 10 నుంచి రూ. 15 వరకు మాత్రమే అమ్ముడువతోంది. ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో 20 రూపాయలు పలుకుతుండగా ఇది మరింత పెరిగే అవకాశం లేదు. రాష్ట్రంలో ప్రధానంగా ఉల్లి సాగు గద్వాల, వనపర్తి, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, మెదక్, రంగారెడ్డి, వికారాబాద్, కొంతమేర కామారెడ్డి, సిద్దిపేట జిల్లాల్లో సాగవుతుంది. రాష్ట్రం నుంచి వస్తున్న ఉల్లితో పూర్తిస్థాయిలో అవసరాలు తీరే అవకాశం లేకపోవడంతో పొరుగు రాష్ట్రాలపై ఆధారపడాల్సి వచ్చేది. సాధారణంగా రాష్ట్ర మార్కెట్‌లకు మహారాష్ట్రలోని షోలాపూర్, ఔరంగాబాద్, నాసిక్, కర్ణాటకలోని శివమొగ్గ, రాయచూర్ ప్రాంతాలు, మధ్యప్రదేశ్‌లోని భోపాల్ నుంచి దిగుమతులు ఉంటాయి. అలాగే ఏపీలోని కర్నూలు నుంచి కూడా ఉల్లి సరఫరా అవుతుంది. అయితే ఈ ఏడాది మహారాష్ట్ర, కర్ణాటకల్లో కురిసిన కుండపోత వర్షాలతో ఉల్లి సాగుకు భారీ నష్టం వాటిల్లింది. కానీ కర్నూలు రైతులు విపరీతంగా సాగు చేయడంతో దిగుబడులు పెరిగాయి. ప్రస్తుత పరిస్థితుల్లో ఉల్లి వ్యాపారులు నిల్వలు పెంచడంలేదు.



## సీతానగరంలో స్వస్తినారి స్వశక్తి పరివార్ కార్యక్రమం



**ఏలూరు జిల్లా ప్రతినిధి 25 :** పరివాహా ఎర్రగుంటపల్లి పి.ఎచ్. సి. పరిధిలో ఈరోజు సీతానగరం సచివాలయం నందు గాయం మల్లేశ్వరి సర్పంచ్ గారి ఆధ్వర్యంలో స్వస్తినారి స్వశక్తి పరివార అభియాన్ అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్ గారు పి ఎచ్. సి మెడికల్ ఆఫీసర్ మరియు డెంటల్ డాక్టర్ మాతంగి సాల్మన్ రాజు 175 మంది కి ఆరోగ్య పరీక్షలు నిర్వహించినారు ఇందులో ముఖ్యంగా ఆడవారికి సంబంధించిన మధుమేహం బిపి రొమ్ము క్యాన్సర్ గర్భాసయ క్యాన్సర్ కు సంబంధించిని స్క్రీనింగ్ పరీక్షలు అట్లాగే వృద్ధులకు మానసిక వికలాంగులకు సంబంధించిన స్క్రీన్ పరీక్షలు రక్త పరీక్షలు చేయడమైనది. ఈ వైద్య శిబిరంలో సీతానగరం తెలుగుదేశం నాయకులు ముత్త శేఖర్ శేఖర్ గారు ,కక్కిరాల నాగేశ్వరరావు బిజెపి నాయకులు గంగవల్లి శ్యామ్ శేఖర్, బొంకూర్ అనిల్ సింగం కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారుమరియు ఆరోగ్య విస్తరణ అధికారి పి.శ్రీనివాస్ ఉమ్మడి.రాజారావు. అంగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, 104సేవలు ఈ కార్యక్రమంలో అందించబడ్డాయి.

## హెూంగార్డు కుటుంబానికి సహచరుల ఆర్థిక సహాయం

**లిజిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ చేతులు మీదుగా**



**రాయచోటి సెప్టెంబర్ 25 :** అన్నమయ్య జిల్లా మదనపల్లి సబ్ డివిజన్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న హెూంగార్డు బి. ఈశ్వర్ నాయక్ (HG 323) విధులకు వెళుతుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ ఘటనతో కుటుంబం తీవ్ర దుఃఖంలో మునిగి పోయింది. కుటుంబానికి అండగా నిలిచేం దుకు జిల్లా హెూంగార్డులు తమ ఒక రోజు డ్యూటీ అలవెన్స్‌ను విరాళంగా ఇచ్చి, మొత్తం 2,32,172/- సమకూర్చారు. ఆ మొత్తాన్ని జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ చేతుల మీదుగా మరణించిన హెూంగార్డు భార్య వి. లక్ష్మీబాయి చెక్కు రూపంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, "విధి నిర్వహణలో సహచరులను కోల్పోవడం పోలీస్ కుటుంబానికి బాధాకరం. హెూంగార్డులు విరాళం ఇవ్వడం మానవతా విలువలకు నిదర్శనం. పోలీసులు కేవలం చట్టాన్ని కాపాడేవారు మాత్రమే కాదు, ఒకరికి ఒకరు అండగా నిలిచే కుటుంబం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిజర్వ్ ఇన్స్పెక్టర్ యం. పెద్దయ్య, ఆర్ఎస్ఐ శ్రీనివాసులు, ఏఆర్ఎస్ఐ బాలాజీ, జూనియర్ అసిస్టెంట్ జయకుమార్, బాధిత కుటుంబ సభ్యులు, హెూంగార్డులు పాల్గొన్నారు.

## చనిపోయాక కూడా ప్రాణదాతగా నిలిచిన గొట్లమిట్ల వంశీధర్ రెడ్డి

**వంశీధర్ మృతికి నివాళులు అర్పించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డిలి**





**గాలివీడు సెప్టెంబర్ 25 :** గాలివీడు మండలానికి చెందిన అరవీటివాండ్లపల్లె గ్రామానికి చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గొట్లమిట్ల వంశీధర్ రెడ్డి బుధవారం బెంగుళూరులో మృతి చెందారు. భౌతికకాయాన్ని గురువారం స్వగ్రామానికి తీసుకురాగా, వైఎస్సార్సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి స్వయంగా వెళ్లి నివాళులు అర్పించారు.వంశీధర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ఓదార్పు పలికారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ, వంశీధర్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలలో చురుకుగా పాల్గొంటూ, స్థానికంగా మంచి సేవలు అందించారని గుర్తుచేసుకున్నారు. పార్టీకి అతని మృతి తీరనిలోటని తెలిపారు.అలాగే, తన మరణానంతరం వంశీధర్ రెడ్డి అవయవదానం చేయడం సేవాతత్పరతకు నిదర్శనమని కొనియాడారు. ఇతని నిర్ణయం ద్వారా ఇతరులకు ప్రాణదానం కలగడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ మిట్టపల్లె యదుభూషణ్ రెడ్డి,మాజీ ఎంపిపి పోలు సుబ్బారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ రమేష్ రెడ్డి,జిల్లా వైఎస్ఆర్ సిపి జిల్లా ఉపాధ్యక్షుడు పల్లపు రమేష్,వైఎస్ఆర్ సీపీ మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిమి హారూన్ బాష, స్థానిక నాయకులు విశ్వనాథ్ రెడ్డి, చిన్నరెడ్డి, నిజాముద్దీన్, సుధాకర్ రెడ్డి, అమీన్, గంగాధర్ నాయుడు, పెద్దప్ప, బాబు తదితరులు పాల్గొన్నారు.

## "OG" టీం కు చిరు అభినందనలు...... ఇవాళ సక్సెస్ సెలబ్రేషన్స్



**అల్లూరు జిల్లా :** " OG " గా కళ్యాణ్ బాబును ప్రతి ఒక్కరూ సెలబ్రేట్ చేసుకోవడం చూస్తుంటే హ్యాపీగా ఉందని మెగాస్టార్ చిరంజీవిని ట్వీట్ చేశారు. సినిమా విజయం పట్ల పవన్ దర్శకుడు,, సుజిత్, నిర్మాత దానయ్య మ్యూజిక్ డైరెక్టర్ తమన్, చిత్ర యూనిట్ కి అభినందనలు తెలియజేశారు. మరోవైపు ఈ చిత్ర విజయోత్సవం వేడుకను ఇవాళ మధ్యాహ్నం మూడు గంటలకు జరుగు జరుగుతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. పవన్ మినహా ఇతర చిత్ర యూనిట్ ఈ వేడుకలో పాల్గొననుంది.

## పుట్లూరు మండల కేంద్రంలో స్వచ్ఛభారత్ పాల్గొన్న బిజెపి కుందు శ్రీనివాస్ రెడ్డి



**అనంతపురం :** బిజెపి శింగ నమల నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ సింగనమల నియోజకవర్గం, మన ప్రధాన మంత్రి నరేంద్ర దామోదర్ దాస్ మోడీ జన్మ దినాన్ని పురస్కరించుకుని 18 రోజుల సేవా కార్యక్రమాల్లో భాగంగా శింగనమల అసెంబ్లీ కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యం లో ఈరోజు చెట్లు నాటడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడము, స్వచ్ఛ భారత్ క్రింద పిచ్చి మొక్కలను తొలగించడం ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం జరిగినది. మొక్కలు నాటడం వలన అవి పెరిగి మొక్క చెట్టుగా మారి మనుషులు వదిలిన కార్బన్డయాక్సైడ్ తీసుకొని ఆక్సిజన్ వదులుతాయి. అలాగే చెట్లు పెరగడం వలన వర్షం సమృద్ధిగా కురుస్తుంది. చెట్లు వదిలిన గాలి, మేఘాలకు తగిలి, మేఘం కరిగి, వర్షం కురవడం జరుగుతుంది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన పరిసరాలలో దోమలు, పాములు, విష సర్పాలు మన కంటికి కనబడకుండా కనబడకుండా ఉంటాయి అలాగే మనకి ఎటువంటి రోగాలు రావు కావున మనమందరము పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు ఎంవి సుబ్బయ్య,తిరునగరి ఆంజనేయ స్వామి, లొమడ రాము,గుర్జల రాజశేఖర్ రెడ్డి,రామ్మోహన్,ఓబులేసు,విష్ణు వర్ధన్ రెడ్డి,మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూమాత ఆరోగ్యంతోనే ప్రజారోగ్య భద్రత

**(26 సెప్టెంబర్ "ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం" సందర్భంగా)**

ఐరాస లాంటి పలు అంతర్జాతీయ సంస్థలు నిర్వహించే అతి పెద్ద కార్యక్రమాల్లో ఒకటైన పర్యావరణ పరిరక్షణ యజ్ఞాన్ని నిరంతరం కొనసాగుతూ మనకు హెచ్చరికలు చేస్తూ వస్తున్నది. పర్యావరణ ఆరోగ్యమే సకల జీవకోటిని సౌభాగ్యమని తెలుసుకొని మన జీవనశైలిని 'హరిత ఆలోచన'ల వైపు మళ్లిస్తేనే పర్యావరణ కాలుష్యం తగ్గిపోయి మనకే కాకుండా భవిష్యత్తు తరాలకు ఆరోగ్య గొడుగులు పడతాయని తెలుసుకుందాం. పర్యావరణ కాలుష్యానికి ప్రధాన కారణాలుగా అనాలోచిత సాగు పద్ధతులు, మైనింగ్, ఆటోమొబాల్ ఉద్గారాలు, శిలాజ ఇంధనాల ఉద్గారాలు, అటవీ కార్చిచ్చులు, రేడియోధార్మిక పదార్థాలు, మురుగు నీరు, ప్లాస్టిక్ వ్యర్థాలు, పారిశ్రామికీకరణ, రవాణా, పట్టణీకరణ, భూతాపం, అడవుల నరికి వేత, నిర్మాణ రంగం లాంటి అవాంఛనీయ అంశాలు నిలుస్తున్నాయి. పర్యావరణ కాలుష్యం ఫలితంగా మానవాళి/ప్రాణికోటి అనారోగ్యాలు, జీవ వైవిధ్యానికి విఘాతాలు, వాతావరణ మార్పులు, ఆర్థిక ప్రతికూలతలు, సామాజిక ప్రభావాలు లాంటి పలు దుష్ప్రభాలు కలుగుతున్నాయి. వివిధ రకాల కాలుష్యాల్లో గాలి, నేల, నీటి, శబ్ద, రేడియోధార్మిక, దుమ్ము, ఉష్ణ, విష వాయు, సముద్ర, కాంతి కాలుష్యాలు ప్రధానమైనవని మనకు తెలుసు.

**పర్యావరణ కాలుష్యానికి వ్యతిరేకంగా ఉద్యమిద్దాం:** 26 సెప్టెంబర్ 2025న ప్రపంచవ్యాప్తంగా 2011 నుంచి మానవాళి ఘనంగా నిర్వహించుకునే "ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం (వరల్డ్ ఎన్విరాన్‌మెంటల్ హెల్త్ డే)" నిర్వహించుకునే వేళ 2025 ఇతివృత్తంగా "స్వచ్ఛమైన గాలి : ఆరోగ్యవంతమైన మానవాళి" అనబడే అంశాన్ని తీసుకున్నారు. మానవాళి ఆరోగ్య పరిరక్షణతో పాటు శ్రేయస్సు కల్పనకు గాలి కాలుష్యాన్ని కట్టడి చేయడం, వాతావరణ ప్రతికూల మార్పులను తగ్గించడం, శ్వాసకోశ సంబంధ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండడం కొనసాగాలి. గాలి, నేల, జల కాలుష్యాలకు ప్రధాన ప్రమాదకర కారణంగా నిలుస్తున్న ప్లాస్టిక్ కాలుష్యంతో భూమాత ఊపిరి పీల్చడం కష్టంగా తోస్తున్నది. ప్లాస్టిక్ కాలుష్య కోరల్ని పెకిలించడానికి రీయూజ్, రీసైకిల్, రెఫ్యూజ్, రెడ్యూస్, రీథింక్ అనే నినాదాలకు కార్యరూపం దాల్చడం మాత్రమే మన ముందున్న ఉత్తమ కర్తవ్యం. ప్లాస్టిక్ కాలుష్య దుష్ప్రభావంతో వాతావరణ ప్రతికూల మార్పులు, నేల/ప్రకృతి/జల/జీవ వైవిధ్య సంక్షోభాలు, వ్యర్థాల కాలుష్యం లాంటి ప్రమాదకర సమస్యలు ప్రాణికోటి మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ప్రతి ఏట 11 మిలియన్ టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు భూమాతను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. నేడు ధరణిలో నెలకొన్న జల నెలవులు, నేలలు ప్లాస్టిక్ వ్యర్థాలతో కలుషితం కావడం జరుగుతోంది. నేల లేదా జలాల్లోకి చేరిన ప్లాస్టిక్ జీవ విచ్ఛిన్నం లేదా డీగ్రేడేషన్ కావడానికి వంద ఏండ్లు కూడా పట్టవచ్చని నిపుణులు హెచ్చరించడం గమనార్హం.

**మన ఏకైక భూమాతను కాపాడుకునే మార్గాలు:** ఒక పర్యావరణవేత్తకో, పర్యావరణ పరిరక్షణ సంస్థకో సంబంధించిన అంశం కాదని, ఒక రోజు మాత్రమే పాటించి మరిచిపోయే విషయం కాదు ప్రపంచ పర్యావరణ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా మనందరం తెలుసుకోవాలి. మన జీవన విధానం లో ప్రతి క్షణం పర్యావరణ హితాన్ని కోరుతూ మన జీవన పయనం కొనసాగించాలి. పర్యావరణ కాలుష్యానికి కారణం కాకుండా మన జీవనశైలిని మార్చుకుంటూనే పౌర సమాజంలో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంచడం మన కనీస కర్తవ్యంగా భావించాలి. విద్యార్థులు, పాలసీ మేకర్స్, తల్లితండ్రులు, పౌర సమాజం కలిసి పర్యావరణాన్ని కాపాడే మహాయజ్ఞం లో భాగం కావాలి. మొక్కలు నాటడం, నాటిన మొక్కలను కాపాడడం, కార్చిచ్చులను నివారించడం, అడవుల నరికివేతను అరికట్టడం, వ్యర్థాలను తగ్గించడం, ప్రజలను చైతన్య పరచడం, హరిత ఆలోచనలకు రూపం ఇవ్వడం, విద్యాలయాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకోవడం లాంటి పలు చర్యలను ప్రతి ఒక్క పౌరుడు తీసుకోవాలి.మనదైన ఏకైక భూమాతకు హరిత చీరలు కట్టి, వాతావరణ పరిశుభ్రతను పాటించి, జల వనరులను వ్యర్థాల నుంచి రక్షించి, మన ఏకైక భూగృహాన్ని కాపాడుకుందాం. మనమనుడకు కారణమైన ధరణిని మనసుల్లో పెట్టుకొని చూసుకుందాం. మనకు మేలు చేస్తున్న పర్యావరణానికి కీడు తలపెట్టవద్దు. అన్నీ తెలుగు మన కోతిని మనమే తవ్వుకోవద్దు. మనం కూర్చున్న కొమ్మను మనమే నరుక్కోవద్దు.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

# గర్భ నిరోధక పద్ధతులపై అవగాహన పెంచలేమా !

**(26 సెప్టెంబర్ "ప్రపంచ గర్భ నిరోధక దినోత్సవం" సందర్భంగా)**

మహిళా ఆరోగ్యం, శ్రేయస్సు కాపాడడంలో గర్భ నిరోధక పద్ధతులు బహుళ ప్రచారం పొందాయి. ప్రపంచవ్యాప్తంగా జనాభా నియంత్రణకు గర్భ నిరోధక పద్ధతులు వరంగా మారాయి. ఎంత మంది పిల్లలను కనాలి, ఎప్పుడు కనాలి లాంటి నిర్ణయాలు తీసుకొని గర్భనిరోధక పద్ధతులను అవలంబిస్తూ కుటుంబాలు ఎదగడం చూసితున్నాం. "ఇద్దరు పిల్లలే ముద్దు" అనే నినాదం నుంచి నేడు "ఒక్కరు లేదా అసలే వద్దు (వన్ ఆర్ నన్)" నినాదాన్ని వెంటేసుకొని గర్భ నిరోధక మార్గాలను పాటిస్తూ ఒక్కరే సంతానాన్ని కనడం వరకు పరిస్థితి వచ్చింది. నేడు అందుబాటులో ఉన్న గర్భ నిరోధక పద్ధతులు, యువతలో లైంగిక - పునరుత్పత్తి ఆరోగ్యాలపై సమాచారంతో కూడిన ఎంపిక పట్ల సాధారణ ప్రజలకు అవగాహన కల్పించటానికి ప్రతి ఏట 26 సెప్టెంబర్ రోజు "ప్రపంచ గర్భ నిరోధక దినోత్సవం (వరల్డ్ కాంట్రసెప్టివ్ డే)" పాటించడం 2007 నుంచి ఆనవాయితీగా మారింది. ప్రపంచ గర్భ నిరోధక దినం-2025 ఇతివృత్తంగా "అవాంతరాలను ఛేదించడం, వారసులను నిర్మించడం - అందరి ముంగిట గర్భ నిరోధక పద్ధతులు" అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పించడం జరుగుతోంది. ప్రజారోగ్య సిబ్బంది, ఎన్‌జిఓ సంస్థలు, ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో గర్భ నిరోధక పద్ధతుల పట్ల సంపూర్ణ అవగాహన కల్పించాలి. గర్భ నిరోధక పద్ధతులతో మహిళా సాధికారత, పరిపూర్ణ ఆరోగ్య సురక్ష, కెరీర్ అభివృద్ధి, కుటుంబ ఆరోగ్యం, మహిళా హక్కుల పరిరక్షణ, లింగ సమానత్వ సాధన లాంటి ప్రయోజనాలు కూడా కలుగుతున్నాయి.

**బహుళ ప్రచారంలో ఉన్న గర్భ నిరోధక పద్ధతులు :** నేడు పలు రకాల గర్భ నిరోధక పద్ధతులు అందుబాటులో ఉన్నాయి. ఇంప్లాంట్లు, గర్భాశయ పరికరాలు (ఐయూడిలు), స్టెరిలైజేషన్ వంటి గర్భ నిరోధక పద్ధతులు పాటించడం కొనసాగుతున్నది. గర్భ నిరోధక మాత్రలు, ఇంజెక్షన్లు, ప్యాచ్‌లు, వాసెక్టమీ, కండోమ్‌లు, యోని రింగులు వంటి పద్ధతులను కూడా పాటిస్తున్నారు. ప్రణాళిక చేయని గర్భాలను తగ్గించడం, తమ కెరీర్‌ను బట్టి నిర్ణయాలు తీసుకోవడం, లింగ సమానత్వ సాధన, మహిళ లైంగిక ఆరోగ్యాన్ని బట్టి గర్భం దాల్చడం, గర్భ నిరోధక పద్ధతులను ప్రచారం చేయడం లాంటి లక్ష్యాలను ఈ వేదికగా వివరిస్తారు. అన్ని వయస్సుల వారికి, అన్ని వర్గాల ప్రజలకు, ఆడ మగ వర్గాలకు, కుటుంబ నేపథ్యాలకు తావులేకుండా అందరికీ గర్భ నిరోధక పద్ధతులు, లైంగిక ఆరోగ్యాల పట్ల అవగాహన కల్పించడం జరుగుతున్నది. యుక్త వయస్సు వచ్చిన తర్వాత గర్భం దాల్చడం, ఇద్దరు పిల్లల మధ్య 3 లేదా అంత కన్న ఎక్కువ సంవత్సరాలు ఉండే విధంగా చూసుకోవడం, ఎందరు పిల్లల్ని కనాలి అనే విషయంలో నిర్ణయం తీసుకొని తగు రీతిలో గర్భ నిరోధక పద్ధతులను పాటించడం విధిగా జరగాలి. గర్భ నిరోధక పద్ధతుల అమలు వ్యక్తులు, కుటుంబాలు, పౌర సమాజం పట్ల పలు రకాలుగా ప్రభావాన్ని చూపుతున్నాయి. కుటుంబ నియంత్రణ అమలులో గర్భ నిరోధక పద్ధతులను ప్రభుత్వాలు పలు విధాలుగా ప్రచారం చేయడం, సఫలం కావడం, ప్రపంచ స్థాయిలో జనాభా నియంత్రణ జరగడం చూసాం, నేటికీ చూస్తూనే ఉన్నాం. గర్భ నిరోధక పద్ధతులతో మాతాశిశు ఆరోగ్యం, ప్రణాళిక చేయని గర్భం దాల్చడాన్ని నిరోధించడం, మహిళ ఆరోగ్యానికి పట్టం కట్టడం లాంటి ప్రయోజనాలు ఒనగూడుతున్నాయి. గర్భ నిరోధక పద్ధతుల ద్వారా మహిళా లోకం ఆరోగ్యాన్ని పొందుతూ శక్తివంతం కావడం జరుగుతున్నది. నేటికీ మారుమూల ప్రజల్లో గర్భ నిరోధక పద్ధతులు, లైంగిక ఆరోగ్యం పట్ల అవగాహన కొరవడడం చూస్తున్నాం. డిజిటల్ ఏఐ యుగంలో ఈ విషయాల పట్ల సామాజిక మాద్యమాల వేదికగా ప్రచారం నిర్వహించాలి, బహిరంగ చర్చలను తెరలు లేపాలి.

డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

## చిల్లర రాజకీయాలు రాజకీయంగా ఎదుర్కొనలేక ఎమ్మెల్యే పై విషప్రచారం ఫేక్ ఐడితో ఒక హీరో అభిమానులను రెచ్చగొట్టే యత్నం

**అనంతపురం :** ప్రశాంతంగా ఉండే అనంతలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే యత్నాలుపోలీసుల సీరియస్ నిందితులపై కఠిన చర్యలుఅనంతపురం నగరంలో జరిగిన సూపర్ సిక్స్-సూపర్ సక్సెస్ బహిరంగ సభకు ఊహించని విధంగా అనంత ప్రజలు హాజరయ్యారు. నగరం నుండి వేలాది మంది హాజరు కావడంతో అన్ని వైపుల నుండి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు ప్రశంసలు వచ్చాయని 102 డిగ్రీల జ్వరం ఉన్నా వీటిని లెక్కచేయకుండా, ఎవరికి చెప్పకుండా రాత్రింబవళ్లు సభ సక్సెస్ కోసం ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ ప్రయత్నించడం.సక్సెస్ గా జరిగిపోవడం కొందరికి కంటగింపుగా మారింది... ఇప్పటికే సోషల్ మీడియా వేదికగా బురద చల్లాలని కొందరు ప్రత్యర్థులు ప్రయత్నించినా ఆ పప్పులేమి ఉడకలేదు.మరోసారి కొందరు ఆయన ప్రత్యర్థులు ఫేక్ ఐడి తో విష ప్రచారానికి శ్రీకారం చుట్టారు.ఇటీవల ఒక హీరోను దుర్భాషలాడినట్లు దగ్గుపాటి ప్రసాద్ పై చిల్లర రాజకీయాలు నడిపే వాళ్ళు ప్రచారం చేయడం దానిని వెంటనే ఖండించడం వెంట వెంటనే జరిగిపోయాయి.పార్టీ కోసం కాకుండా వారిని వ్యక్తిగత ప్రయోజనాల కోసమే పనిచేసే ఒకరిద్దరూ నాయకులు మినహా అందరినీ కలుపుకొని పోవడంతో సభ పూర్తిస్థాయిలో సక్సెస్



అయిందని దగ్గుపాటి ప్రసాద్ తెలుగుదేశం పార్టీలో అజాతశత్రువుగా.బలమైన నాయకునిగా ప్రజల మన్ననలు పొందుతుండడంతో కొందరు నాయకులు ఓర్వలేక ఆయనపై కక్ష కట్టారు.అందుకు ఓజి సినిమా వేదికైందని పవన్ కళ్యాణ్ ను ప్రశంసలతో ముంచేత్తుతున్నట్లు.మరో హీరోను కించపరిచినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేరుతో ఫేక్ ఐడిలు సృష్టించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా పోస్టులు పెట్టార ఆవేదన చెందారుఆ హీరో అభిమానులను రెచ్చగొట్టి, దగ్గుపాటి. హీరో అభిమానుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేశారు.దీనిపై దగ్గుపాటి వర్గం పోలీసులకు ఫిర్యాదు చేసింది... పోలీసులు సీరియస్ ప్రశాంతంగా ఉన్న అనంతపురంలో అలజడులు సృష్టిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు పోలీసులుసిద్ధమయ్యారు.శాంతిభద్రతలకు ఏమాత్రం విఘాతం కలిగించినా. ఉపేక్షించని మన జిల్లా ఎస్పీ జగదీష్ ఫేక్ ఐడీలను సృష్టించి సోషల్ మీడియాలో తప్పుగా పోస్టులు చేసేవారిని కఠినంగా శిక్షించాలని నగర ప్రజలు కోరుతున్నారు.అధికారంలో తెలుగుదేశం పార్టీ ఉన్నా ఏ మాత్రం భయపడకుండా.ఒక ఎమ్మెల్యే పై ఏమాత్రం భయం భక్తి లేకుండా పోస్టులు పెట్టడం ఏమిటని తెలుగుదేశం వర్గాలు విస్తుపోతున్నాయి.నిందితులపై నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తే తప్ప, ఈ ఫేక్ ప్రచారాన్ని అడ్డుకోవడం సాధ్యం కాదు

## లక్కిరెడ్డిపల్లె మండల రైతు బజార్ ఏర్పాటుకు నూతన శ్రీకారం



**ఏడి త్యాగరాజుతో కలసి మార్కెట్ యార్డ్ ను పరిశీలించిన మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్ .ఎం. డి షఫీ**

**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 25 :** లిలక్కిరెడ్డిపల్లె మండలం లో రామపురం రోడ్డు మార్గంలో మార్కెట్ యార్డ్ లో నూతన రైతు బజారు ఏర్పాటు కోసం శ్రీకారం చుట్టుతో స్థలం పరిశీలించారు. మండలంలో 16 గ్రామ పంచాయతీలో దృష్టిలో పెట్టుకొని 174 పల్లెల ప్రజలు , రైతుల, రైతులు ,పండించిన , కూరగాయలు, మార్కెట్ తీసుకొని పోవడం కోసం, రాత్రి వేళల్లో, చీకట చీకట్లో, ప్రమాదకరమైన, సంఘటన జరుగుతూ గిట్టుబాటు ధర లేనందున అర్ధరాత్రి సమయంలో దూర ప్రాంతం పోలేక, దళారీ వ్యవస్థ ద్వారా రైతుకు నష్టం కలుగుతుందని పూర్తిగా ఆలోచించేసి రాష్ట్ర మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి దృష్టికి తీసుకొని పోగా వెంటనే దగ్గరుండే మండలకు మార్కెట్ యార్డ్ నందు వెంటనే నూతన రైతు బజారుకు శ్రీకారం చుట్టాలని ఆదేశాలు జారీ చేయగా గురువారం ఏడి త్యాగరాజు తో కలిసి మార్కెట్ యార్డ్ ను నూతన రైతు బజార్ ఏర్పాటుకు స్థల పరిశీలనలో మార్కెట్ యార్డ్ చైర్మన్ డాక్టర్ ఎస్. ఎం. డి షేక్ షఫీ నాయక్ స్థలం పరిశీలన చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ 1985 నుండి కన్నీవెరిగిన తీరులో రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఎప్పుడు లేని విధంగా లక్కిరెడ్డిపల్లి టౌన్ నందు రైతులకు అందుబాటులో తీసుకొస్తున్న , రైతు బజార్ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. మరొక సంతోషకరమైన



విషయం ఏంటంటే మన ఊరులో మన ఊరు సంత అక్టోబర్ 7 నుండి పశువుల సంత జరుపుటకు ముమ్మరంగా ఏర్పాటుకు సిద్ధమవుతూ, వచ్చిన ప్రతి ఒక్క వ్యాపారస్తులకి మౌలిక వసతులు ఏర్పాటు కోసం, స్థల పరిశీలన, చేస్తూ, జివాలు వ్యాపారస్తులకు, ఎటువంటి , రుసుము చెల్లించిన, అవసరం లేదు , రెండు మూడు నెలల వరకు, పూర్తి ఉచితంగా, రైతు బజార్లో, మన ఊరు సంతలో, పాల్గొనవచ్చని , వ్యాపారస్తులకు ఇబ్బందులు ఎదురు కాకుండా చర్యలు తీసుకోవాలని ఏడి త్యాగరాజు కు చైర్మన్ డాక్టర్ ఎస్.ఎండి షఫీ నాయక్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లికార్జున నాయుడు, మస్తాన్, మహమ్మద్ అలీ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అల్లూరి: 10 ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తు



**అల్లూరి జిల్లా :** 2025 -26 విద్యా సంవత్సరానికి సంబంధించి సార్వత్రిక విద్యాపీఠం దూరం విద్యా విధానం ద్వారా పదవ,తరగతి ఇంటర్లో ప్రవేశాలకు ఆసక్తిగల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని డీఈఓ, పి. బ్రహ్మాజీ రావు బుధవారం తెలిపారు. రూ,200 లేటు ఫీస్ తో వచ్చే నెల 31వ తేదీలోగా, WWW, appopens school, ap gov in వెబ్సైట్లో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన ముద్దినేని వడ్డెపల్లె కు చెందిన వీర్ల రాజుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి నివాళి



**సంబేపల్లి సెప్టెంబర్ 25 :** సంబేపల్లె మండలం నారాయణ రెడ్డిగారిపల్లె గ్రామం ముద్దినేనివడ్డెపల్లె కు చెందిన గ్రామ పంచాయితీ వార్డు సభ్యుడు వీర్ల పెద్ద రమణయ్య కుమారుడు రాజు (28) గురువారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతిచెందారు.స్థానిక నాయకుల ద్వారా సమాచారం అందుకున్న వైఎస్ ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి గురువారం మధ్యాహ్నం ముద్దినేనివడ్డెపల్లెలో వీర్ల రాజు భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించారు.అతని మృతిపట్ల సంతాపం తెలిపి వారి కుటుంభ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు.వారి కుటుంభానికి తోడుగా వుంటామన్నారు.డిసిసిబి మాజీ డైరెక్టర్ సేన్ వెంకట్రామి రెడ్డి, నియోజక వర్గ బిసి సెల్ కన్వీనర్ నాగరాజు యాదవ్, బిసి నాయకుడు శివశంకర్ యాదవ్,శ్రీనివాసులు తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

## ఎమ్మెల్యే అమిలినేని చొరవతో చురుగ్గా సాగుతున్న పోలేపల్లి బీటీ రోడ్డు పనులు





**కళ్యాణ్ దుర్గం :** వేపులపర్తి క్రాస్ నుంచి పోలేపల్లి వరకు 4 కిలోమీటర్లు 1.20 కోట్లతో తారు రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఎన్నో ఏళ్లుగా గుంతల మయమైన రోడ్డుతోనే నానా అవస్థలు పడ్డ పలు గ్రామాల ప్రజలకు ఎమ్మెల్యేగా అమిలినేని సురేంద్ర బాబు రావడంతో పరిస్థితి మారిపోయింది.. ఎన్నికల సమయంలో ప్రతి గ్రామంలో పర్యటించిన అమిలినేని సురేంద్ర బాబు వీటన్నింటిని గుర్తుంచికుని గెలిచిన వెంటనే ప్రతి గ్రామానికి రోడ్లు వేయించాలనే సంకల్పంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచే కాకుండా నాబార్డు ద్వారా కూడా ప్రయత్నాలు చేసి రోడ్లకు నిధులు తీసుకువచ్చారు. బ్రహ్మసముద్రం మండలం వేపులపర్తి క్రాస్ నుంచి పోలేపల్లి గ్రామం వరకు 4 కిలోమీటర్ల రోడ్డు నాబార్డు ద్వారా 1.20 కోట్ల రూపాయల నిధులతో తారు రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు తారు రోడ్డు పనులు శరవేగంగా, చురుగ్గా సాగుతున్నాయి.దీంతో మరి కొన్ని రోజుల్లో ఈ ప్రాంతంలోని గ్రామాల ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు తొలగిపోనున్నాయి.దీంతో సమీప గ్రామ ప్రజలు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు కుకృతజ్ఞతలు తెలుపుతున్నారు.

## నందలూరులో స్వచ్ఛత ఈ సేవ కార్యక్రమం



**నందలూరు సెప్టెంబర్ 25 :** ప్రతి ఒక్కరూ తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నందలూరు ఎంపీడీవో రాధాకృష్ణ, నాగిరెడ్డిపల్లి మేజర్ గ్రామ సర్పంచ్ జంబు సూర్య నారాయణలు పిలుపునిచ్చారు. గురువారం స్వచ్ఛత ఈ సేవలో భాగంగా అధికారులు, నాయకులు, కార్మికులు కలిసి రహదారులు శుభ్రం చేశారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులకు ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది వైద్యపరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. రోడ్లపై మురికినీరు వదలరాదని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్తబండ్లలో వేయాలని సూచించారు. పరిశుభ్రతతోనే పరిపూర్ణ ఆరోగ్యం లభిస్తుందన్నారు.

## వారాహి దేవి అలంకరణలో పెద్దమ్మతల్లి.





**యాడికి :** యాడికి శ్రీ. పెద్దమ్మ తల్లికి నాలుగవ రోజు దసరా శరన్న వరాత్రులలో భాగంగా శ్రీ పెద్దమ్మ తల్లికి వారాహి దేవి అలంకరణ మరియు ప్రత్యేక హెూమ కార్యక్ర మం యాడికి శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో చాలా ఘనంగా నిర్వహిం చారు ఈ కార్యక్రమానికి బొంబాయి రమేష్ నాయుడు సతీమణి ఎంపీపీ ఉమాదేవి కుమారు డు కళ్యాణ్, ఎం.పీ.టీ.సీ వెంకట్ నాయుడు తదితరులు పూజా కార్యక్రమం పాల్గొన్నారు.

## ధర్మాజీగూడెంలో ఏర్పడ్డ బూతులను సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి





**ఏలూరు జిల్లా** :ఏలూరు చింతలపూడి ప్రధాన రహదారిలో ధర్మాజీ గూడెం లక్ష్మీనారాయణ ఎదురుగా పడిన గోతులోకి దిగిన బస్సు ఒక్కసారిగా ఆగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు రహదారి మధ్యలో బస్సు నిలిచిపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది కోతులలో పడి నిలిచిపోయిన బస్సును బయటకు తీసేందుకు ప్రయాణికులు ప్రజలు ఇబ్బందులు పడ్డారు. పోలీస్ స్టేషన్ వరకు సంబంధిత అధికారులు రోడ్లు వేయించాలని లేనియెడల చాలామంది ప్రయాణికుల ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## పి ఎం స్వనిధి 2.O లోక కళ్యాణ్ మేళా పథకము ను సద్వినియోగం చేసుకోండి

### రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి






**రాయచోటి సెప్టెంబర్ 25 :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పి ఎం స్వనిధి 2.O లోక కళ్యాణ్ మేళా పథకము ను సద్వినియోగం చేసుకోవా లని రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం రాయచోటి మెప్మా కార్యాలయం నందు వీధి విక్రయదారులకు శ్రీయుత జిల్లా పథక సంచాలకులు మెప్మా అన్నమయ్య అధ్యక్షతన అవగాహనా కార్యక్రమము నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాయచోటి నియోజకవర్గ టిడిపి నాయకులు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వము ప్రవేశ పెట్టిన పి ఎం స్వనిధి 2.O లోక కళ్యాణ్ పథకము ద్వారా వీధి విక్రయదారులు,చిన్న వ్యాపారాలు చేసుకొను ఈ పథకం ను సద్వినియోగం చేసుకోవాలన్నారు.. లబ్ది దారులు మరియు కుటుంబ సభ్యులు ఈ పథకము ద్వారా రూ.15 ల నుండి రూ.50 వేల వరకు ఋణాలు ఇవ్వడము జరుగుతుందని, మొదటి విడత మునుపు ఉన్న రూ.10 వేల నుండి రూ.15 వేలు, రెండవ విడత రూ.20 వేల నుండి రూ.25 వేల వరకు మరియు మూడవ విడత రూ.50 వేల వరకు పెంచినట్లు తెలిపినారు.ప్రధానమంత్రి జన శ్రీబీమా యోజన,ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన ,ఒక దేశం ఒక రేషన్ కార్డు , జనని సురక్ష యోజన, పీఎం మాతృ వందన యోజన, పథకంలో పొందవచ్చును అని తెలిపారు అర్హులైన వీధి విక్రయదారులు వీటిని సద్వినియోగం చేసుకోనవలెనని సూచించినారు. అర్హత మేరకు వెంటనే ఋణాలు మంజూరు చేయాలని బ్యాంకులను కోరినారు.ప్రతి చిరు వ్యాపారి ఈ పథకం క్రింద నమోదు అయ్యేలా మెప్మా అధికారులు సిబ్బంది పని చేయాలన్నారు. అతి తక్కువ ప్రీమియం తో కేంద్ర ప్రభుత్వము అందిస్తున్న జె బి వై మరియు సురక్ష భీమా యోజన పథకాలలో నమోదు చేసుకొనవలెనని సూచించినారు.వడ్డీ వ్యాపారస్తుల నుండి విముక్తి పొంది బ్యాంకుల ద్వారా మాత్రమే 2.O ద్వారా ఋణం పొంది సక్రమ వాయిదా పద్దతి లో చెల్లించి ప్రభుత్వము అందించే అన్ని రాయితీలను పొందగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెప్మా పిడి శ్రీమతి లక్ష్మీ,ఎల్ డి ఎం ఆంజ నేయులు,మెప్మా అధికారులు,సిబ్బంది, సభ్యులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల దారికి స్వంత నిధులతో మరమ్మతులు చేయించిన డాక్టర్ వివేక్





**అనంతపురం :** పెద్దగూడూరు మండలంలోని జూనియర్ కళాశాల విద్యార్థులు బురదలో వెళ్తుంటే చూసి చలించిపోయిన డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ఆదేశాలతో మరమ్మతులు చేయించిన మండల ఇన్చార్జి బానోతు దేవేందర్ డాక్టర్ వివేక్ కు ధన్యవాదాలు తెలిపి జేజేలు పలికిన విద్యార్థులు పెద్ద గూడూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల రహదారి బురద మయంగా ఉండడంతో విద్యార్థులు అనేకవస్థలు పడుతూ బురదలోనే కళాశాలకు వెళ్లవలసి వస్తుందని విద్యార్థులు అందరూ డి ఎస్ ఎఫ్ ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ కు విన్నవించగా తక్షణమే ఆ సమస్యను నేను పరిష్కరిస్తానని చెప్పి రహదారి మరమ్మత్తులు చేయించారు. గురువారం ఆ సంఘం మండల ఇన్చార్జి డాక్టర్ వివేక్ ఆదేశాలతో బానోత్ దేవేందర్ అధ్వర్యంలో రహదారి మరమ్మత్తులు చేయించారు.ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థులకు ఏ కష్టం వచ్చినా ఏ ఆపద వచ్చిన నిరంతరం డిఎస్ఎఫ్ఐ సంఘం అండగా ఉంటుందని, జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ ఎల్లప్పుడూ అండగా ఉండాలని తెలిపారు.ఎలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, ఆ సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకుపోయే విధంగా కృషి చేస్తామని, ఒకవేళ ప్రభుత్వం పరిష్కరించకపోతే మా వంతుగా మేము పరిష్కరిస్తామని వారు తెలిపారుఅడగగానే రహదారి మరమ్మత్తులు చేయించిన డిఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వివేక్ కి విద్యార్థులు లోకమంతా జేజేలు పలికారు అదేవిధంగా జూనియర్ కళాశాలకు వసతిగృహం సైతం ఏర్పాటు చేసే విధంగా డిఎస్ఎఫ్ఐ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలోడి ఎస్ ఎఫ్ ఐ మండల నాయకులు వీరేష్, కొర్ర నవీన్,హరి,జగన్,గణేష్ తదితరులు పాల్గొన్నారు

## జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించిన ... కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్





**కర్నూలు :** బాగా పని చేయాలి... పెండింగ్ కేసులు తగ్గించాలి. కేసుల చేధనకు టెక్నాలజీని వినియోగించాలి. రౌడీషీటర్స్ కదలికల పై గట్టి నిఘా ఉంచాలి. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు గట్టిగా పని చేస్తూ పెండింగ్ కేసులు తగ్గించాలని జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు. ఈ సంధర్బంగా గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో నేర సమీక్షా సమావేశం నిర్వహించి పోలీసు అధికారులతో మాట్లాడారు. ప్రతి కేసు వివరాలను ఎప్పటికప్పుడు సిసిటిఎన్ ఎస్ లో నమోదు చేయాలన్నారు. గ్రేవ్ ప్రాపర్టీ కేసులు, హత్య కేసుల గురించి ఆరా తీశారు. కేసుల చేధన కు టెక్నాలజీ ఉపయోగించాలన్నారు.బేసిక్ పోలీసింగ్ పాటించాలన్నారు.జీరో ఎఫ్ ఐ ఆర్, ఈ ఎఫ్ ఐ ఆర్ , ఈ - సాక్ష్య యాప్ ను బాగా వినియోగించాలన్నారు. అర్హత ఉన్న కేసులను మాత్రమే లోక్ అదాలత్ లో పరిష్కారం అయ్యే విధంగా ఉంచాలన్నారు. రౌడీ షీటర్స్ కదలికలపై గట్టి నిఘా ఉంచాలన్నారు. కేసుల చేధన ను వేగవంతం చేసేందుకు త్వరలో ప్రతి సబ్ డివిజన్ కి ఒక డాగ్ స్క్వా డ్ టీం, జాగీలాలను, క్లూస్ టీం ను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మహిళల పై జరిగే నేరాలను తీవ్రంగా పరిగణించాలన్నారు. 60 రోజులలోపు చార్జ్ షీట్ ధాఖలు చేయాలన్నారు. ప్రాముఖ్యత ఉన్న కేసులను డిఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు మానిటరింగ్ చేయాలన్నారు. నిందితులకు శిక్షలు పడేందుకు కృషి చేయాలన్నారు.రాష్ట్ర డిజిపి చీఫ్ ఆఫీసు నుండి వచ్చిన ఉత్తర్వుల మేరకు సెప్టెంబర్ 29 నుండి అక్టోబర్ 26 వరకు 4 వారాలపాటు రోడ్డు భద్రత పై స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.ముఖ్యంగా నేషనల్ హైవే, స్టేట్ హైవేలలో రాంగ్ రూట్, రాంగ్ పార్కింగ్ , డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ , నో హెల్మెట్ డ్రైవింగ్ చేసేవారిని గుర్తించి కేసులు నమోదు చేయాలన్నారు.రోడ్డు ప్రమాదాలు జరగకుండా తెల్లవారు జామున 3 నుండి 6 గంటల వరకు వాహనాలను నిలిపి స్టాప్ వాష్ అండ్ గో కార్యక్రమాలు నిర్వహించాల న్నారు.స్పీడ్ బ్రేకర్స్ కు మార్కింగ్ లేకపోవడం,గుంతలు ఉన్నచోట రాత్రి వేళలో రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అటువంటి సమాచారాన్ని ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులు పంపిస్తే రోడ్డు రవాణా శాఖ వారికి ఆ సమాచారం అందిస్తామన్నారు. స్పీడ్ బ్రేకర్స్ కు వైట్ బార్డర్ మార్కింగ్ , మలుపుల వద్ద బ్లింకర్స్ , రేడియం స్టిక్కర్స్ వేయించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. గస్తీలు తిరిగేటప్పుడు మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ పరికరంతో అనుమానితుల వేలిముద్రలను సేకరించాలన్నారు.అరెస్టు చేసిన తర్వాత కూడా నిందితుల వేలిముద్ర లను సేకరించాలన్నారు. అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా సంఘటనలు జరిగే అవకాశం ఉన్నచోట పీడి యాక్ట్ లు నమోదు చేయాలన్నారు.హైవే పెట్రోలింగ్ వాహనాల పోలీసులు అలసత్వం వహించకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఏదైనా సంఘటనలు జరిగినప్పుడు, సమాచారం అందినప్పుడు త్వరగా స్పందించాలన్నారు. హైవే పెట్రోలింగ్ వాహనాలు ఒకే చోట నిలపకుండా మూవింగ్ చేస్తూ ఉండాలన్నారు.అనంతరం గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ నేర సమీక్ష వేశంలో లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు, డిఎస్పీలు బాబు ప్రసాద్ , వెంకట్రామయ్య , భార్గవి, సిఐలు , ఎస్సైలు, పాల్గొన్నారు

## 6400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

**ఆదోని ప్రతినిధి:** అనంతరం ఎమ్మిగనూరు సర్కిల్ నందు ధర్నా ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి DSF రాష్ట్ర నాయకుడు ధనాపురం ఉదయ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు కళాశాలలో చదువుతున్నారు. కానీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు విడుదల చేయలేని పరిస్థితి, రాష్ట్రం లో ఏర్పడింది.. పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేకపోతే విద్యార్థులు చదువుకునేది ఎలా...?? ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని తక్షణమే 6,400 కోట్ల రూపాయలు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని,అలాగే PG చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థి కు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు ఇవ్వాలి అని, డి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము.... తక్షణమే పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయలేకపోతే రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ కార్యాలయాలను ముట్టడించేందుకు డి.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థుల అంత కలుపుకొని ఆందోళన కార్యక్రమాలకు దిగుతామని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తున్నాము.... ఈ కార్యక్రమంలో డి.ఎస్.ఎఫ్ నాయకులు డివిజన్ అధ్యక్షుడు నవీన్ మండల అధ్యక్షుడు వర్మ కిరణ్ సుకుమార్ సాయి రాజ్ కుమార్ చరణ్ తదితరులు కలవడం జరిగింది.




## కొప్పుల లక్ష్మయ్య మృతదేహానికి నివాళులర్పించిన

### మండల ఇంచార్జ్ యనమల మధన్ మోహన్



**లక్కిరెడ్డిపల్లి సెప్టెంబర్ 25 :** లక్కిరెడ్డిపల్లి మండలం డి రామాపురం చెందిన టిడిపి సీనియర్ కార్యకర్త కొప్పుల లక్ష్మయ్య నిన్న మధ్యాహ్నం సొంత పనులు నిమిత్తం కడప నుండి తన సొంత గ్రామానికి ద్విచక్ర వాహనంలో వస్తున్నాం ద్విచక్ర వాహనంలో వచ్చేటప్పుడు గువ్వల చెరువు ఘాట్ రోడ్లో లారీ బ్రేక్ ఫెయిల్ అయ్యి బోల్తాపడటంతో అక్కడికక్కడే మరణించడం జరిగింది. టిడిపి సీనియర్ కార్యకర్త కొప్పుల లక్ష్మయ్య మరణ వార్త తెలుసుకున్న లక్కిరెడ్డిపల్లి మండలం ఇంచార్జ్ యనమల మదనమోహన్ వారి స్వగృహానికి వెళ్లి పార్థవదేవానికి పూలమాలవేసి నివాళులర్పించి, కుటంబ సభ్యులును పరామర్శించి తెలుగుదేశం పార్టీ వారి కుటుంబ సభ్యులకు అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు గ్రామస్తులు తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు .

# ప్రజా సమస్యల పరిష్కారానికే తొలి ప్రాధాన్యత

**కర్నూలు నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**
**డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి విశేష స్పందన**
**వంద శాతం వీధి దీపాలు మరమ్మత్తులు**



**కర్నూలు :** నగర ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికే తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అన్నారు. గురువారం నగరపాలక కార్యాలయంలో 'డయర్ యువర్ కార్యక్రమాన్ని నిర్వహించగా, ప్రజల నుండి విశేష స్పందన లభించింది. వివిధ ప్రాంతాల నుండి 41 ఫిర్యాదులు అందుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. నగరంలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని, రహదారుల, డ్రైనేజీ కాలువల వంటి మౌలిక వసతుల కల్పన పనులు నిధుల లభ్యత బట్టి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామన్నారు. ప్రత్యామ్నాయంగా డబ్ల్యూబియం రహదారుల నిర్మాణానికి కృషి చేస్తామని, అసంపూర్తిగా ఉన్న పనులను సైతం ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. వీధి దీపాలు వంద శాతం ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. పారిశుద్ధ్య పనులను ఎలాంటి ఇబ్బందీ లేకుండా చూస్తున్నామని పేర్కొన్నారు. తాగునీటి సరఫరా మెరుగుపరుస్తామని, వీలైనంత వరకు పగటిపూట సరఫరా చేసేందుకు కృషి చేస్తామని చెప్పారు. కుక్కల బెడద నివారణకు చర్యలు తీసుకుంటున్నామని, ఉన్నత న్యాయస్థానం నుండి త్వరలో శాశ్వత పరిష్కారానికి ఆదేశాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మేనేజర్ చిన్నరాముడు, ప్రజారోగ్య అధికారి డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇంచార్జీ ఎస్ఈ శేషసాయి, ఎంఈ మనోహర్ రెడ్డి, ఆర్ఓ జునైద్, డిసిసి వెంకటరమణ, సూపరింటెండెంట్లు సుబ్బన్న, మంజూర్ బాష, మధు, తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదుల వివరాలు:

1. ఎఫ్సిఐ కాలనీ, పార్థసారథి నగర్లో వీధి దీపాల మరమ్మత్తులు చేసి, రహదారిపై గుంటలను పూడ్చాలని స్థానికుడు కృష్ణమూర్తి విన్నవించారు.
2. సుంకేసుల రోడ్డులోని బికే సింగ్ అపార్ట్మెంట్ వద్ద రహదారి నిర్మాణం చేపట్టాలని స్థానికుడు ఆశోక్ కోరారు.
3. 4వ తరగతి కాలనీలో రహదారి నిర్మించాలని అరుణ్ కుమార్ సూచించారు.
4. కండేరి వీధిలో మున్సిపల్ స్థలాన్ని కబ్జా చేస్తున్నారని, చర్యలు తీసుకోవాలని సురేష్ విన్నవించారు.
5. 29వ వార్డు కృష్ణప్రియ నగర్ నందు మంజూరు అయిన రహదారిని నిర్మించాలని స్థానికుడు యస్.కే. శ్రీనివాసరావు కోరారు.
6. వెంకటాద్రి నగర్లో డబ్ల్యూబియం రహదారిని నిర్మించాలని హుస్సేన్ విన్నవించారు.
7. వై.జంక్షన్ సమీపంలోని వాసవి నగర్లో ఖాళీ స్థలంలో పిచ్చి మొక్కలు తొలగించాలని గోవింద్ రెడ్డి తెలిపారు.
8. బృందావన్ నగర్లో వీధి దీపాలు ఏర్పాటు చేసి, చెత్త సకాలంలో సేకరించాలని మహ్మద్ హక్ కోరారు.
9. సంతోష్ నగర్ పంచముఖి-1లో తాగునీటి సరఫరా మెరుగుపరచి, రహదారి నిర్మించాలని మురళీధర్ గౌడ్ విన్నవించారు.
10. 4వ తరగతి ఉద్యోగుల కాలనీలో పూడికతీత పనులు చేపట్టి, కుక్కల బెడద తగ్గించాలని శేషనాగన్న తెలిపారు.
11. సంతోష్ నగర్లో స్పీడ్ బ్రేకర్ అధిక ఎత్తుతో నిర్మించారని, దానిని తొలగించాలని రమణారావు కోరారు.
12. 4వ తరగతి కాలనీలో ఆంజనేయస్వామి ఆలయం సమీపంలో రహదారి నిర్మించాలని భీమ్లా నాయక్ విన్నవించారు.
13. రామచంద్ర నగర్లో అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని, తాగునీటి సరఫరా మెరుగుపరచాలని శ్రీరామ్ కోరారు.
14. మైత్రి హోమ్స్లో తాగునీటి సమస్య పరిష్కారానికి పైప్లైన్ వేయాలని నరసింహ విన్నవించారు.
15. ధర్మపేట సచివాలయ సమీపంలో ప్రైవేట్ వ్యక్తులు తిరుగుతున్నారని కిరణ్ మయ్ ఫిర్యాదు చేశారు.
16. అరుణా నగర్లో డ్రైనేజీ కాలువ నిర్మించాలని వేణుగోపాల్ కోరారు.
17. మమత నగర్ ఎల్కూరు బంగ్లా ప్రాంతంలో మురుగు నీటి కాలువ నిర్మించాలని చంద్రశేఖర్ విన్నవించారు.
18. గణేష్ నగర్ ఆటో స్టాండ్ వద్ద తాగునీటి సరఫరా పగటి పూట ఇవ్వాలని వెంకటేష్ కోరారు.
19. ప్రకాష్ నగర్లో రహదారి దాటటానికి ఇబ్బందిగా ఉందని, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని బి. శ్రీనివాసరావు తెలిపారు.
20. పుష్పరాజ్ ఫంక్షన్ హాల్ సమీపంలో శ్రీరామ రెసిడెన్సీ వీధి నందు దీపాలను మున్సిపల్ నిర్వహణలోకి తీసుకోవాలని సిద్దప్ప విన్నవించారు.
21. ఇందిరాగాంధీ నగర్లో వీధి దీపాలు ఏర్పాటు చేసి, ప్యాచ్ వర్కులు చేయాలని ఈశ్వరయ్య కోరారు.
22. గణేష్ నగర్లో తాగునీటి సరఫరా పగటి పూట అందించాలని నిర్మల తెలిపారు.
23. ప్రకాష్ నగర్లో ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు తొలగించి, రహదారి మరమ్మత్తు చేయాలని అర్షియా విన్నవించారు.
24. సమత నగర్లో సిసి రహదారి నిర్మించాలని యశ్వశీ కోరారు.
25. శ్రీనివాస నగర్లో సీసీ రహదారి నిర్మించాలని సతీష్ శర్మ విన్నవించారు.
26. గణేష్ నగర్లో తాగునీటి సరఫరా సమయం పెంచాలని సావిత్రి తెలిపారు.
27. జొహరపురం రోడ్డు చంద్రశేఖర్ నగర్ పార్కును అన్యాక్రాంతం చేస్తున్నారని, చర్యలు తీసుకోవాలని రాంమోహన్ రెడ్డి విన్నవించారు.
28. వెంకటాద్రి నగర్, మణికంఠ హోమ్స్ నందు రహదారులు నిర్మించాలని వెంకటరమణ కోరారు.
29. సంపత్ నగర్లో రహదారిపై వాహనాలు, టైర్లు అడ్డంగా ఉన్నాయని కిరణ్ రాజ్ ఫిర్యాదు చేశారు.
30. షరీన్ నగర్లో రహదారి నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలని నాగమద్దలేటి విన్నవించారు.
31. షరీన్ నగర్లో స్థంభం మార్చాలని రామకృష్ణ కోరారు.
32. బాలాజీ నగర్లో సచివాలయ సిబ్బంది అందుబాటులో లేరని, సిబ్బంది వివరాల డిస్ప్లే ఏర్పాటు చేయాలని అహ్మద్ విన్నవించారు.
33. న్యూ ఎన్జీవో కాలనీలో 20 రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదని సత్యప్రకాష్ తెలిపారు.
34. ఎఫ్సిఐ కాలనీలో రహదారి నిర్మాణం చేపట్టి, తాగునీటి ట్యాంకర్లను పంపించాలని శ్రీధర్ కోరారు.
35. రాంనగర్లో మంజూరైన రహదారి నిర్మించాలని జబ్బార్ విన్నవించారు.
36. సంతోష్ నగర్, పంచముఖి నగర్లో రహదారి నిర్మించాలని అయ్యన్న కోరారు.
37. గీత నగర్లో రహదారి పక్కన పిచ్చి మొక్కలు తొలగించాలని సుధాకర్ రెడ్డి తెలిపారు.
38. సంపత్ నగర్లో తాగునీటి సమస్యతో పాటు వాహనాలు అడ్డంగా ఉన్నాయని గంగాధర్ రెడ్డి విన్నవించారు.
39. జొహరపురం రోడ్డులో వీధి దీపాలు ఏర్పాటు చేయాలని నరేందనాథ్ రెడ్డి కోరారు.
40. పాత బస్టాండ్ సాయిబాబా ఆలయం వద్ద వీధి దీపాలు ఏర్పాటు చేయాలని సత్యనారాయణ విన్నవించారు.
41. ముజఫర్ నగర్లో పూడికతీత పనులు చేపట్టాలని చిన్న వెంకటేశ్వర్లు కోరారు.

# పోతునూరు గ్రామంలో ఏకలవ్య విగ్రహ ఆవిష్కరణ

**ఏలూరు జిల్లా :** ఏలూరు జిల్లా చింతలపూడి మండలం పోతునూరు గ్రామం లక్ష్యసాధన తోనే అనుకున్న లక్ష్యాన్ని సాధించిన వ్యక్తి ఏకలవ్యుడని చాట్రాయి మండల విద్యాశాఖ అధికారి మాసగిరి శ్రీనివాస్ అన్నారు.పోతునూరు గ్రామంలో ఏకలవ్య విగ్రహ ఆవిష్కరణ పోతులూరు గ్రామంలో గ్రామంలోఏలూరు జిల్లా చింతలపూడి మండలం పోతునూరు గ్రామం లక్ష్యసాధన తోనే అనుకున్న లక్ష్యాన్ని సాధించిన వ్యక్తి ఏకలవ్యుడని చాట్రాయి మండల విద్యాశాఖ అధికారి మాసగిరి శ్రీనివాస్ అన్నారు. చింతలపూడి మండలం పోతునూరు గ్రామంలో ఏకలవ్యుడు విగ్రహాన్ని చాట్రాయి మండల విద్యాశాఖ అధికారి మాసగిరి శ్రీనివాసరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏకలవ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాసగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఎస్టి జాబితాకు చెందిన ఎరుకల కులానికి రిజర్వేషన్లు అన్యాయం జరుగుతుందని రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఎరుకల వృత్తిపరంగా కాకుండా చదువులోని ముందుండి అనుకున్న లక్ష్యాన్ని చేదించాలని ఆయన అన్నారు. యువత చెడు మార్గంలో నడవకుండా విద్యను అభ్యసించి అనుకున్న స్థాయికి చేరాలని ఆయన కోరారు. తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ మాసగిరి ఏసుబాబు మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ ఫలాలు అందరూ అందుకుని ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో



కైకలూరు సూపర్నెంట్ ఎంపీడీవో కాంద్రకొండ బాల శంకర్, ఆంధ్రప్రదేశ్ గిరిజన హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం వాకిలయ్య, ఆంధ్రప్రదేశ్ గిరిజన హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కూతాడి శ్రీనివాసరావు, గిరిజన హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ సాల అశోక్, గిరిజన హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బండి పెద్దిరాజు, గిరిజన హక్కుల రాష్ట్ర పరిరక్షణ సమితి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండి రాంబాబు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సాల మల్లేశ్వరరావు, పోతునూరు గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచ్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు. చింతలపూడి మండలం పోతునూరు గ్రామంలో ఏకలవ్యుడు విగ్రహాన్ని చాట్రాయి మండల విద్యాశాఖ అధికారి మాసగిరి శ్రీనివాసరావు గురువారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏకలవ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మాసగిరి శ్రీనివాసరావు అధ్యక్షతన బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ ఎస్టి జాబితాకు చెందిన ఎరుకల కులానికి రిజర్వేషన్లు అన్యాయం జరుగుతుందని రిజర్వేషన్ ఫలాలు అందరికీ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఎరుకల వృత్తిపరంగా కాకుండా చదువులోని ముందుండి అనుకున్న లక్ష్యాన్ని చేదించాలని ఆయన అన్నారు. యువత చెడు మార్గంలో నడవకుండా విద్యను అభ్యసించి అనుకున్న స్థాయికి చేరాలని ఆయన కోరారు. తాడేపల్లిగూడెం మున్సిపల్ కమిషనర్ మాసగిరి ఏసుబాబు మాట్లాడుతూ అంబేద్కర్ అందించిన రిజర్వేషన్ ఫలాలు అందరూ అందుకుని ముందుకు సాగాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కైకలూరు సూపర్నెంట్ ఎంపీడీవో కాంద్రకొండ బాల శంకర్, ఆంధ్రప్రదేశ్ గిరిజన హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగన్నాథం వాకిలయ్య, ఆంధ్రప్రదేశ్ గిరిజన హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కూతాడి శ్రీనివాసరావు, గిరిజన హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ సాల అశోక్, గిరిజన హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బండి పెద్దిరాజు, గిరిజన హక్కుల రాష్ట్ర పరిరక్షణ సమితి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండి రాంబాబు, పశ్చిమగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు సాల మల్లేశ్వరరావు, పోతునూరు గ్రామ సర్పంచ్, మాజీ సర్పంచ్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# కార్మిక బంధు ఎమ్మెల్యే జీఎంఆర్



**- మంబాపూర్ ఎస్వీఎస్ పరిశ్రమలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి 25 లక్షల నష్టపరిహారం**
**- యాజమాన్యంతో చర్చించి కుటుంబానికి నష్టపరిహారం అందజేత**



**పటాన్ చెరు :** కార్మిక నాయకుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి నియోజకవర్గంలోని కార్మికులకు అండగా నిలుస్తూ వారి భవిష్యత్తుకు అండగా నిలుస్తున్నారు. పొట్ట కూటికోసం కుటుంబాలను విడిచిపెట్టి దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి నియోజకవర్గంలోని వివిధ పరిశ్రమలలో దినసరి కూలీలుగా పని చేస్తూ ప్రమాదాల్లో మృతి చెందిన వారికి నేనున్నా అంటూ వారికి భరోసా అందిస్తున్నారు. తాజాగా గుమ్మడిదల మండలం మంబాపూర్ పరిధిలోని ఎస్వీఎస్ రెఫకంప్ పరిశ్రమలో దినసరి కూలీగా పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన అభిషేక్ (21) రెండు రోజుల క్రితం ప్రమాదవశాత్తు మృతి చెందాడు. కార్మికుడికి తగిన న్యాయం చేయాలని కోరుతూ మృతుడి కుటుంబ సభ్యులతో పాటు ఉత్తరాది రాష్ట్రాల సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యే జీఎంఆర్ ను కోరారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పరిశ్రమ ప్రతినిధులతో చర్చించారు. నిరుపేద కుటుంబం నుండి వచ్చిన మృతుడు అభిషేక్ కుటుంబానికి పూర్తిస్థాయిలో న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా అసంఘటితరంగ కార్మికులతో ప్రమాదకర విధులు అప్పగించడం పట్ల ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే జీఎంఆర్ సూచన మేరకు మృతుని కుటుంబానికి 25 లక్షల రూపాయల నష్టపరిహారంతో పాటు అంత్యక్రియలకు లక్ష రూపాయలు అందించేందుకు యాజమాన్యం అంగీకరించింది. ఈ మేరకు గురువారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో పరిశ్రమ ప్రతినిధులు, ఉత్తరాది సంక్షేమ సంఘం సభ్యుల సమక్షంలో మృతుని కుటుంబీకులకు 25 లక్షల రూపాయల నష్టపరిహారం చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ.. నియోజకవర్గ పరిధిలోని పరిశ్రమలలో విధులు నిర్వర్తిస్తున్న లక్షలాదిమంది అసంఘటితరంగా కార్మికుల సంక్షేమానికి యాజమాన్యాలు కట్టుబడి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజయ్ సింగ్, పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

# అందరికీ నమస్కారం వై రామాంజినేయులు రజక కార్పొరేషన్ డైరెక్టర్



**తాడపత్రి :** ఎమ్మెల్సీ శ్రీ సోము వీర్రాజు గారికి ధన్యవాదాలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రజక కార్పొరేషన్ ఏర్పాటు చేసిన వెంటనే రజక కార్పొరేషన్ చైర్మన్ శ్రీమతి సి సావిత్రి మేడం మరియు డైరెక్టర్ ఆధ్వర్యంలో రాజమండ్రిలో రజక ఆకాంక్ష సభ నిర్వహించడం జరిగింది. సభకు కేంద్ర రాష్ట్రమంత్రులు ఎంపీలు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు ప్రజాప్రతినిధులు హాజరై రజకులకు ఉన్నటువంటి సమస్యల పైన వారు రజకులకు భరోసా ఇవ్వడం జరిగింది రజక ఆకాంక్ష సభ వేదికగా చైర్మన్ గారు కూటమి ప్రభుత్వానికి ప్రజాప్రతినిధుల దృష్టికి రజకుల సమస్యలను వారి దృష్టికి తీసుకెళ్లారు రజకులు గత 50 సంవత్సరాలుగా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే విషయం మీద ప్రభుత్వాలకు విన్నవిస్తున్నారు చట్టసభల్లో మా గొంతు వినిపించాలని కూటమి ప్రభుత్వ పెద్దలను కోరడం జరిగింది కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యంగా ఉన్నటువంటి గౌరవనీయులు పెద్దలు ఎమ్మెల్సీ శ్రీ సోము వీర్రాజు గారు అసెంబ్లీలో రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే విషయంపై 14 రాష్ట్రలు నాలుగు కేంద్ర పాలిత ప్రాంతాలు ఎస్సీ రిజర్వేషన్ పొందుతున్నాయి తెలుగు రాష్ట్రాలలో కూడా రజకులను ఎస్సీ రిజర్వేషన్ జాబితాలో చేర్చే అవకాశాన్ని పరిశీలించాలని సభలో కోరడం జరిగింది. సోము వీర్రాజు గారికి రజక కార్పొరేషన్ తరపున ఆంధ్రప్రదేశ్ రజక సంఘాల తరపున సుబ్బరాయుడు నాగరాజు నాగమునయ్య ఓబులేసు మల్లీ రామకృష్ణ రజక సంఘ సభ్యులు ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేశారు


# పరిసరాలను ప్రతిసు ఒకరు పరిశుభ్రంగా ఉంచుకోవాలి




**ఏలూరు జిల్లా :** పరిసరాను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచు కోవాలని తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు తాటి అప్పారావు అన్నారు. ఏలూరు జిల్లా చింతలపూడి పట్టణంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న స్వచతహి సేవ2025కార్యక్రమంలో భాగంగా ఒక రోజు ,ఒక గంట ఒకే సమయం అనే థీమ్ క్రింద ప్రత్యేక శ్రమదానం కార్యక్రమం చింతలపూడి నగర పంచాయితీ కమిషనర్ రాంబాబుఆధ్వర్యంలో చింతలపూడి మిని బస్టాండ్ వద్దగురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, సచివాలయాల సిబ్బంది, కూటమి నాయకులు చింతలపూడిసోసైటి చైర్మన్ తిరిమిల్లి రామారావు,టిడిపట్టన కార్యదర్శి బోడా నాగభూషణం , నత్త రవికుమార్,సత్తిబాబు కూటమి నాయకులు మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గజలక్ష్మి దేవి అలంకరణలో యాడికి వాసవి కన్యకా పరమేశ్వరి





**యాడికి సెప్టెంబర్ 25:** యాడికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి శాలలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి శ్రీ గజలక్ష్మి దేవి అలంకారం ఘనంగా నిర్వహించారు శాస్త్రబద్ధంగా వేద పండితులచే షోడశోపచారాలు నిర్వహించి కోమాధి కార్యక్రమాలు శాస్త్రవేత్తంగా నిర్వహించారు పెద్ద ఎత్తున వచ్చిన భక్తాదులకు మహా మంగళహారతి అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు జై వాసవి, మాత జై జై వాసవి మాత అంటూ నినాదాలతో ఆలయ ప్రాంతమంతా మారుమోగింది పురాణాల్లోని కొన్ని ముఖ్యమైన విషయాలు ఏర్పాటు చేసి విజేతలకు బహుమతులు అందించడం జరిగింది.

# అనంతపురం జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఏడాదిన్నర చిన్నారి మృతి



**అనంతపురం ప్రతినిధి 25:** బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు వద్ద అంబేద్కర్ గురుకుల పాఠశాలలో ఏడాదిన్నర చిన్నారి ఆడుకుంటూ వేడి పాల పాత్ర లోకి పడి మృతిచెందింది సేవా సుప్రీం ఏజెన్సీ కింద పాఠశాలలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న కృష్ణవేణి అనే మహిళ కుమార్తె 17 నెలల అక్షిత ఆడుకుంటూ కిచెన్లోకి వెళ్లింది. విద్యార్థులకు పంపిణీ చేసేందుకు సిద్ధం చేసిన వేడి పాలను చల్లార్చడం కోసం డెక్ష ఫ్యాన్ కింద పెట్టిన పాలల్లోకి ప్రమాదవశాత్తూ పడి శరీరం మొత్తం కాలిపోయింది.ఆమె అరుపులు విని తల్లి వెంటనే బయటకు తీసి అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడి వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ చిన్నారి మృతి.విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ వంటశాల వద్ద నిర్లక్ష్యం గా వ్యవహరించిన వారిపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు మొత్తం ఘటన సీసీ కెమెరాల్లో రికార్డ్ అయింది.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

# వృత్తివిద్యా శిక్షణ మరియు అవగాహన వర్క్ షాప్ వల్ల పేద పిల్లలకు లాభం

**జిల్లా ఒసిడిఓ సుమతి**



**రాయచోటి సెప్టెంబర్ 25 :** రాయచోటి ఆదర్శ పాఠశాల 10, 11 మరియు 12 వ తరగతి విద్యార్థులను వృత్తి విద్యా శిక్షణ పరిశ్రమలలో తాత్కాలిక ఉద్యోగ అనుభవం లో భాగంగా ప్రధానోపాధ్యాయరాలు రేఖ మార్గ దర్శకం లో వృతి విద్యా శిక్షకురాలు టి సరిత (ఆటోమోటివ్ విభాగం) ఆధ్వర్యంలో ప్రత్యేకమైన పరిశ్రమను సందర్శించారు .రాయ చోటి పట్టణం నందు గల బజాజ్ ఆటో సంస్థ మరియు సర్వీస్ కేంద్రం మరియు యమహాఆటో సంస్థ మరియు సర్వీస్ కేంద్రం నందు పది రోజుల పాటు పిల్లలకు ఆటోమొబైల్, వాహనం సర్వీస్ ల పై అవగాహన కల్పించడం జరుగుతుంది. ఇందులో భాగంగా పిల్లలు వాటిని ఎలా బించాలి మరియు రిపేర్ వర్క్ ఎలా చేయాలి అనే అంశం పై అవగన పొందారు.ఇందులో భాగంగా ఐదవ రోజు జిల్లా జిసిడిఓ బి.సుమతి మరియు జిల్లా వృత్తి విద్యా సమన్వయకర్త లు ఆర్ కమలాకర్ మరియు సి యోగేష్ రెడ్డి సందర్శించారు. ఈ శిక్షణ వలన పిల్లలో కొత్త్ నం,ప్రేరణ, భవిష్యత్తు లక్ష్యాలపై స్పష్టత సొంత కాళ్ళ మీద నిలబడే పరిజ్ఞాన్ని పొందగలరని జిసిడిఓ తెలిపారు.ఇందుకు సహకరించి పిల్లలకు పరిజ్ఞాన్ని తెలిపిన సంస్థ యాజమాన్యాన్ని జిసిడిఓ అభినందించారు. భవిష్యత్తు లో ప్రభుత్వ పాఠశాల పిల్లలకు ఇలాగే మీరు సహకరించాలని కోరారు.

# రౌఫ్, ఫర్హాన్‌పై ఫిర్యాదు చేసిన బీసీసీఐ




దుబాయ్: ఆసియాకప్‌లో గత ఆదివారం సూపర్ ఫోర్ మ్యాచ్‌లో భాగంగా ఇండియా, పాకిస్థాన్ జట్లు తలపడిన విషయం తెలిసిందే.ఆ మ్యాచ్‌లో పాకిస్థాన్ ఆటగాళ్లు హరీస్ రౌఫ్, షాహిబ్జాద ఫర్హాన్ ప్రవర్తించిన తీరును భారత్ ఖండించింది. ఈ నేపథ్యంలో ఐసీసీ వద్ద అధికారికంగా ఫిర్యాదు నమోదు చేసింది. బుధవారం రోజున ఆ ఫిర్యాదు ఇచ్చినట్లు తెలుస్తోంది. ఐసీసీకి ఈమెయిల్ ద్వారా ఆ ఫిర్యాదు చేశారు. ఒకవేళ లిఖితపూర్వకంగా ఫర్హాన్, రౌఫ్‌లు ఆ ఆరోపణలను ఖండిస్తే అప్పుడు ఐసీసీ దీనిపై దర్యాప్తు చేపట్టే అవకాశాలు ఉన్నాయి. ఐసీసీ ఎలైట్ ప్యానెల్ రిఫరీ రిచీ రిచర్డ్సన్ ముందు ఆ ఇద్దరూ విచారణకు హాజరుకావాల్సి ఉంటుంది.పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కూడా ఐసీసీ ముందు కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌కు వ్యతిరేకంగా అధికారికంగా ఫిర్యాదు నమోదు చేసినట్లు తెలుస్తోంది. పెహల్గామ్ ఉగ్రవాద దాడిలో మరణించిన వారికి సంఘీభావంగా పాక్ ఆటగాళ్లతో కరచాలనం చేయలేదని కెప్టెన్ సూర్య పేర్కొన్న విషయం తెలిసిందే. సూర్య చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా ఉన్నట్లు పీసీబీ ఆరోపించింది.సెప్టెంబర్ 21వ తేదీన జరిగిన మ్యాచ్‌లో ఫీల్డింగ్ చేస్తూ బౌండరీ లైన్ వద్ద రౌఫ్ కొన్ని సంకేతాలు చేశాడు. చేతి వేళ్లతో 6-0 చూపిస్తూ, విమానాలు కూలినట్లు సంజ్ఞ చేశాడు. గిల్, అభిషేక్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు వారితో వాగ్వాదానికి దిగాడు. ఇదే మ్యాచ్‌లో హాఫ్ సెంచరీ చేసిన ఫర్హాన్.. సెలబ్రేషన్‌లో భాగంగా తన బ్యాట్‌తో గన్ ఫైరింగ్ చేస్తున్నట్లు ఫోజు పెట్టాడు. ఐసీసీ ముందు ఆ ఇద్దరు ప్లేయర్లు వివరణ ఇవ్వకుంటే వాళ్లు ప్రవర్తనా నియమావళి కింద శిక్ష ఎదుర్కొనే అవకాశాలు ఉన్నాయి.ఏషియన్ క్రికెట్ కౌన్సిల్ చైర్మెన్ మోషిన్ నఖ్వీ కూడా బుధవారం తన ఎక్స్ అకౌంట్‌లో ఓ వీడియోను పోస్టు చేశాడు. క్రిస్టియానా రోనాల్డోకు చెందిన స్లో మోషన్ వీడియోను పోస్టు చేశారు. విమానం అకస్మాత్తుగా కూలుతున్నట్లు ఆ వీడియోలో రోనాల్డ్ సంకేతం ఇస్తాడు. రౌఫ్ కూడా ఇలాంటి సంజ్ఞ చేశాడు.

# ఫైనల్లో భారత్ బంగ్లాపై ఘన విజయం




దుబాయ్: ఆసియా కప్ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ భారత్ ఫైనల్లోకి దూసుకెళ్లింది. టోర్నీలో అపజయమెరుగని టీమ్‌ఇండియా ..మరో మ్యాచ్ మిగిలుండగానే ఫైనల్ బెర్తును ఖాయం చేసుకుంది. బుధవారం జరిగిన సూపర్-4 పోరులో భారత్ 41 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌పై ఘన విజయం సాధించింది. తొలుత టీమ్‌ఇండియా 20 ఓవర్లలో 168/6 స్కోరు చేసింది. అభిషేక్శ ర్మ(37 బంతుల్లో 75, 6ఫోర్లు, 5సిక్స్‌లు) ధనాధన్ అర్ధసెంచరీతో చెలరేగగా, హార్దిక్ పాండ్యా(38) ఆఖర్లో చెలరేగాడు. రిషాద్(2/27) రెండు వికెట్లు తీశాడు. లక్ష్యఛేదనలో బంగ్లా 19.3 ఓవర్లలో 127 పరుగులకు ఆలౌటైంది. సైఫ్ హసన్(51 బంతుల్లో 69, 3ఫోర్లు, 5సిక్స్‌లు) ఒంటరిపోరాటం జట్టును గెలిపించలేకపోయింది. కుల్దీప్‌యాదవ్ (3/18), బుమ్రా (2/18), వరుణ్ (2/29) జట్టు విజయంలో కీలకమయ్యారు.అభిషేక్ ధమాకా:టోర్నీలో సూపర్‌ఫామ్ మీదున్న అభిషేక్‌శర్మ మరోమారు అదరగొట్టాడు. ఆరు పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్న అభిషేక్..మళ్లీ వెనుదిరిగి చూసుకోలేదు. మరో మూడు బంతుల తేడాతో కీపర్ జేకర్ అలీ క్యాచ్ విడిచిపెట్టడంతో అభిషేక్‌కు రెండో సారి లైఫ్ వచ్చింది. మరో ఎండ్‌లో శుభ్‌మన్ గిల్ మంచి పరిణతి కనబరిచాడు. నసుమ్ నాలుగో ఓవర్‌లో వరుస బంతుల్లో గిల్ ఫోర్, సిక్స్‌తో విరుచుకుపడగా, తానేం తక్కువ కాదన్నట్లు అభిషేక్ బ్యాటు ఝులిపిస్తూ సిక్స్ కొట్టడంతో 21 పరుగులు వచ్చాయి. మరుసటి ఓవర్‌లో ముస్తాఫిజుర్‌కు సిక్స్‌తో స్వాగతం పలికిన అభిషేక్ మరో సిక్స్‌తో ఆకట్టుకున్నాడు. తన దూకుడును మరో స్థాయికి తీసుకెళుతూ ఈ యువ బ్యాటర్ నాలుగు ఫోర్లతో 17 పరుగులు పిండుకోవడంతో పవర్‌ప్లే ముగిసే సరికి టీమ్‌ఇండియా వికెట్ నష్టపోకుండా 72 పరుగులు చేసింది. బౌలింగ్ మార్పుగా వచ్చిన రిషాద్ హుస్సేన్ బౌలింగ్‌లో తొలి బంతిని ఫోర్‌గా బాదిన గిల్ మూడో బంతికి ఔటయ్యాడు. దీంతో తొలి వికెట్‌కు 77 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. ప్రమోషన్‌లో మూడో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన శివమ్ దూబే(2) తీవ్ర నిరాశపరిచాడు. స్పిన్నర్లను లక్ష్యంగా చేసుకుంటాడనుకున్న దూబే..రిషాద్ బౌలింగ్‌లో రెండో వికెట్‌గా వెనుదిరిగాడు. ఈ క్రమంలో అభిషేక్ 25 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్..అభిషేక్‌కు జతకలిశాడు. వీరిద్దరు ఇన్నింగ్స్ చక్కదిద్దుతారు అనుకున్న తరుణంలో ముస్తాఫిజుర్ 12వ ఓవర్‌లో అభిషేక్..రిషాద్ సూపర్ ఫీల్డింగ్‌తో రనౌట్ అయ్యాడు. ఇదే ఓవర్ ఆఖరి బంతికి సూర్య కూడా ఔట్ కావడంతో టీమ్‌ఇండియా 114కు నాలుగు వికెట్లు కోల్పోయింది. తిలక్‌వర్మ(5) ఇలా వచ్చి అలా వెళ్లిపోయాడు. శాంసన్ కంటే ముందు వచ్చిన అక్షర్‌పటేల్(10 నాటౌట్) జిడ్డుగా ఆడగా, ఉన్నంతసేపు హార్దిక్‌పాండ్యా ట్రేడ్‌మార్క్ షాట్లు ఆడటంతో టీమ్‌ఇండియాకు పోరాడే స్కోరు దక్కింది. తొలి 10 ఓవర్లలో 96 పరుగులు చేసిన టీమ్‌ఇండియా..బంగ్లా కట్టుదిట్టమైన బౌలింగ్‌తో చివరి 10 ఓవర్లలో 72 బంగ్లాకు ఆదిలోనే ఎదురుదెబ్బ తగిలింది. బుమ్రా వేసిన రెండో ఓవర్‌లో భారీ షాట్ ఆడబోయిన తంజిద్ హసన్ (1)..దూబేకు క్యాచ్ ఇచ్చి తొలి వికెట్‌గా ఔటయ్యాడు. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన పర్వేజ్‌తో కలిసి సైఫ్ హసన్..భారత బౌలర్లను దీటుగా ఎదుర్కొన్నాడు. వరుణ్ 5వ ఓవర్‌లో మూడు ఫోర్లతో 13 పరుగులతో జోరు ప్రదర్శించాడు. బౌలింగ్ మార్పుగా వచ్చిన కుల్దీప్..పర్వేజ్‌ను ఔట్ చేయడంతో రెండో వికెట్‌కు 42 పరుగుల పార్టనర్‌షిప్‌నకు బ్రేక్ పడింది. హృదయ్(7) ఊరించే బంతితో అక్షర్ పటేల్ బోల్తా కొట్టించగా, షమీమ్ హుస్సేన్(0)ను వరుణ్ క్లీన్‌బౌల్డ్ చేశాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా..సైఫ్ దూకుడు తగ్గించలేదు. ఈ క్రమంలో పలుమార్లు ఔటయ్యే ప్రమాదం నుంచి తప్పించుకున్న సైఫ్ 36 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకున్నాడు. సూర్యకుమార్ సూపర్‌త్రోతో అలీ(4) రనౌట్ కాగా, బంగ్లా వరుస విరామాల్లో వికెట్లు కోల్పోయింది. సైఫ్‌ను బుమ్రా పెవిలియన్ పంపగా, తిలక్ బౌలింగ్‌లో ముస్తాఫిజుర్(6) ఆఖరి వికెట్‌గా ఔటయ్యాడు.

# రోహిత్, కోహ్లీ ఎక్కడ




క్రికెట్ అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఇండియా ఆస్ట్రేలియావన్డే సిరీస్ కోసం బీసీసీఐ జట్టును ప్రకటించింది. సెప్టెంబర్ 30 నుంచి ప్రారంభం కానున్న ఈ మూడు మ్యాచ్‌ల సిరీస్‌కు ఎంపిక చేసిన జట్టులో పలు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. అనుకున్నట్లుగానే విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ పేర్లు జట్టులో లేవు. యువ ఆటగాళ్లకు అవకాశం ఇస్తూ, శ్రేయస్ అయ్యర్‌కు కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు.ఆసియా కప్‌లో తన విధ్వంసక ఫామ్‌తో ఆకట్టుకున్న యువ ఓపెనర్ అభిషేక్ శర్మ కూడా ఈ స్క్వాడ్‌లో చోటు దక్కించుకున్నాడు. అతడు రెండో, మూడో వన్డేలలో ఇండియా తరఫున ఆడనున్నాడు. ఆస్ట్రేలియా పర్యటనలో జరగబోయే వన్డే సిరీస్‌కు టీమ్ ఇండియాలో అభిషేక్ శర్మకు చోటు దక్కే అవకాశం ఉందని భావిస్తున్న తరుణంలో ఈ సిరీస్ అతనికి ఒక కీలకమైన అగ్నిపరీక్షగా నిలవనుంది.ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు కోహ్లీ, రోహిత్ ఇద్దరూ ఇండియా తరఫున ఆడాలని సెలక్షన్ కమిటీ భావిస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. కానీ, తాజాగా ప్రకటించిన స్క్వాడ్‌లో వీరిద్దరి పేర్లు లేకపోవడం ఇప్పుడు పెద్ద చర్చనీయాంశమైంది. వీరు కావాలనే విశ్రాంతి తీసుకున్నారా, లేక సెలక్టర్ల ప్లాన్ ఏమైనా మారిందా అనే విషయంపై సస్పెన్స్ నెలకొంది. కాగా, బీసీసీఐ ఈ మూడు వన్డేల కోసం రెండు వేర్వేరు స్క్వాడ్‌లను ఎంపిక చేసింది.మొదటి వన్డేకు ఇండియా స్క్వాడ్‌శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), ప్రభసిమ్రాన్ సింగ్, రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశు షెడ్గే, విప్రాజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జపనీత్ సింగ్, యుద్ధ్వీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్, ప్రియాంశ్ ఆర్య, సిమర్‌జీత్ సింగ్‌రెండో, మూడో వన్డేలకు ఇండియా స్క్వాడ్‌శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ (వైస్-కెప్టెన్), అభిషేక్ శర్మ, ప్రభసిమ్రాన్ సింగ్, రియాన్ పరాగ్, ఆయుష్ బదోని, సూర్యాంశు షెడ్గే, విప్రాజ్ నిగమ్, నిశాంత్ సింధు, గుర్జపనీత్ సింగ్, యుద్ధ్వీర్ సింగ్, రవి బిష్ణోయ్, అభిషేక్ పోరెల్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్.ఇరానీ కప్ కారణంగా ఆస్ట్రేలియా సిరీస్‌కు ముందు కోహ్లీ, రోహిత్ ఇద్దరూ ఇండియా తరఫున ఆడాలని సెలక్షన్ కమిటీ భావిస్తున్నట్లు గతంలో వార్తలు వచ్చాయి. కానీఈ మూడు వన్డేల కోసం రెండు వేర్వేరు , తాజాగా ప్రకటించిన స్క్వాడ్‌లో వీరిద్దరి పేర్లు లేకపోవడం ఇప్పుడు పెద్ద చర్చనీయాంశమైంది. వీరు కావాలనే విశ్రాంతి తీసుకున్నారా, లేక సెలక్టర్ల ప్లాన్ ఏమైనా మారిందా అనే విషయంపై సస్పెన్స్ నెలకొంది. కాగా, బీసీసీఐ ఈ మూడు వన్డేల కోసం రెండు వేర్వేరు స్టార్ ప్లేయర్స్ గైర్హాజరుఈ ఇండియా జట్టులో రజత్ పటీదార్, రుతురాజ్ గైక్వాడ్, ఇషాన్ కిషన్ వంటి ప్రముఖ యువ ఆటగాళ్ల పేర్లు లేకపోవడానికి ప్రధాన కారణం ఇరానీ కప్. కాగా అక్టోబర్ 1 నుంచి ఇరానీ కప్ ప్రారంభం కానుండగా, ఈ ఆటగాళ్లు రెస్ట్ ఆఫ్ ఇండియా స్క్వాడ్‌లో ఉన్నారు. రెస్ట్ ఆఫ్ ఇండియా జట్టుకు రజత్ పటీదార్ కెప్టెన్‌గా, రుతురాజ్ గైక్వాడ్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు.రెస్ట్ ఆఫ్ ఇండియా స్క్వాడ్రజత్ పటీదార్ (కెప్టెన్), అభిమన్యు ఈశ్వ రన్, ఆర్యన్ జుయాల్, రుతురాజ్ గైక్వాడ్ (వైస్ కెప్టెన్), యశ్ ధుల్, షేక్ రషీద్, ఇషాన్ కిషన్, తనుష్ కొటియన్, మానవ్ సుతార్, గుర్నూర్ బ్రార్, ఖలీల్ అహ్మద్, ఆకాశ్ దీప్, అన్షుల్ కంబోజ్, సారంగ్. ఈ విధంగా బీసీసీఐ సీని యర్ ఆటగాళ్లకు విశ్రాంతి ఇస్తూ, యువ ఆటగాళ్లకు జాతీయ స్థాయి వేదికపై తమ ప్రతిభను నిరూపించుకునేఅవకాశాన్ని ఇచ్చింది.

# వైన్స్ షాప్ టెండర్స్‌కు తెలంగాణ సర్కార్ నోటిఫికేషన్ దరఖాస్తుల స్వీకరణ ఎప్పటినుంచంటే





తెలంగాణలో కొత్త వైన్స్ షాప్స్ కోసం నోటిఫికేషన్ విడుదలైంది. ఈ మేరకు దుకాణాల కేటాయింపునకు సంబంధించి టెండర్ ప్రక్రియ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. శుక్రవారం(సెప్టెంబర్ 26) నుంచి అక్టోబర్ 18 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. అక్టోబర్ 23వ తేదీన డ్రా పద్ధతిన కొత్త వైన్స్ షాపులను కేటాయించనున్నారు. కొత్త దుకాణాలకు 2025 డిసెంబర్ 1 నుంచి 2027 నవంబర్ 30 వరకు లైసెన్స్ కాల పరిమితిగా నిర్ణయించారు. దరఖాస్తు ఫీజును గతం కంటే లక్ష రూపాయలను పెంచుతూ.. రూ.3లక్షలుగా నిర్ణయించారు. దుకాణాల కేటాయింపులో కులాల వారీగా రిజర్వేషన్లు కల్పించారు. గౌడ్ లకు 15శాతం, ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు 5శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. జిల్లా కలెక్టర్ల సమక్షంలో రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు.2011 జనాభా లెక్కల ప్రకారం మద్యం షాపుల లైసెన్స్ ఫీజులను నిర్ధారించారు. 5వేల జనాభా కలిగిన గ్రామాలకు 50లక్షల రూపాయలు లైసెన్స్ ఫీజుగా నిర్ణయించారు. 5000 నుంచి 50వేల జనాభా కలిగిన ప్రాంతాలకు రూ.55లక్షలు, 50వేల నుంచి 1లక్ష జనాభా వరకు రూ.60లక్షలు, 1లక్ష నుంచి 5లక్షల వరకు జనాభాకు కలిగిన ఏరియాలకు రూ.65లక్షలు, 5లక్షల నుంచి 20లక్షల జనాభాకు రూ.85 లక్షలు, 20లక్షల పైచిలుకు జనాభా కలిగిన ప్రాంతంలోని వైన్స్ షాపులకు రూ.1కోటి 10లక్షల ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తాన్ని ఆరు విడతలుగా చెల్లించే అవకాశం కల్పించారు. రాష్ట్రవ్యాప్తంగా 2,620 రిటైల్ అవుట్‌లెట్‌లకు నోటిఫికేషన్ విడుదల చేస్తున్నట్లు తెలంగాణ ఎక్సైజ్ శాఖ పేర్కొంది. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ముందుగానే కొత్త వైన్స్ షాప్ టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. దుకాణాలను లాటరీ పద్ధతి ద్వారా కేటాయించనున్నారు. ప్రస్తుతం 2023-25 దుకాణాల లైసెన్స్ గడువు ఈ ఏడాది నవంబరు 30తో ముగియనుంది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏ4 వైన్ షాపులు 2,620 వరకు ఉన్నాయి. ఒక్క హైదరాబాద్‌లోనే 690 మద్యం దుకాణాలున్నాయి. కేవలం వైన్స్ షాపు దరఖాస్తుల ద్వారానే రూ.3,500 కోట్ల మేర ఆదాయం వస్తుందని ఎక్సైజ్ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. గతంలో ఉన్న రూ.2 లక్షల దరఖాస్తు ఫీజును రూ.3లక్షలకు పెంచారు. కొత్త మద్యం పాలసీ అమలు చేస్తే.. కేవలం 30 రోజుల వ్యవధిలోనే ప్రభుత్వానికి లైసెన్స్ ఫీజుల ద్వారా 30 వేల కోట్ల ఆదాయం సమకూరుతుందని అంచనా వేస్తున్నారు.

# మీ ఫైనాన్షియల్ గోల్ ఏంటి దాన్ని రీచ్ అయ్యేందుకు ఇలా చేస్తున్నారా




పెళ్లి, సొంత ఇల్లు, కారు.. ఇలా చాలామందికి చాలారకాల అవసరాలు కోరికలు ఉంటాయి. వీటికి కావల్సిన డబ్బుని అనుకున్న టైంలో సంపాదించాలంటే దానికి సరైన ప్లానింగ్ అవసరం. మరి అది ఎలా ఉండాలో ఇప్పుడు చూద్దాం.షార్ట్‌కట్స్ వద్దుత్వరగా డబ్బు సంపాదించాలనే కోరికతో కొంతమంది షార్ట్ కట్ దారులు వెతుకుంటారు. ఇలాంటి దారుల వల్ల మరింత ఎక్కువ నష్టపోయే అవకాశం ఉంది. కాబట్టి డబ్బు సంపాదించడం కోసం మీకున్న స్కిల్స్‌పై మాత్రమే ఆధారపడాలి అనేది నిపుణుల సూచన. డబ్బు సంపాదించడానికి ఉద్యోగం, వ్యాపారం వంటివి మాత్రమే ప్రధానమైన దారులుగా ఎంచుకోవాలి. ఇక వస్తున్న డబ్బుని రెట్టింపు చేయడం కోసం సేవింగ్స్ లేదా ఇన్వెస్ట్‌మెంట్స్ వంటి ఆప్షన్స్ ఎంచుకోవాలి.మీ డబ్బుని మీరే.వీలైనంత త్వరగా ఫైనాన్షియల్ గోల్ రీచ్ అవ్వాలంటే ఖర్చులు తగ్గించడం కూడా నేర్చుకోవాలి. ఖర్చుల్ని వీలైనంత తగ్గించుకుని మిగిలిన డబ్బుని సేఫ్ ఆప్షన్స్‌లో ఇన్వెస్ట్‌మెంట్స్ లేదా సేవింగ్స్ చేయాలి. డబ్బుని నిర్వహించే పనిని వేరొకరిపై పెట్టకూడదనేది నిపుణుల సలహా. ఎవరి డబ్బుని వారే ఖర్చు చేస్తుంటే దానిపై వారికి పూర్తి కంట్రోల్ ఉంటుంది. అయితే పెట్టుబడులు, సేవింగ్స్ వంటి విషయాల్లో నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.సెకండ్ ఇన్‌కమ్ఫైనాన్షియల్ గోల్‌ని త్వరగా రీచ్ అవ్వాలంటే రెండో ఇన్‌కమ్ సోర్స్ కూడా క్రియేట్ చేసుకోవాలి. ఖాళీ సమయాల్లో ఏదైనా స్కిల్ లేదా ఆర్ట్ వంటివి నేర్చుకుని పార్ట్ టైం జాబ్ లేదా ఫ్రీలాన్స్ జాబ్స్ వంటివి చేయొచ్చు. ట్యూషన్స్ చెప్పడం, క్రాఫ్ట్ చేసి అమ్మడం, దుస్తులు డిజైన్ చేయడం వంటివి. ఓపికగా..ఇక చివరిగా ఎక్కువ డబ్బు సంపాదించాలి అనుకున్నప్పుడు దానికి తగినంత సమయం ఇవ్వాలి. మ్యూచువల్ ఫండ్స్ వంటి ఇన్వెస్ట్‌మెంట్స్ అయినా ఇతర పెట్టుబడులు అయినా ఐదు నుంచి పదేళ్ల వ్యవధిలో మాత్రమే మంచి రిటర్న్స్ ఇస్తాయి అన్న విషయం గుర్తుంచుకోవాలి. తక్కువ సమయంలో డబ్బు సమకూరడం అంత ఈజీ కాదు. కాబట్టి కొంత టైం పెట్టుకుని అప్పటివరకూ ఓపికతో వెయిట్ చేయాలి.పెళ్లి, సొంత ఇల్లు, కారు.. ఇలా చాలామందికి చాలారకాల అవసరాలు కోరికలు ఉంటాయి. వీటికి కావల్సిన డబ్బుని అనుకున్న టైంలో సంపాదించాలంటే దానికి సరైన ప్లానింగ్ అవసరం. మరి అది ఎలా ఉండాలో ఇప్పుడు చూద్దాం.షార్ట్‌కట్స్ వద్దుత్వరగా డబ్బు సంపాదించాలనే కోరికతో కొంతమంది షార్ట్ కట్ దారులు వెతుకుంటారు. ఇలాంటి దారుల వల్ల మరింత ఎక్కువ నష్టపోయే అవకాశం ఉంది. కాబట్టి డబ్బు సంపాదించడం కోసం మీకున్న స్కిల్స్‌పై మాత్రమే ఆధారపడాలి అనేది నిపుణుల సూచన. డబ్బు సంపాదించడానికి ఉద్యోగం, వ్యాపారం వంటివి మాత్రమే ప్రధానమైన దారులుగా ఎంచుకోవాలి. ఇక వస్తున్న డబ్బుని రెట్టింపు చేయడం కోసం సేవింగ్స్ లేదా ఇన్వెస్ట్‌మెంట్స్ వంటి ఆప్షన్స్ ఎంచుకోవాలి.మీ డబ్బుని మీరే.వీలైనంత త్వరగా ఫైనాన్షియల్ గోల్ రీచ్ అవ్వాలంటే ఖర్చులు తగ్గించడం కూడా నేర్చుకోవాలి. ఖర్చుల్ని వీలైనంత తగ్గించుకుని మిగిలిన డబ్బుని సేఫ్ ఆప్షన్స్‌లో ఇన్వెస్ట్‌మెంట్స్ లేదా సేవింగ్స్ చేయాలి. డబ్బుని నిర్వహించే పనిని వేరొకరిపై పెట్టకూడదనేది నిపుణుల సలహా. ఎవరి డబ్బుని వారే ఖర్చు చేస్తుంటే దానిపై వారికి పూర్తి కంట్రోల్ ఉంటుంది. అయితే పెట్టుబడులు, సేవింగ్స్ వంటి విషయాల్లో నిపుణుల సలహా తీసుకోవడం మంచిది.సెకండ్ ఇన్‌కమ్ఫైనాన్షియల్ గోల్‌ని త్వరగా రీచ్ అవ్వాలంటే రెండో ఇన్‌కమ్ సోర్స్ కూడా క్రియేట్ చేసుకోవాలి. ఖాళీ సమయాల్లో ఏదైనా స్కిల్ లేదా ఆర్ట్ వంటివి నేర్చుకుని పార్ట్ టైం జాబ్ లేదా ఫ్రీలాన్స్ జాబ్స్ వంటివి చేయొచ్చు. ట్యూషన్స్ చెప్పడం, క్రాఫ్ట్ చేసి అమ్మడం, దుస్తులు డిజైన్ చేయడం వంటివి.ఓపికగా.

# వరుసగా నాలుగో రోజూ నష్టాలే టాప్ ఫైవ్ స్టాక్స్ ఇవే




విదేశీ సంస్థాగత మదుపర్లు అమ్మకాలకు దిగుతుండడంతో దేశీయ సూచీలు వరుసగా నాలుగో రోజు కూడా నేల చూపులు చూస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు హెచ్1బీ వీసాల విషయంలో తీసుకున్న నిర్ణయం, డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి బలహీనపడడం, ఇండియన్ ఈక్విటీ మార్కెట్లు ఓవర్ వెయిట్ జోన్‌లో ఉన్నట్లు హెచ్‌ఎస్‌బీసీ ప్రకటించడం దేశీయ సూచీలకు నెగిటివ్‌గా మారాయి. ఈ నేపథ్యంలో సెన్సెక్స్, నిఫ్టీ నష్టాలను ఎదుర్కొంటు న్నాయి (బుధవారం ముగింపు (81, 715)తో పోల్చుకుంటే గురువారం ఉదయం దాదాపు 150 పాయింట్ల నష్టంతో మొదలైన సెన్సెక్స్ ఒక దశలో లాభాల్లోకి వచ్చింది. ఆ తర్వాత దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా నాలుగో రోజు భారీగా నష్టపోయాయి. బ్యాంకింగ్, వాహన, క్యాపిటల్ గూడ్స్ రంగ షేర్లలో అమ్మకాలు పోటెత్తడంతోపాటు విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను ఉపసంహరించుకోవడం సూచీల పతనానికి ఆజ్యంపోశాయి.వెంటనే నష్టాల్లోకి జారుకుంది. ప్రస్తుతం ఉదయం 10:40 గంటల సమయంలో సెన్సెక్స్ 185 పాయింట్ల నష్టంతో 81, 529 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 51 పాయింట్ల నష్టంతో 25, 004 వద్ద కొనసాగుతోంది సెన్సెక్స్‌లో ఆయిల్ ఇండియా, కేపీఐటీ టెక్, కేఫిన్ టెక్, వేదాంత, టిటాగర్ రైల్ షేర్లు లాభాల్లో ఉన్నాయి టాటా మోటార్స్, ఆస్ట్రాల్ లిమిటెడ్, ఇన్ఫో ఎడ్జ్, పేటీఎమ్, ట్యాబ్ ఇన్వెస్ట్‌మెంట్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 53 పాయింట్ల లాభంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 33 పాయింట్ల నష్టంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 88.64గా ఉంది.

శుక్రవారం, సెప్టెంబర్ 26, 2025 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12


## పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ 'ఓజీ' మూవీ రివ్యూ




ఆంధ్రప్రదేశ్ ఉప మఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పవన్ కళ్యాణ్‌నటించిన 'హరిహర వీరమల్లు' సినిమా మొదటగా విడుదలైంది. అయితే భారీ అది ఆశించిన స్థాయిలో ఆడలేదు. దాంతో పవన్ కళ్యాణ్ అభిమానులు, జనసేన కార్యకర్తలంతా గ్యాంగ్ స్టర్ డ్రామా 'ఓజీ' మీదనే ఆశలు పెట్టుకున్నారు. వాస్తవానికి 'హరిహర వీరమల్లు' సినిమా కంటే కూడా మొదటి నుండి 'ఓజీ' మీదనే అందరికీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా కోసమే కొన్ని నెలలుగా ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు ఈ సినిమా జనం ముందుకు వచ్చింది. మరి యంగ్ డైరెక్టర్ సుజీత్ తో డీవీవీ దానయ్య నిర్మించిన 'ఓజీ' వారి అంచనాలకు తగ్గట్టుగా ఉందో లేదో తెలుసుకుందాం.ఓజెస్ గంభీర (పవన్ కళ్యాణ్) జపాన్ లో ఓ దాడి నుండి తప్పించుకుని యుక్తవయసులో ఇండియాకు షిప్ లో బయలుదేరతాడు. అందులో సత్యా దాదా (ప్రకాశ్ రాజ్)పై అటాక్ జరిగితే... ఓజీ రక్షిస్తాడు. దాంతో సత్యదాదా ఓజీని తనతో పాటు ముంబై తీసుకెళ్ళిపోతాడు. అక్కడ అండర్ వరల్డ్ డాన్ గా సత్యాదాదా పేరు తెచ్చుకుంటాడు. అతనికి కుడి భుజంగా ఓజీ నిలుస్తాడు. ఓ హార్బర్ ను బేస్ చేసుకుని సత్యదాదా తన సామ్రాజ్యాన్ని విస్తరింప చేస్తాడు. ఇద్దరు కొడుకులున్న సత్య దాదా ఓజీని తన మూడో కొడుకుగా భావిస్తుంటాడు. అయితే అనుకోని అవాంతరం కారణంగా సత్య దాదా కుటుంబాన్ని వీడి ఓజీ అజ్ఞాతంలోకి వెళ్ళిపోతాడు. అక్కడ డాక్టర్ కన్మణి (ప్రియాంక అరుల్ మోహన్) ని పెళ్ళి చేసుకుంటాడు. ఎప్పుడైతే ఓజీ ముంబైని విడిచి వెళ్ళిపోతాడో అప్పుడు సత్యాదాదా ఒకప్పటి స్నేహితుడైన పొలిటీషియన్ మిరాజ్ కర్ (తేజ్ సప్రూ) కొడుకులు జిమ్మీ (సుదేవ్ నాయర్), ఓమీ (ఇమ్రాన్ హష్మీ) అండర్ వరల్డ్ పై పట్టు బిగించే ప్రయత్నం చేస్తారు. ఈ సమయంలో కొడుకులిద్దరినీ పోగొట్టుకున్న సత్య దాదాకు ఓజీ అవసరం పడుతుంది. మరి సత్యా దాదా కోసం ఓజీ తిరిగి ముంబైకి వచ్చాడా? మిరాజ్ కర్ కొడుకులకు ఓజీ ఎలా బుద్ధి చెప్పాడు? ముంబై అండర్ వరల్డ్ ను ఒకప్పుడు గడగడలాడించిన ఓజీ అసలు ఎందుకు అజ్ఞాతం లోకి వెళ్ళాల్సి వచ్చింది? చేయని తప్పుకు ఓజీ తనకు తానే ఎందుకు శిక్ష వేసుకున్నాడు? దాని పర్యవసానం ఏమిటనేది? మిగతా కథ.ముంబై అండర్ వరల్డ్ నేపథ్యంలో గడిచిన యాభై యేళ్ళలో వివిధ భాషల్లో ఎన్నో సినిమాలు వచ్చాయి. ఆ రకంగా చూస్తే 'ఓజీ' కోసం సుజీత్ రాసుకున్న కథేమీ కొత్తది కాదు. ఈ నేపథ్యంలో అనేక కథలు వచ్చాయి. అయితే... హీరో, విలన్ తో పాటు ఇతర పాత్రలకు సుజీత్ ఇచ్చిన ఎలివేషన్ గూస్ బంప్స్ తెప్పిస్తుంది. జపాన్ లో కథ మొదలు కావడంతో ఏదో కొత్త విషయాన్ని సుజీత్ చెప్పబోతున్నాడనే భావన ఆడియెన్స్ కు కలుగుతుంది. జపాన్ నుండి ముంబై మహా నగరానికి వచ్చిన తర్వాత సత్యదాదా నేర సామ్రాజ్యాన్ని ఓజీ విస్తరింప చేయడం, పేరరల్ గవర్నమెంట్ ను నడింపించే వరకూ అది వెళ్ళడం ఆసక్తికరంగా ఉంది. రొటీన్ అండర్ వరల్డ్ స్టోరీగా ఇది పైకి కనిపించినా... సుజీత్ తనదైన మార్క్ స్క్రీన్ ప్లే తో లేయర్స్ గా ఈ కథను నడిపిన తీరు ఆకట్టుకుంటుంది. సత్యా దాదా కుటుంబానికి ఓజీ దూరం కావడం, అజ్ఞాతంలో అతను గడిపిన జీవితం, భార్యతో అనుబంధం, కూతురు కోసం పరితపించే సన్నివేశాలు ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఆకట్టుకుంటాయి. సినిమా ప్రారంభం నుండి ముగింపు వరకూ సాగే బ్లడ్ షెడ్ ఒకింత అసహనానికి గురి చేసినా... షార్ప్ ఎడిటింగ్ కారణంగా అదేమంత పెద్ద అవరోధంగా అనిపించదు. 1993లో ముంబై నగరాన్ని కుదిపేసిన బాంబ్ బ్లాస్ట్ ఇన్సిడెంట్ ను జ్ఞప్తికి తెచ్చేలా ఈ కథను సుజీత్ రాసుకున్నాడు. క్యారెక్టర్స్ ఎలివేషన్స్ మీద పెట్టిన శ్రద్ధ సుజీత్ అండ్ టీమ్ స్టోరీ మీద పెట్టలేదని తెలిసిపోతోంది. కథ మరింత బలంగా ఉండి ఉంటే 'ఓజీ' రేంజ్ మరింత పెరిగి ఉండేది.నటీనటుల విషయానికి వస్తే... పవన్ కళ్యాణ్ ఎంట్రీ కాస్త ఆలస్యంగా జరిగినా... స్టోరీలో మిక్స్ చేసిన విధానం ఫ్యాన్స్ ను ఆకట్టుకుంటుంది. పవన్ కళ్యాణ్ తెర మీద కనిపించే ప్రతి సీన్ 'హై' లో ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నారు. దాంతో ఫ్యాన్స్ కు పూనకాలు రావడం ఖాయం. నాన్ చాక్ తో పవన్ కళ్యాణ్ చేసే ఫస్ట్ ఫైట్ చూస్తే... కెరీర్ ప్రారంభంలో పవన్ చేసిన యాక్షన్ సీన్స్ గుర్తొస్తాయి. అలానే క్లయిమాక్స్ లో చేతిలోకి తీసుకునే ఆయుధానికి 'జానీ' పేరు పెట్టడం కూడా ఫాన్స్ కు గూస్ బంప్స్ తెప్పించేదే. ఈ సినిమాలో పవన్ తర్వాత ఖచ్చితంగా మాట్లా డాల్సింది శ్రియారెడ్డి గురించి. సత్యా దాదా కోడలిగా పౌరుషానికి ప్రతీక అన్నట్టుగా శ్రియారెడ్డి... గీత పాత్రను పోషించింది. అండర్ వరల్డ్ డాన్ పాత్రలు ప్రకాశ్ రాజుకు కొట్టినా పిండే అయినా... మరింత మెచ్యూరిటీ తో దీన్ని పోషించారు. ఇమ్రాన్ హష్మీ స్క్రీన్ ప్రెజెన్స్ సూపర్. ఈ మధ్య వచ్చిన 'రజాకార్' మూవీలో సర్దార్ పటేల్ గా నటించిన తేజ్ సప్రూ ప్రధాన ప్రతినాయకుడిగా యాక్ట్ చేశారు. ప్రియాంక అరుల్ మోహన్ కు లిమిటెడ్ స్క్రీన్ స్పేస్ లభించినా... మెరుగైన నటన ప్రదర్శించింది. ఇతర ప్రధాన పాత్రలను సుదేవ్ నాయర్, అర్జున్ దాస్, అభిమన్యుసింగ్, 'కిక్' శ్యామ్, వెంకట్, హరీశ్ ఉత్తమన్, ఉపేంద్ర లిమాయే, శుభలేఖ సుధాకర్ తదితరులు పోషించారు. అజయ్ ఘోష్, జీవా, రాహుల్ రవీంద్రన్, సుహాస్, శ్రీకాంత్ అయ్యంగార్, సమ్మెట గాంధీ కూడా తెర మీద కనిపిస్తారు. జాకీష్రాఫ్ ఒకే ఒక్క సీన్ లో మెరుపులా మెరిశాడు.బేసికల్ గా ఓజీ సినిమాను నిలబెట్టింది నటీనటులే కాదు... చీఫ్ టెక్నీషియన్స్ కూడా. తమన్ ఎప్పటి లానే తన ఆర్. ఆర్.తో కట్టి పడేశాడు. పవన్ కళ్యాణ్ తో తను వర్క్ చేసిన 'వకీల్ సాబ్, భీమ్లా నాయక్, బ్రో' సినిమాలకు మించి పోయేలా నేపథ్య సంగీతం అందించాడు. రవి కె చంద్రన్, మనోజ్ పరమహంస బెస్ట్ సినిమాటోగ్రఫీ అందించారు. నవీన్ నూలీ తన ఎడిటింగ్ తో మెస్మరైజ్ చేశాడు. వీఎఫ్ఎక్స్ కూడా బాగుంది. డీవీవీ దానయ్య ఖర్చుకు వెనకాడలేదనే విషయం ప్రతి ఫ్రేమ్ లో తెలుస్తోంది. సుజీత్ ఓ ఫ్యాన్ బోయ్ గా ఈ సినిమాను తీశాడనేది అర్థమౌతోంది. ఓపెనింగ్ నుండి ఎండింగ్ వరకూ నాన్ స్టాప్ గా సాగే యాక్షన్ సీన్స్ ఫ్యామిలీ ఆడియెన్స్ ను ఏ మేరకు అలరిస్తాయో చెప్పలేం కానీ యాక్షన్ మూవీస్ ఇష్టపడే వారికి 'ఓజీ' దసరా డబుల్ ధమాకా అని చెప్పొచ్చు.ట్యాగ్ లైన్: ఓజీ ఊచకోత!రేటింగ్ : 3/5

## 'ఓజీ' షోలో విషాదం థియేటర్‌లో స్పీకర్లు కూలి అభిమానులకు తీవ్ర గాయాలు



పవర్ స్టార్ పవన్ కల్యాణ్ నటించిన 'ఓజీ' సినిమా విడుదల సందర్భంగా భద్రాచలంలోని ఏషియన్ థియేటర్‌లో విషాదం చోటు చేసుకుంది. ఓజీ సినిమా చూసేందుకు వచ్చిన అభిమానుల కోలాహలం కారణంగా థియేటర్‌లోని భారీ సౌండ్ స్పీకర్లు కూలిపోయాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు అభిమానులకు తీవ్ర గాయాలు కాగా.. స్థానికులు వెంటనే స్పందించి వారిని ఆసుపత్రికి తరలించారు.ఓజీ సినిమా ప్రీమియర్ షో సందర్భంగా థియేటర్ ఆవరణలో అభిమానులు పెద్ద ఎత్తున కేకలు వేస్తూ, డ్యాన్సులు చేస్తూ హంగామా సృష్టించారు. అయితే ఈ క్రమంలోనే థియేటర్‌లోని గోడకు అమర్చిన భారీ సౌండ్ సిస్టమ్ స్పీకర్లు కిందపడినట్లు సమాచారం. ఇక స్పీకర్లు నేరుగా కింద ఉన్న ఇద్దరు అభిమానులపై పడటంతో వారికి ఉన్న ఇద్దరు అభిమానులపై పడటంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే వారిని స్థానిక ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. అయితే ప్రమాదానికి అసలు కారణం థియేటర్ యాజమాన్యం నిర్లక్ష్యమే అని అభిమానులు తీవ్ర స్థాయిలో ఆరోపిస్తున్నారు. థియేటర్లో ఉన్న సామర్థ్యం కంటే దాదాపు 1200 మందికి పైగా ప్రేక్షకులను లోపలికి అనుమతించారని అభిమానులు మండిపడుతున్నారు. అభిమానుల ప్రాణాలతో చెలగాటం ఆడిన థియేటర్ యాజమాన్యంపై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## బాక్సాఫీస్ వద్ద ఓజీ సంచలనం పవన్ ఫ్యాన్స్‌కు కిక్కిచ్చిన డైరెక్టర్.



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన ఓజీ మూవీ దూసుకుపోతుంది. భారీ అంచనాల మధ్య సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ సినిమాకు ఉదయం నుంచే పాజిటివ్ రెస్పాన్స్ వస్తుంది. డైరెక్టర్ సుజీత్ రూపొందించిన ఈ మూవీపై పవన్ ఫ్యాన్స్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. చాలా కాలం తర్వాత పవన్ నుంచి వచ్చిన పవర్ ఫుల్ గ్యాంగ్స్ మూవీ. ఇందులో ప్రియాంక మోహన్, ప్రకాష్ రాజ్, శ్రియా రెడ్డి, ఇమ్రాన్ హష్మీ కీలకపాత్రలు పోషించారు. ఈ సినిమాకు థమన్ అందించిన మ్యూజిక్ అదిరిపోయిందంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఇప్పుడు ఓజీ సినిమా డైరెక్టర్ సుజీత్ గురించి తెగ సెర్చ్ చేస్తున్నారు. ఓజీ వెనుక మాస్టర్ మైండ్.. సుజీత్ బ్యాగ్రౌండ్ ఏంటీ.. ? కేవలం స్టార్ హీరోలతోనే సినిమాలు చేస్తూ వరుస హిట్స్ అందుకుంటున్నారు. 11 సంవత్సరాలలో కేవలం మూడు సినిమాలు మాత్రమే తెరకెక్కించారు.డైరెక్టర్ సుజీత్.. అచ్చ తెలుగబ్బాయి. పుట్టింది అనంతపురంలో.. చెన్నైలో ఫిల్మ్ కోర్స్ చేశాడు. చిన్నప్పటి నుంచి సినిమా అంటే ఆసక్తి. దీంతో 17 ఏళ్లకే షార్ట్ ఫిల్మ్ తీయడం స్టార్ట్ చేశారు. పూరి జగన్నాథ్ దగ్గర అసిస్టెంట్ డైరెక్టర్ గా పనిచేయాలనుకున్నారు. కానీ అలా జరగలేదు. దీంతో సొంతంగా షార్ట్ ఫిల్మ్ తీయడం ప్రారంభించారు. 30 వరకు షార్ట్ ఫిల్మ్ తీశారు. ఓ తెలుగు ఛానల్ నిర్వహించిన కాంటెస్ట్ లో రన్ రాజా రాన్ అనే షార్ట్ ఫిల్మ్ తో విజేతగా నిలిచారు.ఆ తర్వాత యూవీ క్రియేషన్ నుంచి అతడికి ఆఫర్ వచ్చింది. ముందుగా వాళ్లకు లవ్ స్టోరీ చెప్పగా.. దానిని పక్కనపెట్టేశారు. దీంతో బాధతో ఇంటికి వెళ్తున్న సమయంలో ఓ కథ మైండ్ కు తట్టింది. కట్ చేస్తే ఆ మూవీ సూపర్ హిట్ అయ్యింది. అదే రన్ రాజా రన్.ఈ సినిమా ఈ తర్వాత ప్రభాస్ హీరోగా సాహెూ సినిమాను తెరకెక్కించారు. మేకింగ్ పరంగా హాలీవుడ్ రేంజ్ లో రూపొందించారు. కానీ మూవీకి అంతగా రెస్పాన్స్ రాలేదు. ఆ తర్వాత బాలీవుడ్ నుంచి వరుస ఆఫర్స్ వచ్చాయి. కానీ కొన్ని కారణాలతో అక్కడ సినిమా చేయలేకపోయాడు. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ నుంచి కాల్ రావడంతో .. సొంత కథతో సినిమాను రూపొందించారు. అదే ఓజీ. 2022లో మొదలైన ఈ మూవీ.. దాదాపు మూడేళ్లు షూటింగ్ జరుపుకుంది. ఈ సినిమా మొత్తం ఓజాస్ గంభీర (పవన్ కళ్యాణ్) పాత్ర చుట్టూ కథ తిరుగుతుంది.పర్సనల్ లైఫ్ విషయానికి వస్తే.. 2020లో ప్రవల్లిక అనే అమ్మాయిని పెళ్లి చేసుకున్నారు. ఆమె హైదరాబాద్ లో డెంటిస్ట్. ప్రస్తుతం సుజీత్, పవన్ కాంబోలో వచ్చి ఓజీ బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్ టాక్ అందుకుంటుంది. ముఖ్యంగా ఇందులో పవన్ ఎలివేషన్ సీన్స్ అదిరిపోయాయి.

## సమంత ధరించిన లగ్జరీ వాచ్ చూశారా రేటు ఎంతో తెలిస్తే ఉలిక్కిపడతారు



తెలుగు, తమిళ ఇండస్ట్రీలలో తన నటనతో పాటు స్టైలిష్ ఫ్యాషన్ సెన్సేషన్‌గా నిలిచిన అందాల తార సమంత తాజాగా కొత్త లగ్జరీ వాచ్ ధరించి సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయింది. ఇటీవల సమంత సినిమాల కన్నా కూడా బ్రాండ్లని ప్రమోట్ చేస్తూ ఎక్కువగా వార్తలలో నిలుస్తుంది. తాజాగా ఒక లగ్జరీ వాచ్ ను ధరించిన సామ్ అందుకు సంబంధించిన ఫొటోలను షేర్ చేయగా,ఇవి నెటిజన్స్‌ని ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.అయితే సమంత ధరించిన ఆ వాచ్ అందరి దృష్టిని ఆకర్షించగా, అది ఏ తీస్తున్నారు . ఈ క్రమంలో సమంత ధరించిన వాచ్ ట్రాపెజ్ ఆకారంలో ఉండే పియాజెట్ 60 జువెలరీ వాచ్ కాగా , దీని రేటు సుమారు రూ.30 లక్షలకు పైగా ఉంటుందని తెలుస్తోంది.ఇది తెలుసుకున్న నెటిజన్లు అవాక్కవుతున్నారు. గతంలోనూ సమంత పలు స్టైలిష్ అండ్ లగ్జరీ వాచెస్ ధరించి అందరి దృష్టిని ఆకర్షించింది. ఆమె ఎక్కువగా బల్గారీ సర్పెంటీ వాచ్ (రూ. 45 లక్షలకు పైగానే) ధరించి కనిపిస్తుంటుంది. మొత్తానికి సమంత ఈ కొత్త వాచ్‌తో హాట్ టాపిక్ అయింది. ఇక సినిమాల విషయానికి వస్తే సమంత ప్రస్తుతం నందిని రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కుతున్న "మా ఇంటి బంగారం" సినిమాలో నటిస్తోంది. అంతేకాదు, రాజ్ అండ్ డీకే దర్శకత్వంలో రూపొందుతోన్న వెబ్ సిరీస్ "రక్త బ్రహ్మండ్" లోనూ సమంత తన టనా ప్రతిభను చాటేందుకు కృషి చేస్తుందిఇకపోతే సమంత–రాజ్ జంట ప్రేమ వ్యవహారం ప్రస్తుతం ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ముంబై బాంద్రాలోని ఓ జిమ్ నుంచి కలిసి బయటకు రావడం, ఒకే కారులో వెళ్లిపోవడం వంటివి సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో ఇద్దరి మధ్య ఏదో నడుస్తుందని, త్వరలోనే వివాహం చేసుకోవడం ఖాయం అని అంటున్నారు. కొన్నాళ్లుగా వీరి రిలేషన్ గురించి అనేక వార్తలు వస్తున్నా కూడా సమంత కాని, రాజ్ కాని స్పందించింది లేదు.

## ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన అక్కినేని నాగార్జున



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు అక్కినేని నాగార్జున ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఏఐ సాయంతో తన అనుమతి లేకుండా ఫొటోలు, వీడియోలు క్రియేట్ చేస్తున్నారని వాటితో పలు వెబ్ సైట్స్‌లలో బిజినెస్ చేస్తున్నారని ఇలాంటి పనులను వెంటనే ఆపేలా చర్యలు తీసుకోవాలని నాగార్జున తన పిటిషన్‌లో కోరారు. ఇంతకుముందు ఇలాంటి విషయం మీదే బాలీవుడ్ నటి ఐశ్వర్యరాయ్ కూడా ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది.నాగార్జున తరపున పిటిషనర్ హైకోర్టులో వాదిస్తూ.. ఏఐ సాయంతో నాగార్జున పోర్నోగ్రఫీ కంటెంట్, లింక్స్ క్రియేట్ చేశారని కోర్టుకు వెల్లడించారు. టీ షర్టులపై ఆయన ఫోటో ముద్రించి బిజినెస్ చేస్తున్నట్లు వెల్లడించారు. ఇలాంటి పనులపై వెంటనే చర్యలు తీసుకుని నాగార్జున వ్యక్తిగత హక్కులను కాపాడాలని పిటిషన్‌లో కోరారు. అంతేగాకుండా నాగార్జున ఏఐ వీడియోలు క్రియేట్ చేసిన దాదాపు 14 వెబ్ సైట్స్‌ని వాటికి సంబంధించిన లింక్స్‌ని తొలగించాలని డిమాండ్ చేశారు. అయితే దీనిపై విచారణ జరిపిన ధర్మాసనం నాగార్జున వ్యక్తిగత

## బిగ్ బాస్ 9 ప్రియాశెట్టి నటించిన సినిమా ఏదో తెలుసా



బిగ్ బాస్ సీజన్ 9 సక్సెస్ ఫుల్‌గా కంటిన్యూ అవుతుంది. ఇప్పటికే బిగ్ బాస్ సీజన్9 ప్రారంభమై రెండు వారాలు పూర్తైన విషయం తెలిసిందే. అయితే ఈ సారి బిగ్ బాస్ హౌజ్‌లోకి సెలబ్రిటీలతో పాటు, కామనర్స్ కూడా వెళ్లిన విషయం తెలిసిందే. కామనర్స్‌లో ప్రియా శెట్టి ఈ మధ్య చాలా ట్రోల్ అవుతుంది. అగ్ని పరీక్షలో తన క్యూట్ నెస్‌తో అందరినీ ఆకట్టుకున్న ఈ చిన్నది హౌజ్‌లోకి వెళ్లిన తర్వాత మాత్రం తన మాటతీరుతో కాస్త నెగిటివిటీ సంపాదించుకుంటుంది.ఈ మధ్య సోషల్ మీడియాలో ఎక్కడ చూసిన ఈ బ్యూటీకి సంబంధించిన అనేక వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రియా శెట్టికి సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ నెట్టింట హల్ చల్ చేస్తుంది. అది ఏమిటంటే? హౌజ్‌లో కామనర్‌గా అడుగు పెట్టిన ప్రియా శెట్టి ఓ సినిమాకు ఆడిషన్ ఇవ్వడమే కాకుండా, ఓ స్టార్ హీరో సినిమాలో ఛాన్స్ కొట్టేసిందంట. కానీ చివరి నిమిషంలో ఆ సినిమాలో మీడియాలో ఎక్కడ చూసిన ఈ బ్యూటీకి సంబంధించిన అనేక వార్తలు వైరల్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే ప్రియా శెట్టికి సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ నెట్టింట హల్ చల్ చేస్తుంది. అది ఏమిటంటే? హౌజ్‌లో కామనర్‌గా అడుగు పెట్టిన ప్రియా శెట్టి ఓ సినిమాకు ఆడిషన్ ఇవ్వడమే కాకుండా, ఓ స్టార్ హీరో సినిమాలో ఛాన్స్ కొట్టేసిందంట. కానీ చివరి నిమిషంలో ఆ సినిమాలో నటించే ఛాన్స్ మిస్ చేసుకుందంట. ఇంతకీ ఆ హీరో ఎవరంటే.టాలీవుడ్ స్టార్ , రౌడీ హీరో విజయ్ దేవరకొండ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈయన పెళ్లి చూపులు మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకొని, అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్ టాలీవుడ్ స్టార్ హీరోగా మంచి క్రేజ్ సంపాదించుకున్నాడు. అయితే విజయ్ చాలా సినిమాలు చేసిన విషయం తెలిసిందే, అందులో కొన్ని హిట్స్ అందుకుంటే మరికొన్ని ఫ్లాప్ అయ్యాయి. అయితే ఆయన నటించిన సినిమాల్లో డియర్ కామ్రేడ్ మూవీ ఒకటి.టాలీవుడ్ స్టార్ , రౌడీ హీరో విజయ్ దేవరకొండ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. ఈయన పెళ్లి చూపులు మూవీతో మంచి ఫేమ్ సంపాదించుకొని, అర్జున్ రెడ్డి సినిమాతో ఓవర్ నైట్ టాలీవుడ్ స్టార్ హీరోగా మంచి క్రేజ్ సంపాదించుకున్నాడు. అయితే విజయ్ చాలా సినిమాలు చేసిన విషయం తెలిసిందే, అందులో రోజుల పాటు ఈ మూవీ షూటింగ్‌లో పాల్గొన్నదంట. అయితే ఈమె సినిమాలో చేస్తున్న విషయం తమ తల్లిదండ్రులకు చెప్పలేదంట.ఈ మూవీలో నటించేందుకు ప్రియాశెట్టి ఛాన్స్ కొట్టేసిందంట. విజయ్ దేవరకొండకు చెల్లి పాత్రలో నటించే అవకాశం వచ్చిందంట. దీంతో ఈ బ్యూటీ కొన్ని బాగా చేస్తుంది, సిస్టర్ లా చూసుకుంటాం అని చెప్పినా కూడా ప్రియా వాళ్ల పేరెంట్స్ తనను షూటింగ్‌కు పంపలేదంట.అలా డియర్ కామ్రేడ్ మూవీలో అవకాశాన్ని మిస్ చేసుకుంది ఈ ముద్దుగుమ్మ. ఇక ఇందులో నిజం ఎంత ఉందో తెలియదు కానీ ప్రస్తుతం దీనికి సంబంధించిన న్యూస్ నెట్టింట తెగ వైరల్ అవుతుంది.ఒకరోజు ఈ విషయం తెలుసుకున్న వారు, షూటింగ్ వద్దూ.. ఏం వద్దూ అంటూ తనను షూటింగ్ స్పాట్ నుంచి ఇంటికి తీసుకెళ్లారంట. చిత్ర యూనిట్ బాగా చేస్తుంది, సిస్టర్ లా చూసుకుంటాం అని చెప్పినా కూడా ప్రియా వాళ్ల పేరెంట్స్ తనను షూటింగ్‌కు ప్రస్తుతం దీనికి సంబంధించిన న్యూస్ నెట్టింట తెగ వైరల్ అవుతుంది.ఇక ప్రియాకు సినిమాలంటే చాలా ఇష్టం అంట. సినిమాలపై ఉన్న ఇంట్రెస్ట్‌తో ఈ బ్యూటీ బిగ్ బాస్ అగ్నిపరీక్షలోకి వెళ్లి, తన ఆటతీరు, మాటతీరుతో ఆడియన్స్‌ను మెప్పించి హౌజ్‌లోకి అడుగు పెట్టింది. కానీ తన మాటతీరుతో ఈ బ్యూటీ హౌజ్‌లోకి వెళ్లిన తర్వాత చాలా నెగిటివిటీ మూటగట్టుకుంటుంది.ఇక ప్రియాకు సినిమాలంటే చాలా ఇష్టం అంట. సినిమాలపై ఉన్న ఇంట్రెస్ట్‌తో ఈ బ్యూటీ బిగ్ బాస్ అగ్నిపరీక్షలోకి వెళ్లి, తన ఆటతీరు, మాటతీరుతో ఆడియన్స్‌ను మెప్పించి హౌజ్‌లోకి అడుగు పెట్టింది. కానీ తన మాటతీరుతో ఈ బ్యూటీ హౌజ్‌లోకి వెళ్లిన తర్వాత చాలా నెగిటివిటీ మూటగట్టుకుంటుంది.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com